





గృహ ప్రవేశాల పండగ..!

- సామూహిక ప్రారంభానికి అధికారులు చర్యలు
- 11,814 గృహ ప్రవేశాలే లక్ష్యం



నరసరావుపేటలో పూర్తయిన గృహాలు

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

పేదలందరికీ ఇళ్ల కట్టిస్తాం.. ఇళ్ల కాదు ఊళ్లే నిర్మిస్తాం.. అంటూ గత వైసీపీ ప్రభుత్వం ఆర్భాటంగా ప్రారంభించిన జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణం ముందుకు సాగలేదు. కాలనీలకు మౌలిక సదుపాయాలు కల్పించడంలోనూ విఫలమయింది. చాలా చోట్ల ఇళ్ల నిర్మాణం పునాదుల స్థాయి దాటలేదు. వేల సంఖ్యలో ఇళ్ల నిర్మాణం నిలిచిపోయింది. ఇళ్ల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నిధులను కూడా దారి మళ్లించి లబ్ధిదారులకు మొండిచేయి చూపింది. పేదల సొంతింటి కల నెరవేర్చడంతో వైసీపీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇళ్ల నిర్మాణాలను పట్టాలెక్కించింది. పనులను వేగవంతం చేసింది. వేల సంఖ్యలో ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసింది. పేదల ఇళ్లలో సామూహిక గృహ ప్రవేశాలు నిర్వహించేందుకు సిద్ధమవుతోంది.

వైసీపీ ప్రభుత్వంలో నత్తనడకన సాగిన ఇళ్ల నిర్మాణాన్ని కూటమి ప్రభుత్వం వేగవంతం చేసింది. గృహాల నిర్మాణం పూర్తికి జిల్లాల వారీగా అధికారులకు నెల వారీగా లక్ష్యాలను నిర్దేశించింది. పల్నాడు జిల్లాలో 4,870 గృహాలు, బాపట్ల జిల్లాలో 2,402, గుంటూరు జిల్లాలో 4,542 ఇళ్లలో గృహప్రవేశాలు లబ్ధిదారుల చేత చేయించాలని ప్రభుత్వం గృహ నిర్మాణ శాఖకు లక్ష్యాలను నిర్దేశించింది. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో ఈ నెలలో జరగాల్సిన గృహ ప్రవేశాలను వాయిదా వేసింది. మార్చిలో సామూహిక గృహ ప్రవేశాలు నిర్వహించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. ఈ మేరకు జిల్లాల వారీగా ప్రభుత్వం లక్ష్యాలను నిర్దేశించింది. లక్ష్యాల మేర ఇళ్ల నిర్మాణాలను గృహనిర్మాణ శాఖ పూర్తి చేసింది. పల్నాడు.. గుంటూరు.. బాపట్ల జిల్లాల్లో 11,814 గృహాలను పూర్తి చేసినట్లు ఆ శాఖ గణాంకాలు తెలియ జేస్తున్నాయి. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ 8 వరకు ఉండ టంతో ఆ తదుపరి గృహప్రవేశాలకు మంచి ముహూ ర్తాన్ని ఖరారు చేయనున్నారు.

మార్చి నెలాఖరుకు 12,392 గృహాల నిర్మాణం

ఒక వైపు సామూహిక గృహ ప్రవేశాలు నిర్వహించడంతో పాటు మూడు జిల్లాల్లో మార్చి నెలాఖరు కల్లా 12,392 గృహాల నిర్మాణాలను పూర్తి చేయాలని ప్రభుత్వం అధికారులకు టార్గెట్‌లు ఇచ్చింది. ఈ మేరకు ఇళ్ల నిర్మాణం పూర్తికి అధికారులు చర్యలు చేపట్టారు. గృహ నిర్మాణాలను వేగవంతం చేశారు. మార్చి నెలాఖరుకు పల్నాడు జిల్లాలో 3,143 ఇళ్ల పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్ణయించింది. బాపట్ల జిల్లాలో 4,898, గుంటూరు జిల్లాలో 4,359 ఇళ్ల పూర్తి చేసేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. లబ్ధిదారులతో చర్చలు జరిపి ఇంటి నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తి చేస్తున్నారు. గృహ నిర్మాణ శాఖ ఉన్న తాధికారులు క్షేత్ర స్థాయి అధికారులతో ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తూ నిర్దేశించిన లక్ష్యాలను చేరుకొనే విధంగా చర్యలు తీసుకుంటున్నారు.

మిర్చికి... కూలి ఘాటు

- క్వింటాల్ రూ.10 వేలు.. కూలి రూ.6 వేలు
- పంట అమ్మగా వచ్చినదాంట్లో సగం కూలి ఖర్చు
- కర్నూలు కూలీలు రాకపోవడంతో పెరిగిన రేట్లు
- ఎకరాకు సాగు ఖర్చు రూ.1.50 లక్షల నుంచి రూ.2.20 లక్షలు

గుంటూరు సిటీ, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): మిర్చి రైతులపై ఏదో ఒకవిధంగా దెబ్బ పడుతూనే ఉంది. ఉమ్మడి గుంటూరు, ప్రకాశం జిల్లాల రైతులపై పెరిగిన కూలి రేట్ల కోలుకోలేని దెబ్బతీస్తున్నాయి. ప్రస్తుతం గుంటూరు మిర్చి యార్డులో డీలక్స్ రకాలు క్వింటాల్‌కు రూ.9 వేల నుంచి రూ.10 వేలు మాత్రమే పలుకుతున్నాయి. తేజ రకం మాత్రం రూ.11 వేల నుంచి రూ.13 వరకు పలుకుతోంది. అయితే ఒక కేజీ మిరప కాయలు కోసినందుకు రూ.16 వరకు కూలి తీసుకుంటున్నారు. మూడు కేజీలు పండు మిరపకాయలు కోస్తే అవి ఎండేటప్పటికి ఒక కేజీ అవుతున్నాయి. ఈ లెక్కన ఒక కేజీ ఎండు మిరప కాయల కోత కూలీ రూ.48 వరకు అవుతుంది. కొన్ని చోట్ల రోజు కూలి చొప్పున కోతలు కోస్తున్నారు. రోజుకు కూలి రూ.470 వరకు చెల్లిస్తున్నారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు కోత కోస్తే ఈ కూలి ఇస్తారు. తాలుకాయలు (తెల్లకాయలు) ఏరినందుకు రోజుకు రూ.600 వరకు చెల్లిస్తున్నారు. రైతులు చెబుతున్న లెక్క ప్రకారం ఒక క్వింటాల్ మిర్చి కోతకు 12 మంది కూలీలు అవసరం. ఈ లెక్కన క్వింటాల్‌కు కూలి రూ.6 వేలకు తక్కువ కావడం లేదని తెలుస్తోంది.

వలస కూలీలు రాకే..

వాస్తవానికి కర్నూలు నుంచి మిర్చి కోతల కోసం ప్రతి ఏటా పెద్దసంఖ్యలో కూలీలు వలస వచ్చే వారు. అయితే ఈ ఏడాది వలస వచ్చేందుకు అక్కడి కూలీలు ఇష్ట పడటంలేదు. అక్కడే మిర్చి కోతలు ఎక్కువగా ఉండటం, కూలి కూడా రోజుకు రూ.250 వరకు పడుతుండటంతో చాలామంది ఇటువైపునకు రాలేదు. దానివల్ల మిర్చి సీజన్‌లో కూలీల కొరత ఏర్పడింది. స్థానికంగా ఉన్న కూలీలకు బాగా డిమాండ్ వచ్చింది. స్థానికులు రూ.470కి తక్కువ ఇస్తే కోతకు రామని ముందే చెబుతున్నారు ప్రస్తుతం ఉన్న మిర్చి ధరల ప్రకారం పండిన పంటలో సగ భాగం కూలి ఖర్చులకు పోతుండగా, సగం మాత్రమే రైతులకు పెట్టుబడి, లాభాల కింద మిగులుతుంది.

మిర్చి సాగు.. మంట పుట్టిస్తోంది. ఒకవైపు ధర లేక రైతులు అల్లాడుతుంటే.. మరోవైపు అమాం తం పెరిగిన కూలి రేట్లు కోలు కోలేని విధంగా నష్ట పరుస్తున్నాయి. తెగుళ్ల తో దిగుబడులు తగ్గిపోగా వాటిని అమ్ముకు నేందుకు సతమతం అవుతు న్నారు. అరకొరగా వచ్చిన పంటను కోసేందుకు సిద్ధమవగా కూలీలు దొరక్క.. ఉన్న కూలీలు అమాం తం కూలి రేట్లు పెంచేయడంతో ఏమి చేయాలో పాలు పోని పరిస్థితుల్లో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మిర్చి క్వింటాల్ రూ.6 వేలు ఉండగా.. ఎకరా కోత కూలి ఖర్చు రూ.10 వేలు వరకు వెచ్చిం చాల్సి వస్తోం ది. ఒకవైపు సాగు ఖర్చు లు పెరిగిపోగా కోతలో సగ భాగం కూలి ఖర్చులకే పోతోందని కన్నీటి పర్యంతమవు తున్నారు. ఈ ఏడు హఠాత్తుగా పెరిగిన కూలి రేట్లు మిర్చి రైతులను పాతాళంలో పడేస్తున్నాయి.

ఎకరాకు రూ.లక్ష నష్టం..

ఈ ఏడాది ఉమ్మడి గుంటూరు, ప్రకాశం జిల్లాలోని రైతులు పెట్టుబడి కింద పెద్దమొత్తంలో వ్యయం చేశారు. ప్రకాశం జిల్లాలో పెట్టుబడి కింద ఎకరాకు రూ.1.50 లక్షలు వరకు వెచ్చించారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఎకరాకు పెట్టుబడి రూ.1.80 లక్షల నుంచి రూ.2.20 లక్షల వరకు ఖర్చు అయినట్లు రైతులు తెలిపారు. కౌలు రేట్లు ఎక్కువ కావడం, నల్లి తెగులు బెడదతో పెట్టుబడులు పెరిగిపో యాయి. ఈ లెక్కన మిర్చి పంట అమ్మగా వచ్చినదాంట్లో సగం కూలి ఖర్చు అవుతుంటే రైతుకు ఎకరాకు రూ.లక్ష నుంచి రూ. లక్షన్నర వరకు తక్కువలో తక్కువ నష్టం వస్తుందని తెలుస్తోంది.

కూలీలు తక్కువగా వచ్చారు



ప్రతి ఏటా కర్నూలు నుంచి కూలీలు ఎక్కువ సంఖ్యలో వస్తే ఇంత ఇబ్బంది ఉండే ది కాదు.కూలి రేటు బాగా పెరిగింది. రోజుకు రూ.400 కూలి, ఆటో ఖర్చు రూ.50 వ రకు ఖర్చైంది. క్వింటాల్ మిర్చి అమ్మితే వచ్చిన దాంట్లో సగం కూలికే ఖర్చయితే రైతుకు మిగిలేది ఏమిటి.

హనుమంతరావు,
తాళ్లచెరువు, పల్నాడు జిల్లా

నిండా మునిగినట్లే..



మిర్చి ఎందుకు వేశామో అర్థం కావడం లేదు. రైతుకు మిగిలేది ఏమి లేదు. ఇక్కడ రేటు చూస్తే చాలా తక్కువ ఉంది. అక్కడ కూలీల రేటు ఆకా శాన్ని అంటింది. వచ్చిన దాంట్లో సగం కూలీలకు పోతుంటే ఇక మాకు మిగిలేదేమిటి. ఈ ఏడాది నిండా మునిగినట్లే.

- దళారి వెంకట నర్సయ్య, వాదం పల్లె, యర్రగొండ పాలెం

ఉన్నది అమ్మి అప్పు కట్టాలి



ఈ ఏడు మా పని అయిపోంది. ఏదో రేటు వస్తుందని మిర్చి వేస్తే వేసిన రోజు నుంచి నిద్ర పోయింది లేదు. ఎప్పుడూ ఏదో ఒక సమస్య. పంటను గుంటూరు యార్డుకు తీసుకురావడానికి మేము పడిన కష్టం పగవాడికి కూడా రాకూడదు. కూలి రేటు చూస్తే గుం డెల్లో రైళ్ల పరుగెత్తుతున్నాయి. సగం కూలికే పోతే ఇక మందులు కొట్టేదుకి ఏమి ఇవ్వాలి. ఉన్నది అమ్మి కట్టాల్సిందే.

- బాదరయ్య, గంగాపాలెం, యర్రగొండపాలెం



వి చ్చలవిడి వినియోగం

- ఎరువుల వాడకంపై ఆలకించని రైతులు
- రబీ మొత్తానికి వాడాల్సినవి జనవరికే పూర్తి
- ఎకరాకు 8 కట్టలకుపైగా యూరియా.. మోతాదుకు మించి డీఏపీ
- పంజాబ్ తర్వాత ఉమ్మడి గుంటూరు జిల్లాలోనే ఎక్కువ వాడకం

గుంటూరు సిటీ, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): రసాయన ఎరువులు.. మేలు చేయవు. కాలుష్యాలను వెదజల్లుతున్నాయి.. పంటకు నష్టం.. భూమి నిస్సారం.. అని వ్యవసాయశాస్త్రవేత్తలు, ప్రభుత్వం హెచ్చరిస్తోంది. అయినా రైతులు ఆ మాటలను ఆలకించడంలేదు. దిగుబడి పెరుగుతుందనే అపోహతో విచ్చలవిడిగా ఎరువులను వినియోగిస్తున్నారు. గుంటూరు జిల్లాలో రబీ సీజన్ మొత్తానికి 70,826 మెట్రిక్ టన్నుల యూరియా, 19,225 మెట్రిక్ టన్నుల డీఏపీ, 3322 మెట్రిక్ టన్నుల పొటాష్ వాడాలి. కానీ రైతులు నిర్దేశించిన ఎరువుల నిల్వలన్నీ జనవరిలోనే ఖాళీ చేసేశారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. పంజాబ్ తర్వాత ఆంధ్రప్రదేశ్‌లోని ఉమ్మడి గుంటూరు జిల్లాలోనే యూరియా, ఇతర ఎరువుల వాడకం ఎక్కువగా ఉందని కేంద్రం హెచ్చరించింది. అయినా పరిస్థితిలో ఏమాత్రం మార్పు రావడంలేదు. ఈ విధానంపై సర్వత్రా ఆందోళన నెలకొంది. చాలా చోట్ల ఎకరాకు 8 కట్టలకు పైగా యూరియా వాడినట్లు తేలింది. డీఏపీ, పొటాష్ వాడకం కూడా అంతే ఉంది. ఎక్కువ తింటే ఏమౌతుంది? భుక్తాయాసం వస్తుంది.. భూమి పరిస్థితి కూడా అంతేనని హెచ్చరిస్తున్నా రైతులు మేలుకోవడంలేదు. ఎరువులు ఎక్కువ వాడకం వల్ల భూమి సహజతత్వం కోల్పోతోందని శాస్త్రవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నా అన్నదాతలు ఆలకించడంలేదు. ఎరువుల వాడకంపై వ్యవసాయ శాఖ ప్రతి సీజన్‌లో ప్రత్యేకంగా కరపత్రాలు ముద్రించి రైతులకు తగిన సూచనలు చేస్తున్నా ఫలితం ఉండటం లేదు.

అపోహలతో.. నష్టం

ఎరువులు ఎక్కువ వాడితే భూమికి బలం పెరిగి దిగుబడి పెరుగుతుందని రైతుల భావన. నత్రజని పోషకంతో ఉండే యూరియా రసాయన ఎరువు వేస్తే పైరు ఏపుగా పెరిగి అధిక దిగుబడి వస్తుందనే అపోహ రైతుల్లో ఉంది. దానివల్ల సీజన్‌తో సంబంధం లేకుండా ఎరువులను ఎక్కువగా చల్లేస్తున్నారు. ఎరువులు ఎక్కువగా వాడటం వల్ల భూమి నిస్సారం అవుతుందని, దీర్ఘకాలం తర్వాత ఈ నష్టం కని పిస్తుందని శాస్త్ర వేత్తలు చెబుతున్నారు. ఉదాహరణకు.. భాస్వరం పోషకాన్ని పంటలకు ఇచ్చేందుకు



అవసరానికి మించి భాస్వరం

భాస్వరం రసాయన ఎరువు వినియోగం ఏకంగా 36 శాతం పెరిగినట్లు అధ్యయనంలో గుర్తించారు. కొన్ని ప్రాంతాల్లో భూసార పరీక్షలు చేస్తే నేలలో అవసరానికి మించి భాస్వరం ఉన్నట్లు తేలింది. ఇది ఎక్కువగా ఉంటే డీఏపీ ఎరువును పెద్దగా వాడాల్సిన అవసరం ఉండదు. అయినా ఉమ్మడి గుంటూరు జిల్లాలో డీఏపీ ఎక్కువగా చల్లుతున్నారు.

డై అమ్మోనియం ఫాస్పేట్(డీఏపీ) పేరుతో మార్కెట్లో రసాయన ఎరువులను విక్రయిస్తున్నారు. ఎరువులను నిరంతరం ఉపయోగించడం వల్ల నేల పీహెచ్ విలువ మారు తుందని, పైరు తెగుళ్ల బారిన పడే అవకాశం పెరుగు తుందని వ్యవసాయశాఖ చెబుతోంది. రసాయన ఎరువుల అధిక వినియోగం నేల ఆమ్లీకరణను వేగవంతం చేస్తుందని, నేలపై పొరలోనూ మార్పులు వస్తాయని చెబుతున్నారు. రైతులు తమ పొలాలకు వినియోగించే రెండు ప్రధాన ఎరువులు నత్రజని, భాస్వరం. పరిశోధన ప్రకారం పంటలపై ఉపయోగించే నత్రజనిలో దాదాపు మూడింట రెండు వంతులు కాలుష్య కారకంగా మారుతున్నట్లు తెలుస్తోంది. దానివల్ల వాతావరణ కాలుష్యం పెరిగిపోతోందని చెబుతున్నారు.

సిఫార్సులను బట్టే చల్లాలి..

ఎరువుల వాడకంలో రైతుల్లో కొన్ని అపోహలు ఉన్నట్లు వ్యవసాయశాఖ గుర్తిం చింది. రైతులందరూ మొదటి సారి డీఏపీ వేయాలనే అపోహతో ఉంటున్నట్లు తెలుస్తోంది. పోషకాలను ఇతర కాంప్లెక్స్ ఎరువుల రూపంలో కూడా మోతాదును లెక్క కట్టి వేసినా పంట ఎదు గుదల, దిగుబడిలో

(మిగతా 8వ పేజీలో)

మండలి బరిలో.. 30 మంది

- ఎమ్మెల్సీ నామినేషన్ల పరిశీలన పూర్తి
- 10 మంది అభ్యర్థుల నామినేషన్ల తిరస్కరణ

గుంటూరు, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): కృష్ణా - గుంటూరు పట్టభద్రుల శాసనమండలి నియోజకవర్గ ఎన్నికల నామినేషన్ల పరిశీలన పూర్తి అయింది. మొత్తం 40 మంది అభ్యర్థులకు చెందిన 69 నామినేషన్లను పరిశీలించారు. 10 మంది అభ్యర్థుల నామినేషన్లను వేర్వేరు కారణాలతో తిరస్కరించారు. అన్ని సవ్యంగా ఉన్న 30 మంది అభ్యర్థుల నామినేషన్లను ఆమో దిస్తున్నట్లు ఆర్‌వో నాగలక్ష్మి ప్రకటించారు. మంగళవారం గుంటూరు కలెక్టరేట్‌లోని రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో అభ్యర్థుల సమక్షంలో నామినేషన్ల పరిశీలన ప్రక్రియ జరిగింది. ఈ కార్యక్రమానికి అబ్జర్వర్ వీ కరుణ హాజరయ్యారు. ఆలపాటి రాజేంద్రప్రసాద్ తరపున హాజరైన ఎన్నికల ఏజంట్ సతీష్ గవిని ఒక అభ్యంతరాన్ని లేవనెత్తారు. నాన్ జ్యూడీషియల్ స్టాంపు పేపర్‌పై అఫిడవిట్లు సమర్పించని అభ్యర్థుల నామినేషన్లను తిరస్కరించాలని కోరారు. ఆ అభ్యంతరాన్ని ఆర్‌వో తిరస్కరించారు. ఇదే రీతిన అంబాల రాజకుమార్ అనే అభ్యర్థి ఓటర్ల జాబితాలో 9 మంది ప్రతిపాదన చేసి వారి పేర్లు సరిపోయినా నామినేషన్ ఆమోదించాలన్నారు. దీనిని కూడా తిరస్కరిస్తున్నట్లు ఆర్‌వో ప్రకటించారు. ఎన్‌డీఏ కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ నాలుగు నామినేషన్లు దాఖలు చేయగా అన్నింటిని ఆమోదించారు. సిట్టింగ్ ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు మూడు నామినేషన్లు వేయగా ఆమోదించారు. టీడీపీ జారీ చేసి బీ ఫారంలో ప్రధాన అభ్యర్థిగా రాజేంద్రప్రసాద్ పేరు ఉండటంతో ఆయన సతీమణి మాధవి దాఖలు చేసిన రెండు నామినేషన్లను తిరస్కరించారు. వీరితో పాటు (మిగతా 8వ పేజీలో)



కలెక్టరేట్‌లో అభ్యర్థుల సమక్షంలో నామినేషన్లను పరిశీలిస్తున్న ఆర్‌వో నాగలక్ష్మి, అబ్జర్వర్ కరుణ

జేఈఈ టాపర్ సాయిమనోజ్ఞ



- సాయి మనోజ్ఞకు మిఠాయి తినిపిస్తున్న తల్లిదండ్రులు పద్మజ, కిశోర్ చౌదరి,భాష్యం ఐఐటీ కోఆర్డినేటర్ ఆనంద్

గుంటూరు(విద్య), ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): నేషనల్ టెస్టింగ్ ఏజన్సీ (ఎన్‌టీఏ) మంగళవారం ప్రకటించిన జేఈఈ మెయిన్స్ మొదటి సెషన్ ఫలితాల్లో జేకేసీ రోడ్డు ప్రాంతానికి చెందిన విద్యార్థిని గుత్తికొండ సాయి మనోజ్ఞ అగ్రస్థానంలో నిలిచింది. తల్లి పద్మజ గృహిణికాగా, తండ్రి కిశోర్‌చౌదరి ఆర్వీఆర్‌జేసీ ఇంజనీరింగ్ కళాశాలలో అసోసియేట్ ప్రొఫెసర్. కాగా పదో తరగతి వరకు గుంటూరులోని లిటిల్‌ఫ్లవర్ పాఠశాలలో సాయిమనోజ్ఞ చదివింది. ఇక ఇంటర్ విద్య భాష్యంలో సాగింది. కాగా ఇటీవల జేఈఈ మెయిన్స్ మొదటి సెషన్ పరీక్షలు రాసిన మనోజ్ఞ జాతీయ స్థాయిలో నూరుశాతం పర్సంటైల్‌తో ఓపెన్ కేటగిరిలో టాపర్‌గా నిలిచింది. టాపర్‌గా తమ కుమార్తె నిలవడంతో తల్లిదండ్రులు ఆనందోత్సాహాలు వ్యక్తం చేశారు. కాగా భాష్యం విద్యాసంస్థల చైర్మన్ భాష్యం రామకృష్ణ, వైస్ చైర్మన్ భాష్యం హనుమంతరావు, మేనేజింగ్ డైరెక్టర్ భాష్యం సాకేతరామ్, ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ ఆనంద్ సాయిమనోజ్ఞను అభినందించారు.

ఐఐటీలో ఈసీఈ సీటు సాధిస్తా

ప్రణాళికబద్ధంగా చేసిన కృషి, సమయ పాలన, తల్లిదండ్రుల సహకారం, అధ్యాపకుల ప్రోత్సాహంతో జేఈఈలో అత్యుత్తమ ర్యాంకు సాధించినట్లు సాయిమనోజ్ఞ తెలిపారు. రోజుకు కనీసం 12 గంటలు చదివినట్లు చెప్పారు. కష్టంతో కాకుండా ఇష్టంతో చదవడం వల్లే అత్యుత్తమ ర్యాంకు సాధ్యమైందన్నారు. ప్రాథమిక స్థాయి నుంచే భాష్యం సంస్థలు అమలు చేసే కరిక్యులం టాపర్‌గా నిలవడానికి దోహదపడిందన్నారు. ఒత్తిడిని అధిగమించడానికి స్ఫూర్తిప్రదాతలతో చైర్మన్ రామకృష్ణ, కోఆర్డినేటర్ ఆనంద్ కౌన్సిలింగ్ ఇప్పించారని తెలిపారు. అడ్వాన్స్ పరీక్షకు సన్నద్ధమౌతున్నానని, పతిష్టాత్మక ఐఐటీలో ఈసీఈ బ్రాంచిలో సీటు సాధించడమే లక్ష్యమని విద్యార్థిని తెలిపారు.

యార్డులో మిర్చి రైతుల ఆందోళన

- ఒకవైపు మిర్చి ధర పతనం... మరో వైపు వ్యాపారుల మోసం
- కడుపు మండి రోడెక్కిన రైతన్నలు
- తగిన చర్యలు చేపట్టలేకపోతున్న మార్కెటింగ్ శాఖ అధికారులు



మిర్చియార్డులో ఆందోళన చేస్తున్న రాయలసీమ జిల్లాల రైతులు

గుంటూరు, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): మిర్చియార్డులో రైతులు కుదేలౌతున్నారు. ఈ సీజన్ ప్రారంభం నుంచి మిర్చి ధర పతనం అయి నష్టాలు చవి చూస్తున్న రైతులకు కొంతమంది వ్యాపారస్థులు చేస్తున్న మోసాలతో ఆర్థికంగా చితికిపోతున్నారు. తమకు జరుగుతున్న నష్టంపై మార్కెటింగ్ శాఖకు నివేదిస్తున్నా ఏ ఫలితం లేకపోవడంతో కడుపు మండిన రైతులు మిర్చియార్డులోనే రోడ్డెక్కి ఆందోళనకు దిగుతున్నారు.

మంగళవారం రాయలసీమలోని కర్నూలు జిల్లా నుంచి వచ్చిన రైతుల వద్ద నుంచి మిరపకాయలను చాలా తక్కువ ధరకు వ్యాపారస్థులు నిర్ణయించ డంతో వారు ఆందోళనకు దిగారు. మరోవైపు పల్నాడు జిల్లా అచ్చంపేట మండలంలోని గ్రంథసిరి నుంచి వచ్చిన రైతులు తమను ఇద్దరు కమీషన్ వ్యాపారులు నిలువునా మోసం చేసి రూ.50 లక్షలు ఎగ్గొట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

మంగళవారం కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు, మంత్రాలయం తదితర ప్రాంతాల నుంచి రైతులు వివిధ రకాల మిర్చిని తీసుకొచ్చారు. మిర్చిని తీసుకొచ్చే ముందు సోమవారం ఇక్కడి కమీషన్ వ్యాపారస్థులకు ఫోన్లు చేస్తే మార్కెట్ రైజింగ్‌లో ఉన్నది. క్వింటాల్‌కు రూ. 14 వేల నుంచి రూ. 15 వేల ధర పడుతుందని చెప్పారు. దాంతో రైతులు మిర్చిని యార్డుకి తీసుకురాగా వ్యాపారస్థులు వాటిని చూసి రంగు బాగా లేదు, తాలు అధికంగా ఉన్నది, కాయ సైజు లేదు వంటి కారణాలు చెప్పి క్వింటాల్‌కు రూ. 12 వేలు మించి ధర రాదన్నారు. ఎన్నో వ్యయప్రయాసలు పడి తీసుకొచ్చిన మిర్చిని కోల్డ్ స్టోరేజ్‌లలో నిల్వ చేసుకోలేక, తిరిగి వెనక్కు తీసుకెళ్లలేక వ్యాపారస్థులు నిర్ణయించిన ధరకు అమ్ముకోవాల్సి వచ్చిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. 2023 సీజన్‌లో మిర్చికి క్వింటాల్ ధర రూ. 22 వేలకుపైగా ధర లభించింది. గత ఏడాది రూ. 18 వేల వరకు ధర చెల్లించారు. ఇప్పుడు కేవలం రూ. 12 వేలు మాత్రమే ఇస్తున్నారని ఆవేదన భరితమయ్యారు.

పల్నాడు జిల్లా అచ్చంపేట మండలంలోని గ్రంథసిరి గ్రామానికి చెందిన రైతులు కోటపాటి నాగేశ్వరరావు, రామకోటేశ్వరరావు, నరసింహారావు, పర్చూరి ప్రతాప్, కిలారి నాగేశ్వరరావు వచ్చి మిర్చియార్డు పరిపాలన భవనం ఎదుట ఆందోళనకు దిగారు. తమను మిర్చియార్డులో విజయ భాస్కర ట్రేడర్స్‌కు చెందిన గోపు శ్రీనివాసరెడ్డి, సంగెళ్ల కిషోర్‌రెడ్డి నిలువునా మోసం చేశారని వాపోయారు. మిర్చి అమ్మిన తాలుక పైకం తమకు ఒక్కొక్కరికి రూ. 10 లక్షలు రావాలన్నారు. ఎన్నిసార్లు వెళ్లినా ఇవ్వకుండా రౌడీలతో దౌర్జన్యం చేయిస్తున్నారని చెప్పారు. దీనిపై తాము లాలాపేట పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అయితే విజయ భాస్కరట్రేడర్స్ లావాదేవీలు నిలిపేశామని అధికారులు చెబుతున్నారే తప్పా అతను వేరే ఫరం పేరుతో మిర్చి కొనుగోళ్లు చేస్తూనే ఉన్నారన్నారు.

ఆ సమయంలో అక్కడికి వచ్చిన మిర్చియార్డు ఉన్నతశ్రేణి కార్యదర్శి ఏ చంద్రికకు ఫిర్యాదు చేయగా ఆమె తాను అన్ని పరిశీలించి చర్యలు చేపడతామన్నారు. కాగా రైతులను మోసం చేసిన శ్రీనివాసరెడ్డి, కిషోర్‌రెడ్డిపై కేసులు నమోదు చేశామన్నారు. అలానే వాళ్లిద్దరూ వేరే ఫరంల ద్వారా చేసిన లావాదేవీలపై పూర్తి వివరణ కోరుతూ నోటీసులు జారీ చేశామన్నారు.

జేఈఈ మెయిన్స్‌లో శ్రీచైతన్య ప్రభంజనం



విద్యార్థులతో శ్రీచైతన్య ఎగ్జిక్యూటివ్ ఏజీఎం ఈమని దుర్గాప్రసాద్, డీన్ సురేష్, అధ్యాపకులు

గుంటూరు(విద్య), ఫిబ్రవరి 11(ఆంధ్రజ్యోతి): జాతీయ స్థాయిలో నేషనల్ టెస్టింగ్ ఏజన్సీ (ఎన్టీఏ) మంగళవారం ప్రకటించిన జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో గుంటూరు శ్రీచైతన్య విద్యార్థులు అత్యుత్తమ పర్సంటైల్ సాధించారని ఎగ్జిక్యూటివ్ ఏజీఎం ఈమని దుర్గాప్రసాద్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తమ విద్యార్థులు నంబూరు హేమంత్ అభిరామ్ 99.98 శాతం పర్సంటైల్, మహ్మద్‌తబిష్ అయ్మాన్ 99.83, బెల్లం రుద్రతేజ 99.81, కుర్ర ప్రరణ 99.62, కెఎల్ స్వరూప 99.48, నల్లపాటి కృష్ణచైతన్య 99.25 పర్సంటైల్‌తో అగ్రస్థానంలో నిలిచారని వెల్లడించారు. అదే విధంగా 99శాతం పర్సంటైల్ పైన 32 మంది, 98 శాతం పర్సంటైల్ పైన 55 మంది, 97 శాతంపైన 91 మంది, 95 శాతంపైన 105, 90 పైగా పర్సంటైల్ 249 మంది సాధించారని వివరించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను డీన్ సురేష్, ప్రిన్సిపాల్ బాలసుబ్రమణ్యం, అధ్యాపకులు అభినందించారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.4.75 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్	125,134,145
చికెన్ విత్ స్కిన్	236.00
చికెన్ స్కిన్ లెస్	246.00



అవగాహన పత్రాలు మార్చుకుంటున్న వీసీ నాగభూషణం, డాక్టర్ లావు రత్తయ్య తదితరులు

విజ్ఞాన్స్ - ష్నైడర్‌ల మధ్య ఎంవోయూ

గుంటూరు (విద్య) ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీ బెంగళూరులోని ష్నైడర్ ఎలక్ట్రిక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌ల మధ్య అవగాహన ఒప్పందం కుదిరిందని మంగళవారం యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ తెలిపారు. మంగళవారం విజ్ఞాన్ యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ష్నైడర్ ఎలక్ట్రిక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వైస్ ప్రెసిడెంట్ సుమతిసహగల్, వర్సిటీ వైస్‌చాన్స్‌లర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్‌లు అవగాహన ఒప్పందపత్రాలు మార్చుకున్నారు. కార్యక్రమంలో విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, సీఈవో కె. మేఘన పాల్గొన్నారు.

1,45,429 మిర్చి టిక్కీల అమ్మకం

గుంటూరు, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): మిర్చియార్డుకు మంగళవారం 1,43,421 మిర్చి టిక్కీలు విక్రయానికి రాగా ముందురోజు నిల్వ ఉన్న వాటితో కలిపి 1,45,429 అమ్మకం జరిగినట్లు గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉన్నతశ్రేణి కార్యదర్శి ఏ చంద్రిక తెలిపారు. ఇంకా యార్డు ఆవరణలో 75,679 మిర్చి టిక్కీలు నిల్వ ఉన్నట్లు పేర్కొన్నారు. వివిధ రకాల మిరపకాయలకు ధరలు ఈ కింది విధంగా నమోదయ్యాయి.

వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర	వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర
నాన్ ఏసీ కామన్ వెరైటీ			ఏసీ కామన్ వెరైటీ		
334	9000	13600	334	9500	11500
నంబరు. 5	9500	13500	నంబరు. 5	--	--
273	10000	13000	273	--	--
341	10000	14000	341	--	--
4884	9000	11500	4884	--	--
సూపర్ 10	--	--	సూపర్ 10	--	--
నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ			ఏసీ స్పెషల్ వెరైటీ		
తేజ	10000	13800	తేజ	--	--
బ్యాడిగి	10000	13200	బ్యాడిగి	9500	9500
దేవనూరు డీలక్స్	10000	13500	దేవనూరు డీలక్స్	--	--
తాలుకాయలు	4500	7500	తాలుకాయలు	--	--

చోరీ కేసుల్లో ఇద్దరు అరెస్టు

● రూ.16లక్షలు నగదు, ద్విచక్రవాహనం స్వాధీనం

తాడేపల్లి టౌన్, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): తాడేపల్లిలో దొంగతనాలకు పాల్పడుతున్న రెండు కేసులకు సంబంధించి ఇద్దరిని తాడేపల్లి, గుంటూరు సీసీఎస్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు మంగళవారం తాడేపల్లి పోలీసు స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నార్త్ జోన్ డీఎస్పీ మురళీకృష్ణ నిందితుల వివరాలు వెల్లడించారు. తాడేపల్లి కేఎల్ రావు కాలనీకి చెందిన చల్లా నాగరాజు, బోరా దుర్గారెడ్డిలను అదుపులోకి తీసుకుని వారి నుండి 174 గ్రాముల బంగారం, రూ.60వేల నగదు, యాపిల్ ఫోన్ కలిపి మొత్తం సుమారు రూ.16 లక్షల విలువైన నగదు, ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. జల్సాలకు, చెడు వ్యసనాలకు బానిసలై ఇంటిలో ఎవరూ లేని సమయంలో తాళాలు పగుల గొట్టి వీరు దొంగతనాలకు పాల్పడుతున్నారని చెప్పారు. నిందితులను అరెస్టు చేయడంలో ప్రతిభ కనబరిచిన తాడేపల్లి పోలీసులను జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్, డీఎస్పీ మురళీకృష్ణ అభినందించారు.



నిందితుల వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ మురళీకృష్ణ

సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్

CUB TRUST AND EXCELLENCE SINCE 1904

క్రెడిట్ రికవరీ మరియు మేనేజ్‌మెంట్ శాఖ
పరిపాలనా కార్యాలయము: నం. 24-B, గాంధీనగర్, కుంబకోణం - 612001. ఇ-మెయిల్ ID: crmd@cityunionbank.in. ఫోన్ : 0435-2432322. ఫ్యాక్స్: 0435-2431746

SARFAESI చట్టం 2002 క్రింద రీ-టెండరు - సహిత - వేలం అమ్మకం ప్రకటన

ఋణగ్రహీతలు/హామీదారులు: నం.1) మెసర్స్ శ్రీ శ్రీశైల భ్రమరాంబ ట్రేడర్స్, డి.నం.23-4-135/2, హజారు వారి వీధి, గుంటూరు-522003. నం.2) శ్రీ రావుల చంద్రశేఖర్ తండ్రి శ్రీ వరాలు, డి.నం.16-16-291, చిన్న రాముల వారి గుడి వీధి, పాత గుంటూరు, గుంటూరు-522001 మరియు శ్రీ రావుల చంద్రశేఖర్, తండ్రి శ్రీ వరాలు, డి.నం. 16-8-194, బాలాజీ నగర్, వార్డ్-31, 5వ లైను, కొత్తపేట, గుంటూరు-522001. నం.3) శ్రీ రావుల వరాలు తండ్రి శ్రీ కోటయ్య, డి.నం.16-16-291, చిన్న రాముల వారి గుడివీధి, పాత గుంటూరు, గుంటూరు-522001 మరియు శ్రీ రావుల వరాలు తండ్రి శ్రీ కోటయ్య, డి.నం.16-8-194/ఎ, బాలాజీ నగర్, వార్డ్-31, గుంటూరు-522010. నం.4) శ్రీమతి రావుల రమాదేవి భర్త శ్రీ వరాలు, డి.నం16-16-291, చిన్న రాముల వారి గుడి వీధి, కొత్తపేట, పాత గుంటూరు, గుంటూరు-522001 మరియు శ్రీమతి రావుల రమాదేవి భర్త శ్రీ వరాలు, డి.నం.16-8-194, బాలాజీ నగర్, వార్డ్-31, గుంటూరు-522001. నం.5) శ్రీ నాగేశ్వర రావు తండ్రి శ్రీ వరాలు, డి.నం.16-19-291, చిన్న రాముల వారి గుడి వీధి, కొత్తపేట, పాత గుంటూరు, గుంటూరు-522001 వారి నుండి 17-12-2024 నుండి చార్జి చేయబడే తదుపరి వడ్డీ, ఇతర ఖర్చులు, ఏమేని ఇతర బకాయిలతో కలిపి 16-12-2024 నాటికి రూ.4,59,83,292/- (రూపాయలు నాలుగు కోట్ల యాభై తొమ్మిది లక్షల ఎనభై మూడు వేల రెండు వందల తొంభై రెండు మాత్రమే) లను రాబట్టుకొనుటకు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002లోని రూలు 8(6) & 9 క్రింద, SARFAESI చట్టం 2002 క్రింద సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్‌కు తనఖాపెట్టిన దిగువ ఆస్తి/ఆస్తులు బ్యాంక్ అధీకృత అధికారిచే రీ-టెండరు- సహిత-బహిరంగ వేలంలో విక్రయించబడును.

మా బ్యాంక్‌కు తనఖా పెట్టబడిన స్థిరాస్తులు

షెడ్యూల్-ఎ (శ్రీ రావుల వరాలు, తండ్రి శ్రీ కోటయ్యకి చెందిన ఆస్తి)
గుంటూరు జిల్లా, గుంటూరు సబ్ జిల్లా, గుంటూరు సిటీ, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ కొత్త పరిధిలో గల డి.నం.679లో స్థలం యొక్క 186.66 చ.గజాలు యావత్తు. సరిహద్దులు: తూర్పు: ఇతరుల స్థలం-28 అడుగులు, దక్షిణం: అల్లం నాగేశ్వర రావు యొక్క స్థలం-60 అడుగులు, పశ్చిమం: దేవ కొరకు వదిలి వేయబడిన 25 అడుగుల వెడల్పు రోడ్-28 అడుగులు, ఉత్తరం: బండి వెంకటేశ్వర రావు యొక్క స్థలం-60 అడుగులు.

రిజర్వు ధర: రూ. 22,00,000/- (రూపాయలు ఇరవై రెండు లక్షలు మాత్రమే)

షెడ్యూల్-బి (శ్రీమతి రావుల రమాదేవి, భర్త శ్రీ వరాలుకి చెందిన ఆస్తి)
గుంటూరు జిల్లా, గుంటూరు సబ్ జిల్లా, గుంటూరు సిటీ, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గల అసెస్‌మెంట్ నం.17679, డి.నం.682/బిలో డి నం.7-19-102 కలిగిన స్థలం మరియు గడ్డి కప్పిన ఇల్లు యొక్క 164-4/9 చ.గజాలు (ఎ.4.81 సెంట్ల మొత్తంలో) యావత్తు. డోర్ నం.16-11-180-9/2 సమీపాన గల సరిహద్దులు: తూర్పు: బండి అన్నపూర్ణమ్మ యొక్క స్థలం-74 అడుగులు, దక్షిణం: బచ్చేరుకుంట-20 అడుగులు, పశ్చిమం: రావుల సుబ్బమ్మ యొక్క స్థలం-74 అడుగులు, ఉత్తరం: 20 అడుగుల వెడల్పు రోడ్-20 అడుగులు.

రిజర్వు ధర: రూ. 22,00,000/- (రూపాయలు ఇరవై రెండు లక్షలు మాత్రమే)

షెడ్యూల్-సి (శ్రీ రావుల చంద్రశేఖర్, తండ్రి శ్రీ వరాలుకి చెందిన ఆస్తి)
గుంటూరు జిల్లా, గుంటూరు సబ్ జిల్లా, గుంటూరు సిటీ, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ కొత్త పరిధిలో డి.నం.688లో స్థలం యొక్క తూర్పు వైపున 1,039.47 చ.గజాలు (9.96 సెంట్ల మొత్తంలో ఎ.1.00 సెంట్లు) యావత్తు. డోర్ నం.15-11-1809/2 సమీపాన గల సరిహద్దులు: తూర్పు: తాడిబోయిన కోటేశ్వర రావు వెగైరాల ద్వారా విక్రయించబడిన ఇతరుల భూమి-127.6 అడుగులు, దక్షిణం: 40 అడుగుల వెడల్పు రోడ్-72.9 అడుగులు, పశ్చిమం: ప్లాట్ నం.లు.13,14,15 మరియు 16-127.6 అడుగులు, ఉత్తరం: అల్ల వెంకటేశ్వర రావు యొక్క భూమి-74 అడుగులు.

రిజర్వు ధర: రూ. 1,30,00,000/- (రూపాయలు ఒక కోటి ముప్పై లక్షలు మాత్రమే)

షెడ్యూల్-ఇ (శ్రీ రావుల వరాలు తండ్రి శ్రీ కోటయ్యకి చెందిన ఆస్తి)
గుంటూరు జిల్లా, గుంటూరు సబ్ జిల్లా, గుంటూరు సిటీ, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ కొత్త పరిధిలో గల పాత గుంటూరు, సుద్దపల్లి డొంక, లక్ష్మీనగర్, 7వ లైన్ వద్ద గుంటూరు గ్రామ డి.నం.679/1లో స్థలం యొక్క దక్షిణ వైపున 205.55చ.గజాలు (444 1/2 చ.గజాల మొత్తంలో) యావత్తు. సరిహద్దులు: తూర్పు: ఇతరులకు కొల్లూరు వెంకట నారాయణ మరియు బ్రదర్స్ ద్వారా విక్రయించబడిన స్థలం-37 అడుగులు, దక్షిణం: ఇతరులకు ఆల సొంబయ్య ద్వారా విక్రయించబడిన స్థలం-52 అడుగులు, పశ్చిమం: 25 అ.వెడల్పు రోడ్-37 అడుగులు, ఉత్తరం: ఆలమూరి రవిచంద్ర కుమార్ మరియు ఇతరుల యొక్క మిగిలిన స్థలం-50 అడుగులు.

రిజర్వు ధర: రూ. 27,00,000/- (రూపాయలు ఇరవై ఏడు లక్షలు మాత్రమే)

ఈ-వేలం వివరాలు

రీ-టెండరు-సహిత-వేలం అమ్మకం తేది :	ప్రదేశం
28-02-2025	సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్, గుంటూరు-అరండల్‌పేట్ శాఖ, కల్పతరు హౌస్, 6-9-24, 9/1, అరండల్‌పేట్, గుంటూరు-522002 టెలిఫోన్ నం.0863-2219091, సెల్ నం.9347099363

రీ-టెండరు-సహిత-వేలం అమ్మకం నియమ నిబంధనలు :
1. కాగోరు బిడ్డర్లు వేలంలో స్వయంగా పాల్గొనవలెను మరియు వ్యక్తిగతంగా పాల్గొనాలి మరియు అందుకు సంబంధించి అతను/ఆమె కొరకే అతను/ఆమె బిడ్డింగ్ చేస్తున్నట్లు వ్రాతపూర్వక ప్రకటన ఇవ్వవలసి ఉంటుంది. 2. కాగోరు బిడ్డర్లు ది మేనేజర్, సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్, గుంటూరు-అరండల్‌పేట్ శాఖ, కల్పతరు హౌస్, 6-9-24, 9/1, అరండల్‌పేట్, గుంటూరు-522002 వారి నుండి టెండరు ఫారాలను పొందవచ్చును. 3. కాగోరు బిడ్డర్లు వారి బిడ్డను "సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్" పేరున తీసిన రిజర్వు ధరలో 10 శాతం బయానా కొరకు డిమాండ్ డ్రాఫ్ట్ / పే ఆర్డర్ రూపంలో ఉన్నదానితోపాటుగా ఇందులో తెలిపిన టెండరు-సహిత-వేలం అమ్మకం తేదీన మ.12.00 గం.కు లేదా ఆలోగా అధీకృత అధికారి, సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్ వారి చిరునామాకు సీల్డు ఎన్వలప్‌లో నిర్దేశించిన టెండరు ఫారంలో మాత్రమే వారి బిడ్డను దాఖలు చేయవలెను. 4. ఆస్తి తనిఖీ మరియు ఇతర వివరాల కొరకు కాగోరు కొనుగోలుదారు టెలిఫోన్ నం.0863-2219091, సెల్ నం.9347099363ను సంప్రదించవచ్చును. 5. ఆస్తి / ఆస్తులు "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలా" మరియు "అక్కడ ఏది ఉన్నదో అది" ప్రాతిపదికన విక్రయించబడును. 6. ఇందులో తెలిపిన టెండరు-సహిత-వేలం అమ్మకం తేదీన మ.01.00 గం.కు కాగోరు బిడ్డర్ల సమక్షంలో సీల్డ్ టెండర్లు తెరవబడతాయి. అమ్మకం సాధారణంగా ముగింపు టెండర్ రూపంలోనే ఉంటుంది. అధీకృత అధికారి అతని విచక్షణ మేరకు టెండరు ప్రక్రియ ముగింపు సమయంలో స్వీకరించబడిన దానికన్నా అత్యధిక బిడ్‌ను కోట్ చేయుటకు ఆసక్తి వ్యక్తం చేసిన బిడ్డర్ల మధ్య బహిరంగ వేలం నిర్వహించవచ్చును మరియు అటువంటి సందర్భంలో అత్యధిక బిడ్ వేసిన వ్యక్తితో అమ్మకం సంపూర్తిమౌతుంది. అయితే అమ్మకం సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్ నిర్ధారణకు లోబడి ఉంటుంది. 7. గెలుపొందిన బిడ్డరు అమ్మకం పూర్తయిన వెంటనే అమ్మకం మొత్తంలో 25% (చెల్లించిన బయానా కలిపి) చెల్లించాలి మరియు మిగిలిన 75% మొత్తమును అమ్మకం నిర్ధారణ తేదీ నుండి 15 రోజులలోగా చెల్లించాలి. లేనిచో ముందుగా డిపాజిట్ చేసిన 25% మొత్తం స్వాధీనం చేసుకొనబడుతుంది. 8. ఇందులో నిర్దేశించిన కాలపరిమితిలోగా మొత్తం అమ్మకం ప్రతిఫలం అందుకున్న తదుపరి మాత్రమే గెలుపొందిన కొనుగోలుదారు పేరు మీద అమ్మకం సర్టిఫికేట్‌ను అధీకృత అధికారి జారీ చేస్తారు. 9. చట్టం క్రింద వర్తించు విధంగా స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజులు వంటి కన్వేయన్స్ కొరకు చెల్లించాల్సిన చార్జీలు/ఫీజులు గెలుపొందిన కొనుగోలుదారు భరించవలసి ఉంటుంది. 10. ప్రభుత్వానికి, ప్రభుత్వ రంగ సంస్థలకు మరియు స్థానిక సంస్థలకు బకాయిలు ఉన్న ఏమేని చట్టబద్ధ బకాయిలు (న్యాయపరంగా ఇంటి పన్ను, విద్యుత్ చార్జీలు మరియు ఇతర బకాయిలు) TDS, GST గెలుపొందిన బిడ్డరే చెల్లించాలి.11. ఎటువంటి కారణం తెలియజేయకుండా బిడ్డను అంగీకరించు లేదా తిరస్కరించు లేదా అమ్మకాన్ని వాయిదా వేయు లేదా రద్దు చేయు అన్ని అధికారాలు అధీకృత అధికారి కలిగి ఉన్నారు.

ప్రదేశం : కుంబకోణం, తేది : 31.12.2024 — అధీకృత అధికారి

నమోదిత కార్యాలయం: 149, T.S.R. (Big) స్ట్రీట్, కుంబకోణం, తంజావూరు జిల్లా, తమిళనాడు-612001, CIN - L65110TN1904PLC001287, టెలిఫోన్ నం.0435-2402322, ఫ్యాక్స్:0435-2431746, వెబ్‌సైట్:www.cityunionbank.com

కెనరా బ్యాంక్ Canara Bank

(భారత ప్రభుత్వరంగ సంస్థ) A Government of India Undertaking — Syndicate

ఎ ఆర్ ఎమ్ బ్రాంచ్, సర్కిల్ ఆఫీసు, డి.నెం. 54-15-4B, క్రింది అంతస్థు, లక్ష్మి అవెన్యూ, శ్రీనివాసనగర్ బ్యాంక్ కాలనీ, రింగ్ రోడ్డు, విజయవాడ ఎపి-520008, ఫోన్: 8331011695, ఇ-మెయిల్: armvij@canarabank.com

స్థిరాస్తుల అమ్మకానికి వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 లోని 8(6) & 6(2) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 క్రింద స్థిరాస్తులు మరియు చరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన. కెనరా బ్యాంక్ ఎ.ఆర్.ఎం బ్రాంచ్ విజయవాడ వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) చెల్లించవలసిన క్రింద పేర్కొన్న బకాయి మొత్తంను రాబట్టుకొనుటకు కెనరా బ్యాంక్ సంబంధిత బ్రాంచ్‌ల అధీకృత అధికారిచే లాంఛనాత్మక/భౌతిక స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/ఛార్జి చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను తేది 28.02.2025 న "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన విక్రయించబడునని యావన్మంది ప్రజానీకానికి మరియు ముఖ్యంగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు మరియు హామీదారులకు తెలియజేయడమైనది. బ్యాంకు వారి పరిజ్ఞానం మేరకు తాకట్టు రుణభారాలు లేని స్థిరాస్తుల వివరములు.

ఇ-వేలం తేది & సమయం: 28.02.2025, మ॥ 12.00 గం.ల నుండి సా॥ 4.00 గం.ల వరకు (అమ్మకం ముగిసేవరకు ప్రతి 5 నిమిషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో)

ధరావత్తు సమర్పించుటకు ఆఖరి తేది: 28.02.2025, సా॥ 4.00 గం॥ల లోపు

రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును M/s. పిఎస్‌బి అలియన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (baanknet) పోర్టల్ యొక్క ఇ-వ్యాలెట్‌లో నేరుగా గాని లేదా ఆ పోర్టల్‌లో చలానా జెనరేట్ చేసుకొని చలాన్‌లోని ఖాతా వివరములకు ధరావత్తును RTGS/NEFT ద్వారా తేది: 28.02.2025, సా॥ 4.00 గం.ల లోపుగా పొందుపరిచి జమచేయాలి.

క్ర. నెం	ఋణగ్రహీత /హామీదారులు & బ్రాంచ్ వివరములు (అన్ని ఖాతాలు ఎ.ఆర్.ఎం బ్రాంచ్ విజయవాడకు బదిలీ చేయడమైనవి)	బకాయి మొత్తం	తనఖాలో ఉన్న ఆస్తి వివరములు	రిజర్వు ధర (రూ.లో)	ఇ.ఎం.డి (రిజర్వు ధరలో 10%)
1	గుంటూరు మెయిన్ బ్రాంచ్ M/s కేశవహనుమ కాటన్ & ఆయిల్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ప్రాతినిధ్యం వహిస్తున్న డైరెక్టర్లు శ్రీ మురకొండ కేశవరావు, శ్రీ మురకొండ రవీంద్రబాబు & శ్రీ పంగులూరి రాంబాబు. (లేటు మూరుకొండ కేశవరావు గారి చట్టపర వారసులు: శ్రీమతి మూరుకొండ హనుమయమ్మ, భర్త: మూరుకొండ కేశవరావు, శ్రీ మూరుకొండ రవీంద్రబాబు, తండ్రి: ఎమ్ కేశవరావు, శ్రీ మూరుకొండ రాజశేఖరబాబు, తండ్రి: ఎమ్ కేశవరావు, శ్రీ మూరుకొండ రఘునాథబాబు, తండ్రి: ఎమ్ కేశవరావు).	రూ. 6247.18 లక్షలు	నరసరావుపేట రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, చిలకలూరిపేట సబ్-డిస్ట్రిక్ట్ & మండలం, కావూరు గ్రామం, (ఐటమ్-1: డి.నెం.579/ఏ1, డి.నెం.579/ఏ3 నందు ఎ. 0.41 సెంట్లు + ఐటమ్-2: డి.నెం.581/ఎ1 నందు ఎ.0.55 సెంట్లు + ఐటమ్-3: డి.నెం.581/ఎ3 నందు ఎ. 0.80 సెంట్లు) డాక్యుమెంట్ నెంబర్: 1061/2011 & 1062/2011 ప్రకారం శ్రీ మురకొండ రవీంద్రబాబు తండ్రి: ఎమ్. కేశవరావు పేరునగల మొత్తం ఎ.1.76 సెంట్ల ఇండస్ట్రియల్ స్థలంతో అందలి ఫ్యాక్టరీ & భవనం యావత్తు ఆస్తి. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 127.00 లక్షలు	రూ. 12.70 లక్షలు
	ఆస్తి నెం-2: నరసరావుపేట రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, చిలకలూరిపేట సబ్-డిస్ట్రిక్ట్ & మండలం, కావూరు గ్రామం నందు ఎ. 1.76 సెంట్లు ఇండస్ట్రియల్ స్థలంలో ఉంచిన ప్లాంట్ & మెషినరీ యావత్తు. ఆస్తి నెం.1 అయిన ఫ్యాక్టరీ భూమి మరియు బిల్డింగ్ యొక్క అమ్మకం నిర్ధారణ ఆస్తి నెం.2 అయిన ప్లాంట్ & మెషినరీ అమ్మకంకి లోబడి ఉంటుంది.			రూ. 108.12 లక్షలు	రూ. 10.82 లక్షలు
2	గుంటూరు మెయిన్ బ్రాంచ్ మెస్సర్స్. శ్రీ దుర్గ కాటన్ ట్రేడర్స్ ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్ : శ్రీ. మన్నవ హరినాథ్ బాబు, తండ్రి: శ్రీ. ఉమామహేశ్వరరావు.	రూ. 2821.50 లక్షలు	ఆస్తి నెం.1: ఐటెం-1: గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు సబ్-డివిజన్, యనమదల శివారు, తిక్కిరెడ్డిపాలెం గ్రామపంచాయతీ, యనమదల గ్రామం, డి.నెం: 124, సేల్ డీడ్ నెం. 3396/2014 తేది: 27.04.2016 ప్రకారం ఎ. 0.79 సెంట్లు లేదా 0.32 హెక్టార్లు భూమి యావత్తు, హద్దులు డీడ్ ప్రకారం. ఐటెం-2: గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు సబ్-డివిజన్, యనమదల శివారు, తిక్కిరెడ్డిపాలెం గ్రామపంచాయతీ, యనమదల గ్రామం, డి.నెం: 124, సేల్ డీడ్ నెం. 9166/2014 తేది: 29.09.2014 ప్రకారం ఎ. 1.40 సెంట్లు లేదా 0.56 హెక్టార్లు భూమి. హద్దులు డీడ్ ప్రకారం. ఐటెం-3: గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు సబ్-డివిజన్, యనమదల శివారు, తిక్కిరెడ్డిపాలెం గ్రామపంచాయతీ, యనమదల గ్రామం, డి.నెం: 124, సేల్ డీడ్ నెం. 9167/2014 తేది: 29.09.2014 ప్రకారం ఎ. 1.62 సెంట్లు లేదా 0.66 హెక్టార్లు భూమి. హద్దులు డీడ్ ప్రకారం. ఐటెం-4: గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు సబ్-డివిజన్, యనమదల శివారు, తిక్కిరెడ్డిపాలెం గ్రామపంచాయతీ, యనమదల గ్రామం, డి.నెం: 124, సేల్ డీడ్ నెం. 9829/2014 తేది: 10.10.2014 ప్రకారం ఎ. 0.32 సెంట్లు లేదా 0.13 హెక్టార్లు భూమి. హద్దులు డీడ్ ప్రకారం. మొత్తం విస్తీర్ణం ఎ. 4.13 సెంట్లు ఖాళీ స్థలం ఈజ్‌మెంటరీ మరియు అపార్టెనెంట్స్ హక్కులతో సహా యావత్తు.	రూ. 407.78 లక్షలు	రూ. 40.78 లక్షలు
	ఆస్తి నెం.2: ఐటెం-1: గుంటూరు జిల్లా, నరసరావుపేట రెవెన్యూ డివిజన్, సత్తెనపల్లి సబ్-డివిజన్, ముప్పాళ్ల మండలం, మాదాల శివారు, ఇరుకుపాలెం గ్రామపంచాయతీ, మాదాల గ్రామం, డి.నెం: 8-2A & 8-2B, సేల్ డీడ్ నెం. 4594/2007 తేది: 06.08.2007 ప్రకారం ఎ. 3.58 సెంట్లు లేదా 1.432 హెక్టార్లు భూమి. హద్దులు డీడ్ ప్రకారం. ఐటెం-2: గుంటూరు జిల్లా, నరసరావుపేట రెవెన్యూ డివిజన్, సత్తెనపల్లి సబ్-డివిజన్, ముప్పాళ్ల మండలం, మాదాల శివారు, ఇరుకుపాలెం గ్రామపంచాయతీ, మాదాల గ్రామం, డి.నెం: 8-2A & 8-2B, సేల్ డీడ్ నెం. 4594/2007 తేది: 06.08.2007 ప్రకారం ఎ. 1.18 సెంట్లు లేదా 0.472 హెక్టార్లు భూమి. హద్దులు డీడ్ ప్రకారం. ఐటెం-3: గుంటూరు జిల్లా, నరసరావుపేట రెవెన్యూ డివిజన్, సత్తెనపల్లి సబ్-డివిజన్, ముప్పాళ్ల మండలం, మాదాల శివారు, ఇరుకుపాలెం గ్రామపంచాయతీ, మాదాల గ్రామం, డి.నెం: 15-1, సేల్ డీడ్ నెం. 4646/2007 తేది: 08.08.2007 ప్రకారం ఎ. 1.34 సెంట్లు లేదా 0.536 హెక్టార్లు భూమి. హద్దులు డీడ్ ప్రకారం. ఐటెం-4: గుంటూరు జిల్లా, నరసరావుపేట రెవెన్యూ డివిజన్, సత్తెనపల్లి సబ్-డివిజన్, ముప్పాళ్ల మండలం, మాదాల శివారు, ఇరుకుపాలెం గ్రామపంచాయతీ, మాదాల గ్రామం, డి.నెం: 8-3, సేల్ డీడ్ నెం. 4647/2007 తేది: 08.08.2007 ప్రకారం ఎ. 2.70 సెంట్లు లేదా 1.080 హెక్టార్లు భూమి. హద్దులు డీడ్ ప్రకారం. మొత్తం విస్తీర్ణం ఎ. 8.80 సెంట్లు ఖాళీ స్థలం ఈజ్‌మెంటరీ మరియు అపార్టెనెంట్స్ హక్కులతో సహా యావత్తు.			రూ. 332.22 లక్షలు	రూ. 33.23 లక్షలు

ఆస్తి తనిఖీ తేది & సమయం: 20.02.2025, ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥4.00 గం॥ల వరకు.
అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనలకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ www.canarabank.com లో ఏర్పాటు చేసిన "ఇ-వేలం" లింక్‌ను రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్ ఎ.ఆర్.ఎం బ్రాంచ్, విజయవాడ అధీకృత అధికారి గారిని ఆఫీసు పనివేళలలో సంప్రదించగలరు. ఫోన్: 8331011695

* బ్యాంకుకు తెలిసిన/తెలియని బకాయిలు/టాక్స్‌లు ఏవైనా ఉన్నచో అవి వేలం కొనుగోలుదారే భరించాలి మరియు తుది బిడ్ మొత్తంతోపాటు అవి కూడా చెల్లించవలసి ఉంటుంది. బిడ్డర్లు తమ ఆఫర్‌లను, ఆస్తి రిజర్వు ధర 25 లక్షల వరకు ఉన్నవాటికి రూ. 10,000/- గుణింపులో హెచ్చించవలెను. రిజర్వు ధర 25 లక్షల నుండి 100 లక్షల వరకు ఉన్నవాటికి రూ. 25,000/- గుణింపులో హెచ్చించవలెను మరియు రిజర్వు ధర 100 లక్షల కన్నా ఎక్కువ ఉన్నట్లయితే రూ. 50,000/- గుణింపులో హెచ్చించవలెను. 'ఆన్‌లైన్' వేలం ముగిసేలోపు అత్యధిక బిడ్ (రిజర్వు ధర కన్నా ఎక్కువ) సమర్పించిన బిడ్డర్ విజయవంతమైన బిడ్డర్‌గా ప్రకటించబడతారు.
ఇ-వేలం విధానం, నియమ నిబంధనల కొరకు సర్వీసు ప్రొవైడర్‌ను సంప్రదించండి: మెస్సర్స్ పిఎస్‌బి అలయన్స్(baanknet), వెబ్‌పోర్టల్ https://baanknet.com/eauction-psb హెల్ప్‌డెస్క్: 7046612345/6354910172/8291220220/9892219848 / 8160205051, ఇ-మెయిల్: support.baanknet@psballiance.com

తేది: 10.02.2025, ప్రదేశం: విజయవాడ — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

यूनियन बैंक Union Bank of India

పాత గుంటూరు బ్రాంచి - 04031
బొడ్డురాయి సెంటర్, పాత గుంటూరు, గుంటూరు-522001. ఫోన్ : 0863-2222213. E-Mail : ubin0804037@unionbankofindia.bank

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 లోని రూలు 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.
సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పాత గుంటూరు బ్రాంచి అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సదరు చట్టం నందలి రూలు 8(6) ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సాధారణ ప్రజానీకమునకు ముఖ్యంగా ఋణగ్రహీత(లు)/ తనఖాదారు(లు)/ హామీదారు(లు)/ సహపూచీదారు(లు) లకు నోటీసు ఇచ్చి తెలియజేయునదేమనగా బ్యాంకు వారు దిగువ పేర్కొన్న బకాయిలను, తదుపరి వడ్డీ, ఛార్జీలు మొ॥నవి తిరిగి రాబట్టుకొనుటకు వారికి హామీగా ఉంచి నిర్మాణాత్మక స్వాధీనత చేసుకోబడిన స్థిరాస్తులను క్రింద సూచించినవిధంగా ఇ-వేలం ద్వారా బ్యాంకు వారిచే అమ్ముటకు నిర్ణయించటమైనది. దిగువ స్థిరాస్తి అమ్మకం "ఎక్కడ ఏది ఉన్నదో అది", "ఎలా ఉన్నది అలా" మరియు "అక్కడ ఏది ఉంటే అది" ప్రాతిపదికన దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతలకు మరియు హామీదారుల నుండి రావలసిన బకాయి మొత్తము ది.31-01-2025 నాటికి రూ.1,28,26,114.98 పై॥ (అక్షరాల ఒక్క కోటి ఇరవైఎనిమిది లక్షల ఇరవైఆరు వేల నూటపద్నాలుగు రూపాయలు మరియు పైసలు తొంభైఎనిమిది మాత్రము) మరియు కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో రాబట్టుకొనేందుకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పాత గుంటూరు బ్రాంచి వారిచే ఇ-వేలం" ద్వారా ది.28-02-2025 న ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించటమైనది.

ఋణగ్రహీత(లు)/ తనఖాదారు(లు)/ హామీదారు(లు)/ సహ-పూచీదారు(లు) : 1) మెస్సర్స్ సన్‌రైజ్ అగ్రో ప్రోడక్ట్స్ తరఫున యజమానురాలు : శ్రీమతి కోనా కృష్ణప్రియ, రిజిస్టర్డ్ ఆఫీస్ : డి.నెం.4-5-32/16ఎ, ఫ్లాట్ నెం.105, చెన్నకేశవ టవర్స్, 1వ లైను, విద్యానగర్, గుంటూరు-522007, 2) శ్రీ పెరుమళ్ళ రామకృష్ణ, తండ్రి : ఆదిముని, డి.నెం.4-5-32/16ఎ, ఫ్లాట్ నెం.105, చెన్నకేశవ టవర్స్, 1వ లైను, విద్యానగర్, గుంటూరు-522007, 3) శ్రీమతి కోనా లక్ష్మీ సాంబ్రాజ్యం, భర్త : లేటు శేషుబాబు, డి.నెం.4-5-32/16ఎ, ఫ్లాట్ నెం.105, చెన్నకేశవ టవర్స్, 1వ లైను, విద్యానగర్, గుంటూరు-522007, 4) శ్రీ కందా శ్రీనివాసరావు, తండ్రి : వెంకటేశ్వర్లు, డి.నెం.14-273, 14వ వార్డు, సుధావారిపాలెం, చిలకలూరిపేట-522616.
తనఖాపుంచబడిన ఆస్తుల రిజర్వుధర మరియు జమచేయవలసిన ధరావతు వివరములు ఆయా ఆస్తుల క్రింద వివరించబడినవి. రిజర్వుధర కంటే తక్కువకు ఆస్తి అమ్మబడదు. బిడ్డర్లు బిడ్ పెంపుదల పేర్కొనబడిన గుణకాలలో ఇ- వేలం విధానంలో బిడ్డింగ్ చేయవలెను.

స్థిరాస్తుల వివరములు :

ఆస్తి 1 : గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్ జిల్లా, నల్లపాడు శివారు, తురకపాలెం గ్రామపంచాయతి, ప్రస్తుత జీఎమ్‌సి నెం.279, ఎమ్ఎ & యుడి డిపార్ట్‌మెంట్ (ఐఎల్ఇ2), గుంటూరు న్యూ మునిసిపల్ కార్పొరేషన్ ఏరియా, టౌన్ సర్వే కానటువంటి నల్లపాడు గ్రామ డి.నెం.688 లోని ఎ.4.00 సెంట్లు, డి.నెం.689, రీ-సర్వే నెం.688-1 లోని ఎ.4.24 సెంట్లు, మొత్తం ఎ.8.24 సెంట్లు, అందులోని ఎ.1.00 సెంట్ల విస్తీర్ణములోని ప్లాట్ నెం.19, తురకపాలెంలోని 238.33 చ॥గ॥ల ఖాళీ స్థలం శ్రీమతి కోనా కృష్ణప్రియ, భర్త: పెరుమళ్ళ రామకృష్ణకు చెందిన యావదాస్తి. దీనికి హద్దులు : తూర్పు : ప్లాట్ నెం.10- 35-9 అ॥లు, దక్షిణం : ప్లాట్ నెం.20- 60 అ॥లు, పడమర : 30 అ॥ల వెడల్పుగల రోడ్డు- 35.9 అ॥లు, ఉత్తరం : ప్లాట్ నెం.18 లోని పి.వెంకటరావుకు చెందిన ఆస్తి- 60 అ॥లు.

రిజర్వుధర : రూ.14,77,000/- ధరావత్తు సొమ్ము : రిజర్వుధరలో 10% బిడ్ పెంపుదల : రూ.15,000/-

ఆస్తి 2 : గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్ జిల్లా, నల్లపాడు శివారు, తురకపాలెం గ్రామపంచాయతి, ప్రస్తుత జీఎమ్‌సి నెం.279, ఎమ్ఎ & యుడి డిపార్ట్‌మెంట్ (ఐఎల్ఇ2), గుంటూరు న్యూ మునిసిపల్ కార్పొరేషన్ ఏరియా, టౌన్ సర్వే కానటువంటి నల్లపాడు గ్రామ డి.నెం.688 లోని ఎ.4.00 సెంట్లు, డి.నెం.689, రీ-సర్వే నెం.688-1 లోని ఎ.4.24 సెంట్లు, మొత్తం ఎ.8.24 సెంట్లు, అందులోని ఎ.1.00 సెంట్ల విస్తీర్ణములోని ప్లాట్ నెం.18, తురకపాలెంలోని 238.33 చ॥గ॥ల ఖాళీ స్థలం శ్రీమతి కోనా కృష్ణప్రియ, భర్త: పెరుమళ్ళ రామకృష్ణకు చెందిన యావదాస్తి. దీనికి హద్దులు : తూర్పు : ప్లాట్ నెం.11- 35.9 అ॥లు, దక్షిణం : ప్లాట్ నెం.19- 60 అ॥లు, పడమర : 30 అ॥ల వెడల్పుగల రోడ్డు-35.9 అ॥లు, ఉత్తరం : ప్లాట్ నెం.17- 60 అ॥లు.

రిజర్వుధర : రూ.14,77,000/- ధరావత్తు సొమ్ము : రిజర్వుధరలో 10% బిడ్ పెంపుదల : రూ.15,000/-

ఆస్తి 3 : షెడ్యూల్-ఎ : గుంటూరు జిల్లా, గుంటూరు సబ్ జిల్లా, గుంటూరు సిటీ, విద్యానగర్ 1వ లైను, గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని డి.నెం.21/బి, అర్బన్ ల్యాండ్ సీలింగ్ ఆఫీస్ రీ-సర్వే డి.నెం.21/బి2 లోని మొత్తం 1130 చ॥గ॥లలోని చెన్నకేశవ టవర్స్ శ్రీమతి కోనా లక్ష్మీ సాంబ్రాజ్యం, భర్త: శేషుబాబు(లేటు)కు చెందిన యావదాస్తి. దీనికి హద్దులు : తూర్పు : మునిసిపల్ రోడ్డు- 103.3 అ॥లు, దక్షిణం : మునిసిపల్ కార్పొరేషన్ రోడ్డు- 99.6 అ॥లు, పడమర : గాయం కోటిరెడ్డి యొక్క ఆస్తి-98.6 అ॥లు, ఉత్తరం : పొన్నెగంటి వీరయ్యకు చెందిన ఆస్తి- 102.6 అ॥లు. షెడ్యూల్-బి : పైన తెలిపిన మొత్తం షెడ్యూలు-ఎ లోని గ్రౌండ్ ఫ్లోర్, రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం.105 లోని 800 చ॥అ॥ల ప్లింత్ ఏరియాకు చెందిన అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా 35 చ॥గ॥ల విస్తీర్ణముగల స్థలము ఆస్తి. దీనికి హద్దులు: తూర్పు : గ్రౌండ్ లోని ఖాళీప్రదేశం, దక్షిణం : శూన్యాకాశము మరియు ఉమ్మడి లిఫ్ట్, పడమర : ఉమ్మడి వరండా, ఉత్తరం : ఫ్లాట్ నెం.104.

రిజర్వుధర : రూ.25,84,000/- ధరావత్తు సొమ్ము : రిజర్వుధరలో 10% బిడ్ పెంపుదల : రూ.25,000/-

ఐటమ్ 4 : పురుషోత్తమపట్నం గ్రామ డి.నెం.56/1, చిలకలూరిపేట మునిసిపాలిటి, 14వ బ్లాక్, పాత డోర్ నెం.14-234,235, కొత్త డోర్ నెం. 14-273/1, 14-273/2 లోని 203 చ॥గ॥లలోని రెసిడెన్షియల్ ఆర్‌సిసి మరియు పెంకుటిల్లు శ్రీ కందా శ్రీనివాసరావు, తండ్రి: వెంకటేశ్వర్లుకు చెందిన యావదాస్తి. దీనికి హద్దులు : తూర్పు : పి.ఆదిమునికి చెందిన ఆస్తి, దక్షిణం : షేక్ గాలి సాహెబ్ మరియు ఇతరులకు చెందిన ఆస్తి, పడమర : కె.కోటేశ్వరరావుకు చెందిన ఆస్తి, ఉత్తరం : బజార్.

రిజర్వుధర : రూ.30,16,000/- ధరావత్తు సొమ్ము : రిజర్వుధరలో 10% బిడ్ పెంపుదల : రూ.30,000/-

విక్రయమునకు సంబంధించిన నియమ నిబంధనల వివరములకు దయచేసి బ్యాంక్ సంబంధిత లింక్ www.unionbankofindia.co.in/https://baanknet.com ను దర్శించగలరు.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్ 2002 లోని రూలు 8(6)/రూలు 9(1) అనుసరించి చట్టబద్ధమైన 15 రోజుల అమ్మకం నోటీసు.

ప్రదేశం : గుంటూరు, తేది : 11-02-2025 — సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పాత గుంటూరు బ్రాంచి, గుంటూరు.

గుంటూరు సిటీ వార్తలు

◆ గుంటూరు తూర్పు ◆ పశ్చిమ

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

గుంటూరు, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ లైన్‌ల నిర్వహణలో భాగంగా బుధవారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు డిప్యూటీ ఈఈ ఎన్.గురవయ్య ఒక ప్రకటనలో తెలిపారు. భారత్‌పేట జీరో లైను నుంచి 7వ లైను వరకు, మల్లికార్జునపేట, శ్రీనగర్, అమరావతి రోడ్డు శివాలయం నుంచి డొంకరోడ్డు వరకు ఉదయం పది గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు. విద్యుత్ అంతరాయానికి ప్రజలు సహకరించాలని కోరారు.

ఏటీ అగ్రహారం మెయిన్‌రోడ్డులో.. విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్ల తొలగింపు ఎప్పుడు?

గుంటూరు, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): నగరంలోని ఏటీ అగ్రహారం మెయిన్‌రోడ్డు విస్తరణ పనుల్లో కొంత భాగం విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లను ఏపీసీపీడీసీఎల్ శాఖ ఇంకా తొలగించలేదు. దీంతో అక్కడ రోడ్డు నిర్మాణానికి ఆటంకాలు కలుగుతున్నాయి. అలానే కోర్టు కేసులు కారణంగా కొన్ని కట్టడాలను తొలగించలేని పరిస్థితి కొనసాగుతున్నది. దీంతో రూ.కోట్లు ఖర్చు చేసినా ఏటీ అగ్రహారం మెయిన్ రోడ్డు సంపూర్ణంగా అందుబాటులోకి వస్తుందో, లేదోనన్న అనుమానాలు తలెత్తుతున్నాయి. ఏటీ అగ్రహారం మెయిన్‌రోడ్డు విస్తరణ పనులు ప్రారంభమై ఇప్పటికే మూడేళ్లు గడిచిపోయాయి. రోడ్డు విస్తరణతో ముడిపడి ఉన్న ప్రభుత్వ శాఖలైన నగరపాలకసంస్థ, ఏపీసీపీడీసీఎల్ మధ్య సమన్వయం కొరవడింది. విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లను ఆ సంస్థ రోడ్డు మార్జిన్‌కు జరపాలి. అయితే నగరపాలక సంస్థ నుంచి తగిన నిధులు విడుదల కాకపోవడం తదితర కారణాలతో నేటికీ ఏటీ అగ్రహారం నాల్గో లైను నుంచి జీరో లైను వరకు స్తంభాల తొలగింపు పూర్తి కాలేదు. అలానే క్రాస్ డ్రెయిన్(సీడీ) వర్కులు కూడా కొన్ని చోట్ల అసంపూర్తిగా మిగిలిపోయాయి. ఇదిలావుంటే రోడ్డుకు ఇరువైపులా బీటీ రోడ్డు నిర్మాణాన్ని ఇటీవలే నగరపాలకసంస్థ ప్రారంభించింది. అయితే విద్యుత్ స్తంభాలు తొలగించని కారణంగా రోడ్డు నిర్మించినప్పటికీ ఉపయోగం లేకుండాపోతున్నది.



ఏటీ అగ్రహారం మెయిన్‌రోడ్డులో తొలగించని ట్రాన్స్‌ఫార్మర్



తొలగించని విద్యుత్ స్తంభాలు

అబద్ధాలు, మోసాలతో వంచించిన వైసీపీ : దేగల ప్రభాకర్



దేగల ప్రభాకర్

గుంటూరు, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి) : గత వైసీపీ ప్రభుత్వం అబద్ధాలు, మోసాలతో ప్రజల్ని వంచించి, రాష్ట్రాన్ని దోచేసి, అప్పుల కుప్పగా మార్చిందని ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్(ఏపీఐడీసీ) చైర్మన్ దేగల ప్రభాకర్ తీవ్ర విమర్శలు చేశారు. గుంటూరులోని టీడీపీ నగర కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. జగన్ చెప్పిన 2.0 అనేది ఆయన చివరి వెర్షన్ కాబోతోందని అన్నారు. ఏపీ ప్రజలు ఫ్యాన్ పార్టీ అధినేత జగన్‌ను ఇక నమ్మే ప్రసక్తే లేదని చెప్పారు. లండన్ నుంచి దిగగానే జగన్ రెడ్డి చేస్తున్న వ్యాఖ్యలు విడ్డూరంగా ఉన్నాయన్నారు. అవినీతి, విద్వేషమనే కవచాలతో వైసీపీని కాపాడుకోవాలని జగన్ ప్రయత్నిస్తున్నారని, అది ఎంతమాత్రం సాధ్యం కాదని చెప్పారు. క్రిమినల్ కేసులున్న వారు పాలకులైతే జరిగే నష్ట ప్రభావం ప్రజ లంతా కళ్లారా చూశారని ఆయన అన్నారు. హత్యలు చేసి దర్జాగా పాలన సాగించి, తమ తప్పులు కప్పిపుచ్చుకునేందుకు నిస్సిగ్గుగా ఎదుటివారిపై బురదజల్లారని దేగల మండిపడ్డారు.

దేశానికే దిక్సూచిగా సాంకేతికాంధ్ర : మన్నవ



మన్నవ మోహనకృష్ణ

గుంటూరు, ఫిబ్రవరి 11(ఆంధ్రజ్యోతి): వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా దేశానికే దిక్సూచిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నిలిచిందని ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ సర్వీసెస్ (ఏపీటీఎస్) చైర్మన్ మన్నవ మోహనకృష్ణ అన్నారు. గుంటూరులోని తన కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రజలకు సత్వర సేవలు అందించడమే లక్ష్యంగా విజ్ఞానాధారిత ఆర్థిక వ్యవస్థ నెలకొల్పాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయాన్ని ఐటీ మంత్రి నారా లోకేశ్ అమలు చేస్తున్నారని అన్నారు. ప్రతి పౌరుడు శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని విలువైన కాలాన్ని సద్వినియోగం చేసుకొనే విధంగా కూటమి ప్రభుత్వం మెరుగైన పౌర సేవలు అందించడానికి యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టడం అభినందనీయమని ఆయన అన్నారు. టెక్నాలజీని ప్రజలకు చేరువ చేయడంలో దేశంలోనే ముందుండే సీఎం చంద్రబాబు కలల రూపమే వాట్సాప్ గవర్నెన్స్ అని అన్నారు. సామాన్యుడి చేతిలో ఉన్న మొబైల్ ఫోన్‌నే మంత్రి లోకేశ్ పాశుపతాస్త్రంగా మార్చారన్నారు.

భక్తిశ్రద్ధలతో చండీహోమం

గుంటూరు(తూర్పు), ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ ధార్మిక ప్రాంగణంలో భారతీ ధార్మిక విజ్ఞాన పరిషత్ ఆధ్వర్యంలో పౌర్ణమి సందర్భంగా మంగళవారం విశ్వశాంతిని కాంక్షిస్తూ చండీహోమం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. బొల్లేపల్లి సత్యనారాయణ లలితాంబ దంపతులచే 9 మంది వేదపండితుల నిర్వహణలో గణపతికి, శివలింగానికి, నవగ్రహాలకు విశేష అభిషేకాలు, అర్చనలు, రుద్ర, లక్ష్మీగణపతి, చండీ హోమాలు నిర్వహించి పూర్ణాహుతి చేశారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు సీహెచ్ మస్తానయ్య, ఉపాధ్యక్షుడు లంకా విజయబాబు, సహాయ కార్యదర్శి ఊటుకూరి నాగేశ్వరరావు, పి.ప్రభాకరరావు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

శారదాకాలనీలో వ్యక్తి ఆత్మహత్య

గుంటూరు, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్‌కు చెందిన యారారం నరేశ్(36) అనే వ్యక్తి శారదాకాలనీ 7వలైనులో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అరండల్‌పేట పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్ కుత్బుల్లాపూర్‌కి చెందిన యారారం నరేశ్ శారదాకాలనీ 7వ లైన్లోని పెద్దిబోయిన సాంబశివరావుకు చెందిన టెంట్‌హౌస్ గోడౌన్‌లో పని చేస్తున్నాడు. అదే గోడౌన్‌లో నివాసం ఉంటున్నాడు. అయితే మంగళవారం ఆ గోడౌన్‌లోనే ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. శారదా కాలనీ వీఆర్‌వో నన్నం వంశీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తు న్నట్లు అరండల్‌పేట సీఐ వీరాస్వామి తెలిపారు.

చికిత్స పొందుతూ యువకుడి మృతి

గుంటూరు, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): ద్విచక్ర వాహనంపై నుంచి పడి గాయపడి చికిత్స పొందుతున్న యువకుడు మృతి చెందాడు. ఈ ఘటనలో ఓబుల్నాయుడుపాలెం పరిధిలోని అంబేద్కర్ కాలనీకి చెందిన గుడిబోయిన మనోహర్ జోషి (25) మృతి చెందాడు. నల్లపాడు సీఐ వంశీధర్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ఓబుల్నాయుడుపాలెం గ్రామానికి చెందిన మనోహర్ జోషి, ఫిలింకుమార్‌లు సీసీ కెమెరా టెక్నీషియన్లుగా పని చేస్తున్నారు. ఈనెల 5న ఇద్దరు ద్విచక్ర వాహనంపై పని ముగించుకుని ఇంటికి వస్తున్నా రు. ఫిలిప్‌కుమార్ ద్విచక్ర వాహనం నడుపుతుండగా మనోహర్ జోషి వెనక కూర్చున్నాడు. వీరి వాహనం ఓబుల్నాయుడు పాలెంలోకి వచ్చిన తర్వాత అదుపుతప్పి బోల్తా కొట్టింది. ఈ ఘటనలో వెనుక కూర్చున్న మనోహర్ తలకు బలమైన గాయమైంది అప్పటి నుంచి జీజీహెచ్‌లో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. మృతుడి తండ్రి చినబాబు ఫిర్యాదు మేరకు నల్లపాడు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రింగురోడ్డు నిర్మాణ పనులను తక్షణం ప్రారంభించాలి

● కమిషనర్ పులి శ్రీనివాసులు



రిజర్వాయర్ వద్ద పరిశీలన చేస్తున్న కమిషనర్ పులి శ్రీనివాసులు

గుంటూరు కార్పొరేషన్, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): గుంటూరు నగర పరిధిలోని రెడ్డిపాలెం-ఇన్నర్ రింగ్ రోడ్డు నిర్మాణ పనులు ప్రజా సౌకర్యార్థం తక్షణం ప్రారంభించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఇంజనీరింగ్ అధికారులకు స్పష్టం చేశారు. కమిషనర్ తమ రోజువారీ పర్యటనలో భాగంగా మంగళవారం ఇన్నర్ రింగురోడ్డు, రెడ్డిపాలెం, గోరంట్ల, హిమని నగర్, సరస్వతి నగర్ తదితర ప్రాంతాల్లో పర్యటించి అభివృద్ధి, పారిశుధ్య పనులను, రెడ్డిపాలెం రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించి, సంబంధిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. కమిషనర్ మాట్లాడుతూ శంకర్‌విలాస్ ఆర్వోబీ పనులు ప్రారంభమైతే నగరంలో తీవ్ర ట్రాఫిక్ సమస్య ఉత్పన్నమవుతుందని, అందులో భాగంగా ప్రత్యామ్నాయ రహదారుల అభివృద్ధి వేగంగా చేపట్టాలని ఇంజినీరింగ్, పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. రెడ్డిపాలెం రోడ్డు చాలా కీలకమని, రోడ్డు నిర్మాణ పనుల జాప్యంపై ఇంజినీరింగ్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పట్టణ ప్రణాళిక అధికారులు ఆర్డీపీ మేరకు విస్తరణ పనులకు మార్కింగ్ ఇచ్చి తదుపరి చర్యలు తీసుకోవాలన్నారు. హిమని నగర్, సరస్వతినగర్‌లో పలు అభివృద్ధి పనులను తనిఖీ చేసి, పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించని వాటికి బిల్లులు చెల్లింపు నిలిపి వేస్తామని స్పష్టం చేశారు. పర్యటనలో ఎస్ఈ నాగమల్లేశ్వరరావు, ఈఈ కోటేశ్వరరావు, డీఈఈ రమేష్ బాబు, ఏసీపీ మల్లికార్జున, ఆర్‌ఓ రవికిరణ్‌రెడ్డి, ఎస్ఎస్ ఆయుబ్ ఖాన్, టీపీఎస్‌లు, ఏఈలు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

నేటి నుంచి 14 లోపు పేర్లు నమోదు చేసుకోవాలి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు ఈ నెల 12 నుంచి 14వ తేదీలోపు నమస్తే పథకంలో భాగంగా గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని సెప్టిక్ ట్యాంక్, భూగర్భ డ్రైనేజి కార్మికులు తప్పనిసరిగా తమ పేర్లు నమోదు చేసుకోవాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో నమస్తే ప్రొఫైలింగ్ క్యాంపు ఏర్పాటు చేస్తున్నామని, వివరాలకు 95053 78036 (ఎస్ఎస్ టీం)ను సంప్రదించవచ్చన్నారు.

డాక్టర్ విజయకు పాల్ డడ్లీ వైట్ ఇంటర్నేషనల్ అవార్డు



పోస్టర్ ప్రజంటేషన్‌లో న్యూరాలజిస్ట్ డాక్టర్ విజయ

గుంటూరు మెడికల్, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): నోటిని, పళ్లను శుభ్రంగా ఉంచుకోవడం వల్ల పక్షవాతం, గుండె జబ్బులు(ఏట్రియల్ ఫిబ్రిలేషన్) సంభవించే ప్రమాదాన్ని తగ్గించవచ్చని ఇండియన్ స్ట్రోక్ అసోసియేషన్ (ఐఎస్ఏ) నేషనల్ ప్రెసిడెంట్ ఎలెక్ట్, గుంటూరుకు చెందిన ప్రముఖ న్యూరాలజిస్ట్ డాక్టర్ పీ విజయ తెలిపారు. అమెరికాలోని లాస్‌ఏంజెల్స్‌లో ఫిబ్రవరి 5 నుంచి 7 వరకు జరిగిన ఇంటర్నేషనల్ స్ట్రోక్ కాన్ఫరెన్స్‌లో ఆమె ప్రసంగించారు. భారతదేశంలో పక్షవాత సేవల పురోగతి, నాణ్యమైన చికిత్స ఉత్తమ పద్ధతులు, కొత్త విధానాలు అనే అంశంపై ఆమె ప్రసంగించారు. ఇండియన్ స్ట్రోక్ అసోసియేషన్, అమెరికన్ స్ట్రోక్ అసోసియేషన్ (ఏఎస్ఏ) సంయుక్తంగా నిర్వహించిన ఈ సింపోజియంలో, భారతదేశంలో ప్రామాణిక పక్షవాత సంరక్షణ విధానాలు, అక్రిడేషన్ ప్రక్రియలు, పక్షవాత రోగులకు ఎలా మెరుగైన ఫలితాలను సాధించగలవో ఆమె తన ప్రసంగంలో వివరించారు. డాక్టర్ విజయ, ఎక్యూట్ స్ట్రోక్ మేనేజ్‌మెంట్‌పై సమర్పించిన ఒరిజినల్ పరిశోధన పత్రానికి ఐఎస్‌సీ 2025 అత్యధిక స్థాయి ర్యాంకు గుర్తింపు పొంది ప్రతిష్ఠాత్మక పాల్ డడ్లీ వైట్ ఇంటర్నేషనల్ స్కాలర్ అవార్డును కైవశం చేసుకుంది. పక్షవాత రోగులు హాస్పిటల్‌కు రావడానికి ముందే కొన్ని ప్రత్యేకమైన బయో మార్కర్ రక్తపరీక్షల ద్వారా పక్షవాతాన్ని నిర్ధారించే ప్రత్యేక ప్రక్రియ అందుబాట్లోకి వచ్చినట్లు డాక్టర్ విజయ తెలిపారు. అంబులెన్స్‌లోనే సీటీ స్కాన్, ఎంఆర్ఐ స్కాన్ చేయడం ద్వారా రోగులను ఆస్పత్రికి తరలించే లోపే క్లాట్ బస్టింగ్ మందులను ఇవ్వగలిగే విధానాలను వివరించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) సహాయంతో పక్షవాతాన్ని అతి తక్కువ సమయంలో నిర్ధారణ చేసి, నిర్దుష్టమైన చికిత్స అందించే అవకాశాలు విస్తరిస్తున్నట్లు తెలిపారు. స్త్రీలలో హార్మోన్ మార్పుల ప్రభావంతో వచ్చే ప్రత్యేకమైన పక్షవాతం గురించి, పిల్లల్లో వచ్చే పక్షవాతానికి గల కారణాలను సదస్సులో విశ్లేషించినట్లు ఆమె వెల్లడించారు.

గుంటూరు కమిషనర్‌పై విచారణ జరపాలి

● సీడీఎంఏ సంపత్ కుమార్‌కు ఫిర్యాదు చేసిన మేయర్లు

గుంటూరు కార్పొరేషన్, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): విజయవాడలో బుడమేరు వరద బాధితులకు సహాయం పేరుతో గుంటూరు నగర కమిషనర్ రూ.9.23 కోట్లు పక్కదారి మళ్ళించారని దీనిపై సమగ్ర విచారణ జరపాలని గుంటూరు మేయర్ కావటి మనోహర్ నాయుడు, విజయవాడ మేయర్ రాయన భాగ్యలక్ష్మి, కడప మేయర్ కే సురేష్ బాబు సీడీఎంఏను కోరారు. కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ పి.సంపత్ కుమార్‌ను మంగళవారం మంగళగిరిలోని ఆయన కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ బుడ మేరు వరదలకు చేసిన ఖర్చు వివరాలు తెలపాలని కౌన్సిల్ సమావేశంలో సభ్యులు ప్రశ్న వేయగా.. ఎక్కడ దానికి సమాధానం చెప్పాల్సి వస్తుందో అని కౌన్సిల్ సమావే శాన్ని తప్పుదోవ పట్టించి కౌన్సిల్ జరగకుండా కమిషనర్ చేశారని ఆరోపించారు. కమిషనర్ చేసిన అవినీతిపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కూడా ఫిర్యాదు చేశామన్నారు. దీనిపై విచారణ చేసి ప్రజల సొమ్మును తిరిగి కార్పొరేషన్‌కు జమ చేయాలని వారు కోరారు.

తైక్వాండోలో సీతారామయ్య హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ

గుంటూరు కార్పొరేషన్, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ స్టేట్ తైక్వాండో అసోసియేషన్ వారు ఏడవ జాతీయస్థాయి తైక్వాండో ఛాంపియన్‌షిప్ 2024-25 పోటీలను గత నెల 28, 29, 30వ తేదీల్లో హైదరాబాద్ యూసఫ్‌గూడాలోని కోట్ల విజయభాస్కర్ రెడ్డి ఇండోర్‌స్టేడియంలో నిర్వహించగా ఈ పోటీలలో శ్రీ పాటిబండ్ల సీతారామయ్య విద్యార్థినులు తమ సత్తా చాటారని పాఠశాల సెక్రెటరీ, కరస్పాండెంట్ పాటిబండ్ల విష్ణువర్ధన్ తెలిపారు. పోటీలలో విజేతలైన 9వ తరగతి చదువుతున్న బి.హర్షవర్ధనిరెడ్డి అండర్ -14 క్యాడెట్ (ఓవర్ 59 కేజీల వెయిట్ విభాగంలో), ఆరవ తరగతి చదువుతున్న బి.రమ్యశ్రీ అండర్ -12 క్యాడేట్ (37కేజీల వెయిట్ విభాగంలో) తృతీయ స్థానంలో నిలిచి కాంస్య పతకాలను కైవసం చేసుకున్న వీరిని మంగళవారం పాఠశాల ఆవరణలో ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాల పాలకవర్గ సభ్యులు గింజుపల్లి వరప్రసాదరావు, అకడమిక్ డైరెక్టర్ లేళ్ళ కృష్ణవేణి, ప్రిన్సిపల్ జంపని పద్మజ, ప్రైమరీ ప్రిన్సిపల్ కర్లపూడి పార్వతిదేవి, కో ఆర్డినేటర్స్ దుర్గాశ్యామ్, శ్రీదేవి పాల్గొన్నారు.

లక్ష్మీ తిరుపతమ్మ కల్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాధవి



తిరుపతమ్మ ఆలయంలో ఎమ్మెల్యే గళ్లా మాధవి

గుంటూరు, ఫిబ్రవరి 11(ఆంధ్రజ్యోతి): పశ్చిమ నియోజకవర్గంలోని మిర్చి యార్డు వద్ద, కొరిటెపాడు వాకింగ్ ట్రాక్ వద్ద ఉన్న శ్రీ గోపయ్య సమేత లక్ష్మీ తిరుపతమ్మ కళ్యాణ మహోత్సవాల్లో ఎమ్మె ల్యే గళ్లా మాధవి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు ఆమెకు ఘనంగా స్వాగతం పలకగా, అర్చకులు వేద మంత్రాలతో ఆశీర్వదించారు. ఎమ్మెల్యే మాధవి మా ట్లాడుతూ తిరుపతమ్మ కల్యాణ మహోత్సవంలో పాల్గొనటం అదృష్టంగా భావిస్తు న్నానని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గాలం వెంకటేశ్వర్లు, కదిరి సంజయ్, కన్నసాని బాజి, రాజా, యర్రాకుల శ్రీనివాస్, పవన్ వెంకీ, చెంబేటి మణికుమారి పాల్గొన్నారు

రెడ్డిపాలెంలో...

గుంటూరు, ఫిబ్రవరి 11(ఆంధ్రజ్యోతి): శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ స్పిరిచ్చువల్, సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో రెడ్డిపాలెంలో శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వామి 13వ వార్షిక కల్యాణ బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా మంగళవారం వేద పారాయణం, పూర్వక విశేష కుంభాషేకాలు నిర్వహించారు. రాత్రి 8 గంటలకు అంగరంగ వైభవంగా స్వామికి కల్యాణ మహోత్సవం జరిగింది. అలానే బుధవారం ఉదయం దంపతులతో సామూహిక కల్యాణ మహోత్సవాలు, మధ్యాహ్నం అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు చెప్పారు.

బీజేపీ బలోపేతానికి దీనదయాళ్ ఉపాధ్యాయ చేసిన కృషి ఎనలేనిది

గుంటూరు(తూర్పు), ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి) : బీజేపీ బలోపేతానికి పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ చేసిన కృషి ఎనలేనిదని బీజేపీ రాష్ట్ర జాతీయ కౌన్సిల్ సభ్యుడు జూపూడి రంగరాజు అన్నారు. స్థానిక లాలుపురం రోడ్డులోని బీజేపీ జిల్లా కార్యాలయంలో మంగళవారం పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ బలిదాన్ దివాస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యడ్లపాటి స్వరూపరాణి, చరక కుమార్ గౌడ్, వైవీ సుబ్బారావు, కంతేటి బ్రహ్మయ్య, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

కుంభమేళాకు ఆర్టీసీ ప్రత్యేక బస్సు ప్రారంభం

గుంటూరు, ఫిబ్రవరి 11(ఆంధ్రజ్యోతి): ఉత్తరప్రదేశ్‌లో జరుగుతోన్న కుంభమేళాకు గుం టూరు 2 డిపోనకు చెందిన ఆర్టీసీ ప్రత్యేక సర్వీసును మంగళవారం జిల్లా ప్రజా రవాణాధికారి ఎం.రవికాంత్, డిపో మేనేజర్ అబ్దుల్‌సలాంలు లాంఛనంగా ప్రారంభించారు. ముందుగా ఎన్‌టీఆర్ బస్టాండ్‌లో పూజలు చేసిన అనంతరం బస్సును ప్రారంభించారు. ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న కుంభమేళాకు ఈనెల 11న తొలి సర్వీసు ఏర్పాటు చేశారు. దీనికి ప్రజల నుంచి అనూహ్య స్పందన వచ్చింది. దీంతో మరో అదనపు సర్వీసు ఈనెల 15న కూడా అధికారులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎంఈ సత్యనారాయణ, అసిస్టెంట్ మేనేజర్ జీ సాంబశివ, ఇతర అసోసియేషన్ నాయకులు ఉన్నారు. అలానే ఈనెల 15న బయల్దేరే సర్వీసునకు టిక్కెట్‌ల కోసం 7382897459 సంప్రదించాలని కోరారు.

వైభవంగా సత్యదేవుని కల్యాణం

గుంటూరు(తూర్పు), ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): స్థానిక పట్టాభిపురం, శ్రీ రమా సత్యనారాయణ స్వామి 48వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం ఉదయం నిత్య హోమం, బలిహరణ, దీక్షా దంపతులతో శ్రీ లక్ష్మీ సహస్రనామ కుంకుమార్చన తదితర కార్యక్రమాలను వేద పండితులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సాయంత్రం వేళలో ఎదురుకోల ఉత్సవంలో భక్తులు భక్తి ప్రపత్తులతో పాల్గొన్నారు. అనంతరం వేడుకగా శ్రీ రమా సత్యనారాయణ స్వామి కల్యాణం అత్యంత రమణీయంగా నిర్వహించారు. అన్నవరం సత్యదేవుని దేవస్థానం నుంచి విచ్చేసిన వేద పండితులు స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. కార్యక్రమాలను ఆలయ చైర్మన్ చావలి గణపతి, అన్నవరం వీర వెంకట సత్యనారాయణ, దేవాలయ మాజీ డైరెక్టర్ రావిపాటి సత్యనారాయణ తదితరులు పర్యవేక్షించారు.

జనసేన ఉన్నంతకాలం వైసీపీ అధికారంలోకి రాదు : హరి

గుంటూరు, ఫిబ్రవరి 11(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర రాజకీయాల్లో జనసేన పార్టీ ఉన్నంత కాలం వైసీపీ అధికారంలోకి రాదని జనసేన జిల్లా అధికార ప్రతినిధి ఆళ్ళ హరి స్పష్టం చేశారు. జనసేన పార్టీ కార్యాలయంలో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజారాజ్యం పార్టీ జనసేన పార్టీగా రూపాంతరం చెందిందని చిరంజీవి చేసిన వ్యాఖ్యలపై వ్యంగ్యంగా మాట్లాడిన మాజీ మంత్రి అంబటి రాంబాబుపై ఆళ్ళ హరి మండిపడ్డాడు. జనసేనపై ఎవరు మాట్లాడినా సహించేదిలేదన్నారు. ఊసరివెల్లి ముదిరి అంబటి అయిందంటూ ఎద్దేవా చేశాడు.

ఘంటసాల అమర గాయకుడు

గుంటూరు(తూర్పు), ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి) : ఘంటసాల అమర గాయకుడని, నేటితరం గాయకులు ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని కళా సాంస్కృతిక సేవా కార్యకర్తలు అన్నారు. పద్మశ్రీ ఘంటసాల 51వ వర్ధంతి సందర్భంగా స్థానిక నాజ్ సెంటర్ వద్ద ఉన్న ఆయన కాంస్య విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో కే.బాబురావు, ధర్మసింగ్, హనుమాన్ సింగ్, సత్యనారాయణ, శ్రీధర్, మోహన్, కోటేశ్వరరావు, సత్తార్ తదితరులు పాల్గొన్నారు.

● కోట్లాది మంది తెలుగువారి గుండెల్లో సుస్థిరస్థానం సంపాదించుకున్న ఘంటసాల తెలుగువారికే గర్వకారణమని రంగస్థల నటుడు, గాయకుడు పి.ఘనశ్యామాచార్యులు తెలిపారు. అరండల్‌పేటలోని అవగాహన సంస్థ కార్యాలయంలో మంగళవారం ఘంటసాల వర్ధంతి కార్యక్రమం జరిగింది. సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి, యార్లగడ్డ లక్ష్మీ, సాయిబాబు, రజనీ, జమదగ్ని, భాగ్యలక్ష్మి తదితరులున్నారు.

స్వర్ణాంధ్ర నగర్లో ద్విచక్ర వాహనం దగ్ధం

గుంటూరు, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి) : స్థానిక నల్లపాడు పోలీస్‌స్టేషన్ పరిధిలోని స్వర్ణాంధ్రనగర్ ఐదో లైన్లో ఈనెల 6న అర్ధరాత్రి ద్విచక్ర వాహనం దగ్ధమైంది. సుమంత్ ఈనెల 6న తన ఇంటి ముందు గ్లామర్ ద్విచక్రవాహనాన్ని పార్కింగ్ చేసుకున్నాడు. అర్ధరాత్రి సమయంలో ద్విచక్ర వాహనం కాలిపోతుండగా గమనించిన స్థానికులు చెప్పడంతో బయటకు వచ్చిన సుమంత్ మంటలు ఆర్పేందుకు ప్రయత్నించాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు నల్లపాడు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నల్లపాడులో తాళం వేసిన ఇంట్లో చోరీ

స్థానిక నల్లపాడు పోలీస్‌స్టేషన్ పరిధిలోని నల్లపాడులో తాళం వేసిన ఇంట్లో చోరీ జరిగింది. నల్లపాడుకు చెందిన ఎడవల్లి శివకుమారి కుటుంబం ఈనెల 8న ఇంటికి తాళం వేసి ఊరు వెళ్లారు తిరిగి పదిన రాత్రి ఇంటికి వచ్చి తర్వాత మెయిన్ డోర్‌తో పాటు బీరువా కూడా పగలగొట్టి ఉండడం గమనించారు. బీరువాలో పరిశీలించగా రెండు సవర్ల బంగారు ఆభరణాలను దొంగలు చోరీకి పాల్పడ్డారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు నల్లపాడు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నేడు నగరానికి సీఎం చంద్రబాబు రాక

● బందోబస్తు విధుల్లో అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ ఆదేశాలు

గుంటూరు, ఫిబ్రవరి 11(ఆంధ్రజ్యోతి): సీఎం చంద్రబాబు బుధవారం గుంటూరు నగ రానికి వస్తున్న నేపథ్యంలో సిబ్బంది బందోబస్తు విధుల నిర్వహణలో అప్రమత్తంగా వ్యవహరించాలని ఎస్పీ సతీష్‌కుమార్ ఆదేశించారు. కాకాని రోడ్డులో మంగళదాస్‌నగర్ వద్ద నూతనంగా నిర్మించిన 'కిమ్స్ శిఖర ఆస్పత్రి' ప్రారంభోత్సవ కార్యక్రమానికి సీఎం రానున్నారు. ముఖ్యమంత్రి హాజరుకానున్న ఆస్పత్రి ప్రాంగణం, అలాగే గ్రీన్ లీఫ్ టుబాకో కంపెనీలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్ద బందోబస్తు ఏర్పాట్లను ఎస్పీ పరిశీలించారు. ఈ మేరకు బందోబస్తుకు హాజరైన పోలీస్ అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఎస్పీ మాట్లాడుతూ బందోబస్తుకు హాజరయ్యే సిబ్బంది తప్పనిసరిగా వీవీఐపీ రాక సమయం కంటే మూడు గంటల ముందు తమకు కేటాయించిన ప్రదేశానికి చేరుకోవాలన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీలు రమణమూర్తి, ఏటీవీ రవిబాబు, కె.సుప్రజ, హనుమంతు, ఎస్బీ డీఎస్పీ సీతారామయ్య, ఇంటిలిజెన్స్, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆలపాటిని గెలిపించి మండలి గౌరవాన్ని పెంచుదాం : ఎమ్మెల్యే నసీర్

గుంటూరు, ఫిబ్రవరి 11(ఆంధ్రజ్యోతి): నవ్యాంధ్రను అభివృద్ధి పథాన తీసుకెళుతున్న కూటమి ప్రభుత్వం బలపరిచిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించుకోవడం ద్వారా, రాష్ట్ర పురోభివృద్ధికి సహకరించిన వారవుతామని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం గుంటూరులోని శ్రీ చైతన్య కాలేజీలో టీచర్లతో ఎమ్మెల్యే నసీర్ సమావేశమయ్యారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకునే ప్రతి ఒక్కరూ విజనరీ చంద్రబాబు నాయుడు ఆలోచనలకు మద్దతు పలకాలని, ఆలపాటి వంటి ఘనాపాటికి అండగా నిలవాలని కోరారు. గత ప్రభుత్వం డీఎస్సీ పేరిట నిరుద్యోగులకు మొండిచేయి చూపిందని, సీఎం చంద్రబాబు మెగా డీఎస్సీ విడుదల చేసి నిరుద్యోగులకు న్యాయం చేశారని అన్నారు. కార్యక్రమంలో శ్రీ చైతన్య కళాశాల ఏజీఎం దుర్గాప్రసాద్, నియోజకవర్గ పరిశీలకులు గంజాం రాఘవేంద్ర, డిప్యూటీ మేయర్ సజీల, కార్పొరేటర్ పోతురాజు సమత, హఫీజ్, కొనకళ్ళ సత్యం, ఉసిల్ల సాయి, భద్రి తదితరులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నసీర్

పెద్దల మాటను ఆచరిద్దాం

పెద్దలను స్మరించుకోవడం వారికి మనం ఇచ్చే గౌరవానికి ప్రతీక అని ఎమ్మెల్యే నసీర్ అన్నారు. ఈనెల 13న జరగబోయే ముస్లింల పెద్దల పండుగ షబె బరాత్ సందర్భంగా ఆయన ఆనందపేట, మణిపురం వంతెన వద్ద ఉన్న శ్మశాన వాటికల్లో జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు.

రాజాను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలి

● జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోనబోయిన పిలుపు



సమావేశంలో ప్రసంగిస్తున్న పార్టీ సీనియర్ నేత బోనబోయిన శ్రీనివాసయాదవ్

గుంటూరు, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎన్‌డీఏ కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ని భారీ మెజార్టీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత జనసేన, బీజేపీ, టీడీపీ క్యాడర్లపై ఉందని జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోనబోయిన శ్రీనివాసయాదవ్ అన్నారు. మంగళవారం రాత్రి స్థానిక లాడ్జి సెంటర్‌లోని జనసేన జిల్లా కార్యాలయంలో పార్టీ డివిజన్ ప్రెసిడెంట్లతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పార్టీ జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు. బోనబోయిన మాట్లాడుతూ పోలింగ్ తేదీ సమీపిస్తున్న దృష్ట్యా వార్డు ప్రెసిడెంట్లు తమ పరిధిలో ఓటర్ల వివరాలను తెప్పించుకొని ప్రతి ఓటరు వద్దకు వెళ్లి కలవాలన్నారు. నిరుద్యోగ భృతి, ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల, మెగా డీఎస్సీ ప్రకటన తదితర హామీల గురించి తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కటకంశెట్టి విజయలక్ష్మి, సంకూరి శ్రీనివాసరావు, సాయి పాల్గొన్నారు.

ఆలపాటిని గెలిపించుకుందాం : సజ్జా హేమలత



మహిళా నేతలతో సజ్జా హేమలత, ఆలపాటి మాధవి

గుంటూరు, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి) : ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గంలో కూటమి తరఫున పోటీ చేస్తున్న మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను గెలిపించుకునేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాష్ట్ర చేనేత కార్పొరేషన్ చైర్‌పర్సన్ సజ్జా హేమలత పిలుపునిచ్చారు. గుంటూరు లక్ష్మీపురంలోని ఆలపాటి కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమానికి ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా హేమలత మాట్లాడు తూ ఎమ్మెల్సీ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవాలని, అందరూ శక్తివంచన లేకుండా కృషి చేసి ఆలపాటిని అఖండ మెజారిటీతో గెలిపించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా హేమలతను ఆలపాటి సతీమణి మాధవి సన్మానించారు. కార్యక్రమంలో పలువురు కూటమి మహిళా నేతలు పాల్గొన్నారు.

గుండె జబ్బుల విభాగంలో అరుదైన వైద్య చికిత్స



రోగులతో కార్డియాలజీ వైద్య బృందం

గుంటూరు మెడికల్, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): గుంటూరు ప్రభుత్వ సమగ్రాస్పత్రి కార్డియాలజీ వైద్య విభాగంలో ఇద్దరు మహిళా రోగులకు అరుదైన చికిత్సతో వారి ప్రాణాలు కాపాడారు. కార్డియాలజీ విభాగాధిపతి డాక్టర్ నతాని శ్రీకాంత్ తెలిపిన వివరాల ప్రకారం...కుమారి, ప్రభావతి అనే ఇద్దరు మహిళా రోగుల్లో గుండె రక్తనాళాల్లో క్యాల్షియం ఏర్పడి నాళాలు మూసుకుపోవడంతో చికిత్స కోసం జీజీహెచ్‌కు వచ్చారన్నారు. సమస్యను గుర్తించిన తర్వాత.. ఇంట్రా వ్యాస్క్యులర్ అల్ట్రాసౌండ్ పద్ధతి ఉపయోగించి రక్తనాళాల్లో క్యాల్షియం గడ్డలను ముక్కలు చేసినట్లు ఆయన తెలిపారు. రక్తనాళాలను శుభ్రం చేసి రక్తప్రసరణ జరిగేలా చేయడం వల్ల రోగులు ఇద్దరూ కోలుకున్నట్లు చెప్పారు. ఈ తరహా వైద్యచికిత్స అందించడం జీజీహెచ్‌లో ఇదే మొదటిసారని డాక్టర్ శ్రీకాంత్ తెలిపారు. బయట ప్రైవేటు వైద్యశాలల్లో రూ.3.50 లక్షల విలువైన ఈ వైద్యసేవలను గుంటూరు జీజీహెచ్‌లో ఎన్టీఆర్ వైద్య సేవ పథకం కింద ఉచితంగా చేసినట్లు డాక్టర్ శ్రీకాంత్ తెలిపారు. అరుదైన చికిత్సతో రోగుల ప్రాణాలు కాపాడిన కార్డియాలజిస్టులు డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ రాజేంద్ర, డాక్టర్ బుచ్చిబాబు, డాక్టర్ శివశంక ర్‌ను ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్ఎస్‌వి రమణ అభినందించారు.

ఎత్తిపోతలపై.. నిర్లక్ష్యం



నాగులేటి పైతీరాన నిర్మించిన ఎత్తిపోతల పథకం మోటార్ల గది


ఎత్తిపోతల పథకానికి నీరందించేందుకు నాగులేటిలో నిర్మించిన బావి

ఆ గ్రామానికి చెంతనే కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతోంది.. గ్రామంలో ఎత్తిపోతల పథకమూ ఉంది.. అయితే పైపులైన్ల మరమ్మతులతో గ్రామానికి తాగు, సాగు నీరు అందకుండా పోతోంది.. సుమారు రూ. 3.85 కోట్లతో నిర్మించిన పథకం ఏళ్ల తరబడి వినియోగానికి నోచుకోక మూలనపడింది.. గుత్తేదారు అలసత్వం, అధికారుల పర్యవేక్షణ లోపం, పాలకుల నిర్లక్ష్యంతో ఈ పథకం అభాసుపాలవుతోంది.. ప్రభుత్వాలు మారిన ప్రతిసారి రాజకీయ నేతల వాగ్దానాలతో రైతుల్లో ఆశలు చిగురిస్తున్నాయే తప్ప నేతల హామీలు మాత్రం నెరవేరడం లేదు.

- రూ. 3.85 కోట్లతో నిర్మాణం
- లీకుల రిపేరుతో వినియోగంలోకి
- నిరుపయోగంగా మోటార్లు
- ప్రశ్నార్థకంగా 1255 ఎకరాలకు సాగునీరు

కారంపూడి, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): కారంపూడి మండలం పేటసన్నిగండ్ల గ్రామంలో విచిత్రమైన పరిస్థితి నెలకొంది. సాధారణంగా గ్రామ రైతులు నీటి బోరుల కింద పంటలు సాగు చేస్తారు. వరి, మిర్చిని ఇక్కడి రైతులు ప్రధానంగా సాగు చేస్తుంటారు. ఉదాహరణకు అక్కడ ఒక పొలంలో సుమారు 500 అడుగుల లోతులో బోరు వేస్తే నీరు పడింది అనుకోండి. పక్క పొలం రైతు 600 అడుగులు బోరు వేస్తే 500 అడుగులు వేసిన బోరు ఎండిపోతోంది. అదే ఇంకో రైతు 700 అడుగులు బోరు వేస్తే, ఇంతకు ముందు వేసిన బోర్లు ఎండిపోతాయి. ఇలా సాగునీటి కోసం రైతులు పెచ్చు అడుగుల మేర డ్రిల్లింగ్ చేస్తుండడంతో ముందుగా బోరు ఏర్పాటు చేసుకున్న పొలాలకు నీరు రాకుండా పోతోంది. దీంతో రైతులకు పంట సాగు ప్రశ్నార్థకంగా మారింది.

సుమారు రూ. 3.85 కోట్లతో..

రైతుల పరిస్థితి ఇలా ఉండడంతో 2007లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఎత్తిపోతల పథకాన్ని మంజూరు చేసింది. ఇందుకు కోసం సుమారు రూ. 3.85 కోట్ల నిధులు కూడా మంజూరు చేసింది. అప్పటి మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి లక్ష్మారెడ్డి ఈ పథకానికి శంకుస్థాపన చేశారు. గుత్తేదారు నాగులేటి పైభాగాన పథకం పనులకు శ్రీకారం చుట్టారు. ఇందుకోసం నాగులేటి పైభాగాన మోటార్ల గది, బావి ఏర్పాటు చేశారు. బావిలో నుంచి పైపులైన్లు ఏర్పాటు చేసి వాటి ద్వారా పొలాలకు నీరందేలా ఏర్పాటు చేశారు. 2007 నుంచి సాగిన ఈ పనులు 2011కు పూర్తయ్యాయి. పథకం పూర్తికాగానే సాగునీటిని విడుదల చేశారు. ఈ పథకం బాధ్యతను ప్రభుత్వం చిన్న తరహా నీటి పారుదల శాఖకు అప్పగించింది. ఈ పథకం కింద 1255 ఎకరాల దాకా సాగు కానుంది. అయితే ఒక్క ఏడాదిపాటు కూడా ఈ పథకం సత్ఫలితాలు ఇవ్వలేదు.


ముళ్ల పొదల్లో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు

టీడీపీ ప్రభుత్వ హయాంలో..

అయితే పథకం పూర్తయిన ఏడాదిలోపే పైపులైన్లు లీకేజీలకు గురయ్యాయి. దీంతో చివరి భూములకు చుక్క నీరు కూడా అందే పరిస్థితి లేకపోయింది. క్రమేణా లీకేజీలు ఎక్కువవడంతో పరిస్థితి మొదటకు వచ్చింది. కాగా 2014లో టీడీపీ అధికారం చేపట్టడంతో రైతులు తమ దయనీయ స్థితిని పాలకుల దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వం స్పందించి పైపులైన్ల లీకేజీల మరమ్మతులకు రూ. 4.85 లక్షలు నిధులు మంజూరు చేసింది. అయితే గుత్తేదారు లీకేజీల మరమ్మతుల పనులు చేపట్టకుండా తప్పుకున్నాడు. దీనిపై రైతులు చిన్న తరహ నీటి పారుదల శాఖ అధికారులకు విన్నవించుకోగా మీరంతా సంఘంగా ఏర్పడి సమస్యను పరిష్కరించుకోవాలని ఉచిత సలహా ఇచ్చారు. అయితే సంఘం ఏర్పడింది లేదు.. సమస్య పరిష్కారమైందీ లేదు. అయితే అధికారులు మాత్రం ప్రతి ఏటా వచ్చి పథకం పూర్తి చేస్తామని కబుర్లు చెప్పి వెళ్లిపోతున్నారు. ఈ పథకం కాలక్రమేణా చిన్న తరహ నీరు పారుదల శాఖ నుంచి ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ పరిధిలోకి వెళ్లినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. పాలకులు సైతం ఈ పథకం వినియోగంలోకి తీసుకొస్తామని హామీలు ఇస్తున్నారే గానీ అమలుకు మాత్రం నోచుకోవడం లేదు. రైతులకు వెన్నుదన్నుగా నిలుస్తున్న కూటమి ప్రభుత్వం ఈ పథకాన్ని వినియోగంలోకి తీసుకొస్తుందని ఇక్కడ రైతాంగం కొండంత ఆశతో ఎదురుచూస్తున్నారు.


పదేళ్లుగా ఎదురుచూపు



గ్రామంలోని ఎత్తిపోతల పథకం వినియోగంలోకి వస్తుందని పదేళ్లుగా ఎదురుచూస్తున్నాం. కోట్ల రూపాయలతో నిర్మించిన పథకం యేడాదికే మూలనపడింది. ఈ పథకం కింద 1255 ఎకరాలు సాగవుతుంది. లీకేజీల మరమ్మతులకు నిధులు మంజూరైనప్పటికీ పనులు పూర్తి కాకపోవడం దురదృష్టకరం.

చావా వీరాంజనేయులు, రైతు, పేటసన్నిగండ్ల

నీరందించి పంటలకు ప్రాణం పోయాలి



ఈ ప్రాంతంలో వరి, మిర్చి అధికంగా సాగవుతుంది. సరైన సమయంలో వర్షం పడితే తప్ప పంట చేతికొచ్చే పరిస్థితి లేదు. గ్రామంలోనే ఎత్తిపోతల పథకం ఉన్నప్పటికీ సాగునీరు అందడం లేదు. పాలకులు, అధికారులు సమస్యను పరిష్కరించి పొలాలకు నీరందించి పంటలకు ప్రాణం పోయాలి.

గాడిపర్తి పూర్ణయ్య, రైతు, పేటసన్నిగండ్ల

నిధులు మంజూరు కాగానే పనులు ప్రారంభిస్తాం

ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఏఈ వెంకటయ్య

ఎత్తిపోతల పథకానికి సంబంధించి పైపులైను లీకేజీల సమస్య ఏర్పడింది. లీకేజీల మరమ్మతులకు గతంలో నిధులు మంజూరైనప్పటికీ పనులు పూర్తి కాలేదు. ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తే మరమ్మతు పనులు ప్రారంభిస్తాం.

బతుకు పోరాటం...


జానెడు పొట్ట నింపుకోవటం కోసం మురుగులో నిలబడి చెత్తలో ప్లాస్టిక్ బాటిళ్లను ఏరుకుంటున్న దృశ్యం -గుంటూరు, ఆంధ్రజ్యోతి

రసవత్తరంగా సౌత్‌జోన్ క్రికెట్ టోర్నీ

- ఉత్కంఠ పోరులో ఏపీ-తెలంగాణపై తమిళనాడు విజయం
- మరో మ్యాచ్‌లో కేరళపై కర్ణాటక గెలుపు


పోటీల్లో తలపడుతున్న ఏపీ-తెలంగాణ, తమిళనాడు జట్లు

మంగళగిరి సిటీ, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): విజయవాడలోని ప్రిన్సిపల్ ఎకౌంటెంట్ జనరల్ కార్యాలయం నేతృత్వంలో ఇండియన్ ఆడిట్స్, ఎకౌంట్స్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో మంగళగిరి అంతర్జాతీయ క్రికెట్ మైదానంలో జరుగుతున్న ఐఏ అండ్ ఏడీ సౌత్‌జోన్ క్రికెట్ టోర్నమెంటు రసవత్తరంగా సాగుతుంది. టోర్నీలో భాగంగా రెండో రోజు జరిగిన రెండు మ్యాచ్‌లు ఉత్కంఠ భరితంగా సాగాయి. ఏపీ-తెలంగాణ రాష్ట్రాల జట్టు, తమిళనాడు మధ్య జరిగిన మ్యాచ్‌లో తమిళనాడు టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. ఏపీ-తెలంగాణ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 154 పరుగులు చేసింది. యశ్ కొఠారి 57 బంతుల్లో 77, తరుణ్ 27 పరుగులు చేయగా, తమిళనాడు బౌలర్లు అశ్విన్ బాలాజీ, రవితేజ డీబీ చెరో రెండు వికెట్లు పడగొట్టారు. అశ్వత్ శ్రీధర్ 3 ఓవర్లలో కేవలం 6 పరుగులు మాత్రమే ఇచ్చి స్కోరును కట్టడి చేశాడు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన తమిళనాడు జట్టు 18 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 128 పరుగులు చేసింది. ఆఖరి రెండు ఓవర్లలో 27 పరుగులు చేయవలసి వుండగా, 19 ఓవర్‌లో కేవలం 4 పరుగులు మాత్రమే వచ్చాయి. దీంతో చివరి ఆరు బంతుల్లో 23 పరుగులు చేయాల్సి వుండగా, ఏపీ-తెలంగాణ జట్టు గెలుపు ఖాయమని అంతా భావించారు. అయితే, తమిళనాడు బ్యాటర్ ఫ్రాన్సిస్ రోకిన్స్ వరుసగా రెండు సిక్సర్లు బాది, మూడో బంతికి అవుటయ్యాడు. 3 బంతుల్లో 11 పరుగులు చేయాల్సి వుండగా, బ్యాటింగ్‌కు దిగిన విఘ్నేష్ ఒక్క పరుగు తీసి వేదాంత్ భరద్వాజ్‌కు స్ట్రైకింగ్ ఇచ్చాడు. భరద్వాజ్ చివరి రెండు బంతులను వరుసగా ఫోరు, సిక్సు బాదడంతో ఉత్కంఠ పోరులో తమిళనాడు విజేతగా నిలిచింది.

కర్ణాటక, కేరళ జట్ల మధ్య జరిగిన మరో మ్యాచ్‌లో కర్ణాటక టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకుంది. కేరళ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 127 పరుగులు చేసింది. కేరళ బ్యాటర్లు సచిన్ 29, శ్యాంసన్ 24 పరుగులు చేయగా, కర్ణాటక బౌలర్లు దర్శన్ 3, అర్జున్ గౌడ 2 వికెట్లు పడగొట్టారు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన కర్ణాటక జట్టు కేవలం 2 వికెట్లు మాత్రమే కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. 8 వికెట్ల తేడాతో ఘనవిజయం నమోదు చేసింది. కర్ణాటక బ్యాటర్లు అభిరాత్ రెడ్డి 37 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్సర్లతో 50 పరుగులు, అర్జున్ హోయసాలా 25 బంతుల్లో 41 పరుగులు చేశారు. కేరళ బౌలర్లు మణికృష్ణన్, మిథులు చెరో వికెట్ పడగొట్టారు. రెండు మ్యాచ్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను సీనియర్ డిప్యూటీ ఎకౌంటెంట్ జనరల్స్ భాస్కర్ కల్లూరు, కిశోర్‌రెడ్డి, ఆర్.శ్యామ్, రాకేష్ నాయక్, ఎన్.నిఖిలలు అభినందించారు. కాగా, బుధవారం ఉదయం కేరళ, తమిళనాడు, మధ్యాహ్నం ఏపీ-తెలంగాణ, కర్ణాటక జట్ల మధ్య మ్యాచ్‌లు జరగనున్నాయి.

పీజీఆర్ఎస్‌లో మెరుగుపడిన గుంటూరు జిల్లా పనితీరు

గుంటూరు, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసెల్ సిస్టమ్(పీజీఆర్ఎస్)లో గుంటూరు జిల్లా పనితీరు మెరుగుపడింది. మంగళవారం వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయంలో సెక్రెటరీలతో సీఎం, మంత్రులు నిర్వహించిన సమీక్ష అనంతరం స్కోర్లను విడుదల చేశారు. ఇతర జిల్లాలతో పోల్చితే ప్రతి సోమవారం వచ్చే గ్రీవెన్స్‌లను చాలావరకు అధికారులు తగ్గించగలిగారు. వాటి పరిష్కారం విషయంలో 20 మార్కులకు 19.91 స్కోరుని జిల్లా సాధించింది. అలానే గ్రీవెన్స్‌ల పరిష్కారం నాణ్యతతో స్కోర్ కాస్త తగ్గింది. 13.35గా ప్రభుత్వం ప్రకటించింది. వీఐపీ క్లోజర్ రేట్ స్కోరు 20కి 20గా ఉన్నది. అయితే వీఐపీ క్వాలిటీ స్కోరు మాత్రం 9.93గా ఉన్నది. కాగా చాలా పిటీషన్లను వీఆర్‌వోలకు పంపుతున్నారు. వీఆర్‌వోలు పంపే రిపోర్టు ఆధారంగా అధికారులు వాటిని అప్‌లోడింగ్ చేసేస్తున్నారు. ఎవరూ కూడా నేరుగా వెళ్లి పిటీషన్లను కలవడం లేదు. సుపీరియర్ అధికారుల్లో కనీసం తహసీల్దార్ స్థాయి అధికారి కూడా వ్యక్తిగత ఎంక్వయిరీ నిర్వహించడం లేదని ప్రభుత్వం పేర్కొన్నది. ఆర్‌వోఆర్ కేసుల్లో ఆఫీసర్లు ఎండార్స్‌మెంట్‌లు అప్‌లోడింగ్ చేస్తూ పిటీషనర్‌కి ఆర్‌వోఆర్ కేసుని కాంపిటెంట్ అథారిటీ ఎదుట ఫైల్ చేయాలని సూచిస్తున్నారు. ప్రాథమిక ఎంక్వయరీ నిర్వహించడం లేదు. ఈ నేపథ్యంలో అధికారులు తప్పనిసరిగా ఎంక్వయిరీ నిర్వహించి సమగ్ర నివేదికని కాంపిటెంట్ అథారిటీకి పంపాలని ఆదేశించింది. కొన్ని కేసుల్లో పిటీషనర్ల పేర్లను వెబ్ ల్యాండ్‌లోనే మాయం చేస్తున్నారు. దాంతో పిటీషనర్ హైకోర్టులో కేసులు దాఖలు చేస్తున్నారు. ఈ విషయంలో అధికారులు చాలా మంది ఎలాంటి విచారణ చేయకుండానే హైకోర్టు ఆదేశానుసారం సమస్య పరిష్కరిస్తామనఇ చెబుతున్నారు. గతంలో నీటి వనరుల్లో అసైన్‌మెంట్ పట్టాలు జారీ చేశారు. అలానే వాటికి పట్టాదారు పాసుపుస్తకాలు ఇచ్చి వెబ్‌ల్యాండ్‌లో కూడా ఎక్కించారు. రీసర్వే సమయంలో భూవినియోగం ప్రొసీడింగ్స్ అందుబాటులో లేదని పేర్కొంటూ పేర్లు తొలగించారు. ప్రభుత్వ ఆస్తులు ఆక్రమణకు గురైన కేసుల్లో చట్ట ప్రకారం చర్యలు తీసుకొంటామంటున్నారే తప్పా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. వీటన్నింటిని సరి చేసుకోవాలని సూచించింది.

నేటి నుంచి మూడు రైళ్ల రద్దు

గుంటూరు, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): తెనాలి రైల్వేస్టేషన్‌లో కొత్త ప్లాట్‌ఫాం నిర్మాణం కారణంగా ఈ నెల 12వ తేదీ నుంచి మార్చి 13వ తేదీ వరకు 30 రోజుల పాటు మూడు రైళ్లను రద్దు చేస్తున్నామని డీఆర్ఎం ఎం రామకృష్ణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నంబరు. 67221 విజయవాడ - తెనాలి, 67231 తెనాలి - రేపల్లె, 67332 రేపల్లె - తెనాలి రైళ్లను రద్దు చేస్తున్నామన్నారు. నంబరు. 67224 రేపల్లె - తెనాలి రైలుని ఆయా తేదీల్లో 60 నిమిషాల పాటు రీషెడ్యూల్ చేయడం జరుగుతుందన్నారు.

అమరావతికి హడ్కో రుణం

- రూ.11 వేల కోట్లు మంజూరు
- ఇప్పటికే ప్రపంచబ్యాంకు, ఏడీబీల నుంచి రూ.15 వేల కోట్ల అప్పు
- త్వరలో కేఎఫ్‌డబ్ల్యూ నుంచి రూ.5 వేల కోట్లు

విజయవాడ, ఫిబ్రవరి 11(ఆంధ్రజ్యోతి): అమరావతి రాజధాని నిర్మాణ పనులను ముందుకు తీసుకెళ్లేందుకు హడ్కో రూ.11 వేల కోట్ల రుణాన్ని మంజూరు చేసింది. హడ్కో జాయింట్ జనరల్ మేనేజర్(జేజీఎం) ఎస్ఎం శ్రీనివాస్, జేజీఎం(ప్రాజెక్ట్) కె.విజయ కుమార్ మంగళవారం విజయవాడలోని సీఆర్‌డీఏ ప్రధాన కార్యాలయంలో సీఆర్‌డీఏ కమిషనర్ కన్నబాబును కలిసి రుణ మంజూరు పత్రాలను అందించారు. రుణపత్రాలను స్వీకరించినప్పటి నుంచి నాలుగు నెలల్లో లోన్ అగ్రిమెంట్ వ్యవహారాలను పూర్తి చేసుకోవాలని హడ్కో ప్రతినిధులు కమిషనర్‌కు చెప్పారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో విధ్వంసానికి గురైన అమరావతి రాజధాని అభివృద్ధిని తిరిగి పట్టాలు ఎక్కించేందుకు కూటమి ప్రభుత్వం అమరావతి 2.0కు శ్రీకారం చుట్టిన సంగతి తెలిసిందే. రాజధానిలో పునర్నిర్మాణ పనులకు రూ.48,012.67 కోట్ల వ్యయంతో ప్రభుత్వం పరిపాలనా అనుమతులు మంజూరు చేసింది. ఐఏఎస్, ఏపీఎన్‌జీవో, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ క్వార్టర్లు, ప్రిన్సిపల్ సెక్రటరీ బంగ్లాలు, జడ్జీల క్వార్టర్లు, గవర్నమెంట్ టైప్-1, 2 భవనాలు, ప్రధాన రోడ్ల పునర్నిర్మాణ పనులు, హ్యాపీనెస్ట్, సీఆర్‌డీఏ ప్రధాన కార్యాలయాల పునర్నిర్మాణాలు, ఎల్‌పీఎస్ జోన్లలో మౌలిక సదుపాయాల కల్పన పనులు, ట్రంక్ ఇన్‌ఫ్రా పనులు, అమరావతి వరద నియంత్రణ పనులు తదితర అనేక ముఖ్యమైన పనులకు టెండర్లు పిలిచేందుకు సీఆర్‌డీఏ, ఏడీసీ సిద్ధమయ్యాయి.ఈ క్రమంలో ప్రపంచబ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకు, హడ్కో, కేఎఫ్‌డబ్ల్యూ నుంచి రూ.31 వేల కోట్ల రుణాన్ని పొందేందుకు సీఆర్‌డీఏ ప్రయత్నాలు చేసింది. ఇప్పటికే ప్రపంచ బ్యాంకు, ఏడీబీల నుంచి రూ.15 వేల కోట్ల రుణం మంజూరైంది. ఆ పత్రాలు కూడా సీఆర్‌డీఏకు అందాయి. ఇదే సందర్భంలో హడ్కో నుంచి రూ.11 వేల కోట్ల రుణం, జర్మనీకి చెందిన డెవలప్‌మెంట్ బ్యాంక్ కేఎఫ్‌డబ్ల్యూ నుంచి రూ.5 వేల కోట్ల రుణం పొందేందుకు ప్రయత్నాలు చేపట్టారు. హడ్కో, కేఎఫ్‌డబ్ల్యూ కూడా రుణం ఇవ్వటానికి మౌఖికంగా అంగీకరించాయి.

ముగిసిన ఎడ్ల బలప్రదర్శన పోటీలు

సీనియర్స్ విభాగంలో వేటపాలెం ఎడ్లు ప్రథమ స్థానం

మాచవరం, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మోర్జంపాడులో శ్రీలక్ష్మీనరసింహస్వామి కల్యాణ మహోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న జాతీయ స్థాయి ఎడ్ల బల ప్రదర్శన పోటీలు మంగళవారంతో ముగిశాయి. సీనియర్స్ విభాగంలో జరిగిన పోటీల్లో బాపట్ల జిల్లా వేటపాలేనికి చెందిన అత్తోట శిరీషచౌదరి, శివకృష్ణచౌదరి ఎడ్లు ప్రథమ స్థానంలో నిలిచాయి. నంద్యాల జిల్లా పెదకొట్టాల గ్రామానికి చెందిన బోరెడ్డి కేశవరెడ్డి, తెలంగాణ రాష్ట్రం హుజూర్‌నగర్‌కు చెందిన సుంకు సురేందర్‌రెడ్డి కంబైన్డ్ జత రెండో స్థానంలో, నంద్యాల జిల్లా గుంపుమాందిన్నె గ్రామానికి చెందిన కుందూరు రామ్‌భూపాల్‌రెడ్డి ఎడ్లు మూడో స్థానంలో నిలిచాయి. పల్నాడు జిల్లా ఇనిమెట్ల గ్రామానికి చెందిన కటకం లక్ష్మణ్ కుమార్ కంబైన్డ్ జత ఐదో స్థానంలో నిలిచాయి. విజేతలకు బహుమతులతో పాటు షీల్డులు బహూకరించారు.

జూనియర్స్ విభాగంలో బాపట్ల ఎడ్లు ప్రథమ స్థానం

జూనియర్స్ విభాగంలో నిర్వహించిన పోటీల్లో బాపట్ల జిల్లా చుండూరు మండలం వేటపాలేనికి చెందిన అత్తోట శిరీషచౌదరి, శివకృష్ణచౌదరి ఎడ్లు ప్రథమ స్థానంలో నిలిచాయి. హైదరాబాద్‌కి చెందిన డీ రోహన్‌బాబు ఎడ్లు రెండు, మూడు స్థానాల్లో నిలిచాయి. పెదనందిపాడు మండలం నాగులపాడుకి చెందిన ఆలా మోహనరావు, పాటిబండ్ల శ్రీనివాసరావు కంబైన్డ్ జత నాల్గో స్థానంలో, లింగాయపాలేనికి యల్లం సాంబశివరావు ఎడ్లు ఐదో స్థానంలో, కృష్ణా జిల్లా చల్లపల్లి మండలం నాదెండ్లవారిపాలేనికి చెందిన కాకర్ల సురేష్‌బాబు ఎడ్లు ఆరో స్థానంలో, నరసరావుపేట మండలం పమిడిమర్రుకి చెందిన ఎర్రసాని సుబ్బయ్య ఎడ్లు ఏడో స్థానంలో నిలిచాయి. పోటీలకు న్యాయ నిర్ణేతలుగా కృష్ణా జిల్లా పెనుమత్స గ్రామానికి చెందిన సూరపనేని రాధాకృష్ణ, దుర్గికి దుగ్గి శ్రీనివాసరావు వ్యవహరించారు.


గెలుపొందిన యజమానులకు బహుమతి అందజేస్తున్న నిర్వాహకులు

మండలి బరిలో.. 30 మంది

(5వ పేజీ తరువాయి)

కనకం శ్రీనివాసరావు, యెంద్రెడ్డి శివారెడ్డి, గుడిశ రాంబాబు, బోట్ల శివసత్యన్నారాయణ, గుణుకుల వెంకటేశ్వర్లు, గౌతుకట్ల అంకమ్మరావు, డేగల సైదారాజు, కందుల వెంకటరావు, చుండూరు సత్యబాలసుందర రామశర్మ, లగడపాటి వేణుగోపాల్, జూపూడి శ్యాంప్రసాద్, మంత్రి బాలకృష్ణ, మేరిగ మోహనరావు, మురకొండ చంద్రశేఖర్, గంటా మమత, గుమ్మా శ్రీనివాసరావు, షేక్ ఉమర్‌బాషా, తిరువీధుల శారద, వై వినయ్‌కుమార్ తంబి, గంగోలు శామ్యూల్, షేక్ అహ్మద్, ఆరిగల శివరాంప్రసాద్, ఎం రామకోటయ్య, డీ విక్రం, వై శోభారాణి, దుక్కిపాటి రాధాకృష్ణమూర్తి, అన్నవరపు ఆనంద కిషోర్, పులుగు దీపక్ నామినేషన్లను ఆమోదించారు. ఓటర్ల జాబితాలో పేర్లు సరిపోకపోవడం తదితర కారణాలతో షేక్ కరిముల్లా, చిలక వెంకయ్య, లింగం జాన్‌బెన్నీ, పీఎస్‌వీఎన్ హరికిషన్, వరగాని ఏడుకొండలు, అంబల్ల రాజకుమార్, బసవ వంశీకృష్ణ, జాలాది అనీల్‌కుమార్, పప్పూరి వెంకటఅశోక్ నామినేషన్లను తిరస్కరించారు. ఎవరెవరి అభ్యర్థిత్వాలను ఆమోదించింది, తిరస్కరించింది, అందుకు కారణాలను పేర్కొంటూ ప్రొసీడింగ్స్‌ని ఆర్‌వో జారీ చేశారు.

రేపటి వరకు ఉపసంహరణ గడువు

కాగా నామినేషన్ల ఉపసంహరణకు గడవు సమయం ఈ నెల 13వ తేదీ మధ్యాహ్నం 3 గంటల వరకు ఉన్నది. ఆ తర్వాత తుది అభ్యర్థుల జాబితాని ఎన్నికల సంఘం నిబంధనల మేరకు రూపొందించి విడుదల చేస్తారు. ఆ వెంటనే బ్యాలెట్ పేపర్ ముద్రణ ప్రక్రియని చేపడతారు. నామినేషన్ల పరిశీలనలో జేసీ భార్గవతేజ, ఏఆర్‌వో షేక్ ఖాజావలి, డిప్యూటీ కలెక్టర్ లక్ష్మీకుమారి పాల్గొన్నారు.

ఓటర్లకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి


పట్టభద్రుల శాసనమండలి ఎన్నికలకు సంబంధించిన పోలింగ్ తేదీ సమీపిస్తున్నందున ఓటర్లకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఉమ్మడి గుంటూరు, కృష్ణా జిల్లాల అధికారులను ఆర్‌వో నాగలక్ష్మి ఆదేశించారు. ఎన్నికల ఏర్పాట్లపై పల్నాడు, బాపట్ల, ఎన్‌టీఆర్, కృష్ణ, ఏలూరు జిల్లాల కలెక్టర్లు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులతో మంగళవారం సాయంత్రం ఆమె గుంటూరు కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్‌వో మాట్లాడుతూ సాధారణ ఎన్నికలతో పోల్చితే ఎమ్మెల్సీ ఓటింగ్ భిన్నంగా ఉంటుందన్నారు. ఈ నేపథ్యంలో ఓటర్లకు తమ ఓటుని ఎలా వేయాలి అనే దానిపై అవగాహన కల్పించాలని సూచించారు. ఎన్నికల నిర్వహణపై పీవో, ఏపీవో, ఓపీఓలకు ఈ వారంలో శిక్షణ నిర్వహిస్తామన్నారు.

విచ్చలవిడి.. వినియోగం

(5వ పేజీ తరువాయి)

ఏ మాత్రం తేడా రాదని వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు. యూరియా, సూపర్ పాస్ఫేట్, ఎం.ఓ.పి, డీఏపీ, 20:20:0, 28:28:0, 14:35:14, 10:26:26 తదితర ఎరువులతో కలిపి పోషకాల సిఫార్సును బట్టి వేయాలి. అంతేగాక రైతులు కాంప్లెక్స్ ఎరువులను పై పాటుగా విత్తిన, నాటిన నెల తర్వాత కూడా వేస్తున్నారని అధికారులు తెలిపారు. దీనివల్ల కాంప్లెక్స్ ఎరువులోని భాస్వరం పంటకు ఏమాత్రం ఉపయోగపడకపోగా జింకు, ఇనుము ఇతర పోషకాలతో కలిసి నేలలో స్థిరీకరింపబడి వాటిని కూడా మొక్కలకు అందకుండా చేస్తుందంటున్నారు.

సూచనలు పాటించాలి



ఎరువులు ఎక్కువగా వాడటం వల్ల నష్టం తప్ప లాభం లేదు. ఈ విషయంలో రైతులు కచ్చితంగా వ్యవసాయ శాఖ సూచనలు, సలహాలు పాటిస్తే మేలు జరుగుతుంది. రబీలో వరి, మొక్కజొన్న, జొన్న, వేరుశనగ పంటలకు తగిన మోతాదులో మాత్రమే ఎరువులు వేయాలి. ఎరువుల వాడకం పెరిగిపోతే భూమి తన సహజగుణం కోల్పోతుంది. ఎరువుల వాడకం కచ్చితంగా తగ్గించాలి. -నున్న వెంకటేశ్వర్లు, వ్యవసాయ శాఖ జిల్లా అధికారి, గుంటూరు

కనకదుర్గమ్మకు విశేష పూజలు

మంగళగిరి, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): పాతమంగళగిరి దుర్గానగర్‌లో వేంచేసియున్న కనకదుర్గ అమ్మవారి ఆలయంలో మాఘ మాసం మంగళవారం సందర్భంగా విశేష పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణాన్ని దీపాలతో ప్రత్యేకంగా అలంకరించారు. 108 బిందెలతో అమ్మవారికి మంగళస్నానం చేయించారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పంటలు ఎండుతున్నాయి.. నీరివ్వండి

- నీటిని నిల్వ చేస్తోన్న పవర్‌ప్లాంట్ల నిర్వాహకులు
- 250 క్యూసెక్యులకు 100 క్యూసెక్యులే సరఫరా
- చివరి భూములకు అందని సాగునీరు
- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న రైతులు

తాడికొండ, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): సాగునీరు అందక పంటలు ఎండిపోతున్నా.. అవే జలాలను నిల్వచేసి పవర్ ఉత్పత్తిచేస్తూ పవర్ ప్లాంట్ నిర్వాహకులు జేబులు నింపుకుంటున్నారు.. అని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సాగర్ జలాలు పేరేచర్ల మీదగా బండారుపల్లి మేజర్‌కాల్వ నుంచి బండారుపల్లి, రావెల, పొన్నెకల్లు, గరికపాడు, నిడుముక్కల, మోతడక, బేజాత్‌పురం, ముక్కామల, పాములపాడు తదితర గ్రామాలకు వస్తాయి. అయితే సాగర్ నుంచి నీరు విడుదల చేసినా దిగువ పొలాలకు సరిపడా అందడం లేదు. సత్తెనపల్లి మండలం గార్లపాడు, ముప్పాళ్ల, ఫిరంగిపురం మండలం యర్రగొండపాలెం, బేతపూడి, గుండాలపాడు గ్రామాల్లో పవర్ ప్లాంట్లు నిర్వాహకులు విద్యుత్ తయారీకి వినియోగిస్తుంటారు. సాగర్ జలాలలను ఎక్కువ మొత్తంలో నిల్వ చేస్తుండటంతో సాగర్ జలాలు కిందకు సక్రమంగా రావడం లేదు. దీంతో చివరి భూములకు సాగునీరు అందక మిర్చి, మొక్కజొన్న పంటలు ఎండిపోతున్నాయి. బండారుపల్లి మేజర్ కాల్వ ద్వారా 250 క్యూసెక్యుల రావాల్సి ఉండగా 100 క్యూసెక్యుల మాత్రమే వస్తుంది. పేరచర్ల వద్ద ఉన్న నీటి మీటర్ రీడింగ్ 5 పాయింట్లకు 3.5 పాయింట్లు మాత్రమే ఉంటుంది. దీంతో చివరి భూములకు నీరు అందక పంటలు ఎండిపోతున్నాయని రైతులు తెలిపారు. బండారుపల్లి మేజర్ కాల్వ కింది మిర్చి పొలాలకు నీరు సక్రమంగా అందక పోవడంతో రైతులు కన్నీటి పర్యంతమవుతున్నారు.


సాగర్ జలాలు కిందకు విడుదలవుతున్న దృశ్యం

అధ్యక్షుల ఆగ్రహం..

దిగువకునీరు రాకపోవడంతో తాడికొండ మండలంలోని నీటిసంఘాల అధ్యక్షులు పవర్ ప్లాంట్ల నిర్వాహకుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం గార్లపాడు, ముప్పాళ్ల, బేతపూడి, గుండాలపాడు, యర్రగొండపాలెం వద్ద ఉన్న పవర్ ప్లాంట్ల వద్ద ఆందోళన చేపట్టారు. దీంతో గేట్లను ఎత్తి పూర్తిస్థాయిలో నీటిని కిందకు వదిలారు. వారంరోజులు ప్లాంట్లను మూసివేయాలని పొన్నెకల్లు నీటి సంఘం అధ్యక్షుడు గుంటుపల్లి మధుసూదనరావు, టీడీపీ సీనియర్ నేత గడ్డిపాటి సాంబశివరావు, వడ్లమూడి సుధీర్ తెలిపారు. సాగర్ జలాలు సమపాళ్లలో అందేలా చర్యలు తీసుకోవడానికి ఇరిగేషన్ అధికారుల దృష్టికి తీసుకువెళ్తామని రైతులు, నీటిసంఘం అధ్యక్షులు తెలిపారు.

భూమి కోల్పోయిన రైతులకు పరిహారం ఇవ్వాలి

- గుంటూరు ఆర్డీవో శ్రీనివాసరావు.. పరిహారం జాబితా పరిశీలన

మేడికొండూరు, ఫిబ్రవరి 11(ఆంధ్రజ్యోతి): కొండమోడు-పేరేచర్ల జాతీయ రహదారి భూసేకరణలో భూములు కోల్పోయిన రైతులకు సరైన నష్టపరిహారం ఇవ్వాలని పలువురు రైతులు గుంటూరు ఆర్డీవో కె. శ్రీనివాసరావుకు విజ్ఞప్తి చేశారు. మేడికొండూరు మండల పరిధిలో జాతీయ రహదారి విస్తరణ, నిర్మాణానికి భూసేకరణ కింద భూములు కోల్పోయిన రైతుల జాబితాను మంగళవారం మేడికొండూరులో ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక రైతులు మాట్లాడుతూ ప్రస్తుత మార్కెట్ ధరలను దృష్టిలో ఉంచుకొని పరిహారం అందేలా చూడాలని ఆర్డీవోకి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ సర్వే ఇన్‌స్పెక్టర్ మల్లిఖార్జునరావు, తహసీల్దార్ హరిబాబు పాల్గొన్నారు.

నేడు రైతుల నుంచి అభిప్రాయ సేకరణ..

జాతీయరహదారి నిర్మాణంలో భూములు కోల్పోయిన మేడికొండూరు రైతులనుంచి బుధవారం గుంటూరు ఆర్డీవో శ్రీనివాసరావు అభిప్రాయాలను సేకరించనున్నారు. అలాగే 13వ తేదీ డోకిపర్రు, మంగళగిరిపాడు గ్రామాల రైతుల నుంచి అభిప్రాయాలను తెలుసుకోనున్నారు. భూమలు కోల్పోయిన రైతులు వారి భూములకు సంబందించిన పత్రాలు, ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా వివరాలు తీసుకురావాలని ఆర్డీవో శ్రీనివాసరావు సూచించారు.

పశ్చిమ డెల్టాకాల్వకు 1818 క్యూసెక్కులు

దుగ్గిరాల, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): విజయవాడ ప్రకాశం బ్యారేజి నుంచి పశ్చిమడెల్టాకాల్వకు 1818 క్యూసెక్కుల సాగునీటిని మంగళవారం విడుదల చేసినట్లు నీటిపారుదలశాఖ అధికారులు తెలిపారు. బ్యారేజివద్ద 11.6 అడుగుల నీటిమట్టం ఉండగా, దుగ్గిరాల సబ్‌డివిజన్ నుంచి తూర్పుకాల్వకు 280 క్యూసెక్కులు, పశ్చిమకాల్వకు 150, నిజాంపట్నంకాల్వకు 114, కొమ్మమూరుకాల్వకు 482 , విడుదల చేస్తున్నారు. రేపల్లె కాల్వ, హైలెవెల్ ఛానల్‌కు నీటి విడుదల నిలిపి వేశారు.

103 బస్తాల పసుపు విక్రయం

దుగ్గిరాల, ఫిబ్రవరి 11: స్థానిక పసుపుమార్కెట్‌యార్డులో మంగళవారం జరిగిన వేలంలో 103 బస్తాల పసుపును రైతులు వ్యాపారులకు విక్రయించారు. కొమ్ములు క్వింటాల్‌కు కనిష్ఠ ధర రూ. 8,800 గరిష్ఠ ధర రూ. 10,411 మోడల్‌ధర రూ.10,411 పలికాయి. కాయ క్వింటాల్‌కు కనిష్ఠ ధర రూ. 8,800, గరిష్ఠ ధర రూ. 10,411 మోడల్ ధర రూ. 10,411 పలికాయి.

కౌలు రైతులకు పంట రుణాలు

కాకుమాను, ఫిబ్రవరి 11: సీసీఆర్సీ కార్డుల ద్వారా కౌలు రైతులకు పంట రుణాలు అందించనున్నట్లు ఏవో కిరణ్మయి తెలిపారు. మండల కేంద్రమైన కాకుమాను, కొండపాటూరు గ్రామాలలో మంగళవారం పొలం పిలుస్తోంది నిర్వహించారు. అపరాల పంటలను పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. కౌలు రైతులు జాయింట్ లైబుల్ గ్రూపుల ద్వారా పంట రుణాలను పొందవచ్చని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన కౌలుదారు పత్రాలతో గ్రూపుగా ఏర్పడి ముందుకు వస్తే రుణ సౌకర్యం కల్పించనున్నట్లు చెప్పారు. గ్రూపుగా ఏర్పడిన కౌలురైతులు రైతు సేవా కేంద్రాలలో సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

లక్ష్మణరావును గెలిపించండి

తాడేపల్లి, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఎన్నికల్లో పీడీఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న విద్యావేత్త కెఎస్ లక్ష్మణరావును గెలిపించాలని కోరుతూ మండలంలోని కుంచనపల్లిలో సీపీఎం, ప్రజాసంఘాల నాయకులు కరపత్రాలు పంపిణీ చేసి విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు జొన్నా శివశంకర్ మాట్లాడుతూ లక్ష్మణరావును ఎమ్మెల్సీగా గెలిపించుకోవడం మనందరి బాధ్యత అని చెప్పారు. లక్ష్మణరావు ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్ల సమస్యలపైనే కాకుండా రైతాంగం, కౌలు రైతులు, వ్యవసాయ కార్మికుల సమస్యలపై పని చేసిన శాసన మండలి సభ్యులని చెప్పారు. నీతి, నిజాయితీ, నిబద్ధత కలిగిన లక్ష్మణరావును గెలిపించుకోవడం ఎంతైనా అవసరమని బూర్జువా పార్టీల నేతలను నమ్మవద్దని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నేతలు దొంతిరెడ్డి వెంకటరెడ్డి, పల్లె కృష్ణ, అమ్మిశెట్టి రంగారావు, నల్లపు కిషోర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

హెల్మెట్ ధారణపై స్పెషల్ డ్రైవ్

మంగళగిరి, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ ధారణపై అవగాహన కల్పిస్తూ అర్బన్ పోలీసులు మంగళవారం సాయంత్రం ఆటోనగర్ వద్ద ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. హెల్మెట్ లేకుండా వాహనాలను నడుపుతున్న వారికి కౌన్సెలింగ్ ఇచ్చారు. పలువురు వాహనదారులు హెల్మెట్ ఇంటి వద్ద వుందని చెప్పడంతో, ఇంటి వద్ద నుంచి హెల్మెట్‌ను తెప్పించి ధరింపజేసి పంపించారు. ఈ సందర్భంగా సీఐ డి.వినోద్‌కుమార్ మాట్లాడుతూ లోకల్ అయినా, నాన్‌లోకల్ అయినా హెల్మెట్ వాడకాన్ని ప్రజలు విధిగా అలవాటు చేసుకోవాలని సూచించారు.

ఆలపాటి గెలుపు కోసం విస్తృత ప్రచారం


వాకర్స్‌ను కలిసి ప్రచారం నిర్వహిస్తున్న కూటమి నేతలు

మంగళగిరి సిటీ, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): కృష్ణా, గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ కూటమి నేతలు మంగళగిరి పట్టణం, మండలంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. మంగళగిరి ఎకో పార్కులో మంగళవారం ఉదయం వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులను కలిసి ఓట్లను అభ్యర్థించారు. అనంతరం 6వవార్డు, ఇప్పటం రోడ్డులో, ఆత్మకూరు గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ఆలపాటిని గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీ పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య, టీడీపీ గుంటూరు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ గెలుపు ఖాయమన్నారు. కార్య క్రమాల్లో టీడీపీ నియోజకవర్గ పరిశీలకుడు ముమ్మిడి సత్యనారాయణ, సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ డైరెక్టర్ తోట పార్థసారథి, కూటమి నేతలు గోవాడ దుర్గారావు, షేక్ రియాజ్, తుల్లిమిల్లి రామకృష్ణ, కొండా నవనీత్ కృష్ణారెడ్డి, మునగాల నాగేశ్వరరావు, పుప్పాల కోటేశ్వరరావు, మంచా విజయమోహనరావు, పెద్దిరాజు, కొమ్మా లవకుమార్, అన్నం నాగబాబు, తాటి వెంకట్రావు, సుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

తెలుగు మహిళలు పట్టణంలో పట్టభద్రులను కలిసి కరపత్రాలను పంపిణీచేశారు. కార్యక్రమంలో తెలుగు మహిళ నియోజకవర్గ అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మీ, రాష్ట్ర కార్యదర్శి వింజమూరి ఆషాబాల, ఊట్ల దుర్గామల్లేశ్వరీ, ఉడతా లావణ్య, బిట్రా మాధురి, గోరంట్ల లావణ్య, కొతరపు శ్రీనివాసరావు, వంగర హనుమాన్, గంజి మల్లేశ్వరరావు, ఆరుద్ర బాజీ తదితరులు పాల్గొన్నారు.

తాడేపల్లి, (ఆంధ్రజ్యోతి): ఉండవల్లిలో టీడీపీ నేతలు గ్రాడ్యుయేట్ ఓటర్లకు కరపత్రాలు పంపిణీ చేసి ఓట్లు అభ్యర్థించారు.కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు ముమ్మడి సత్యనారాయణ, ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు జంపాల సీతారామయ్య, నేతలు పలువురు పాల్గొన్నారు.

ఫిరంగిపురం, (ఆంధ్రజ్యోతి) : ఫిరంగిపురం టీడీపీ కార్యాలయంలో విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంగళగిరి నియోజకవర్గ టీడీపీ పరిశీలకులు బీ.రవినాయుడు మాట్లాడుతూ ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటును డాక్టర్ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్‌కి వేసి గెలిపించాలని కోరారు. సమావేశంలో రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి పసల థామస్, జిల్లా బీసీ సెల్ మాజీ అధ్యక్షులు గోలి బాలజోజి, టీడీపీ మండల అధ్యక్షులు మండవ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.


దివ్యాంగుడికి ట్రైసైకిల్ అందజేసిన రాజేష్, నేతలు

దివ్యాంగుడికి ట్రై సైకిల్ అందజేత

మంగళగిరి, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): మంగళగిరి మండలం ఆత్మకూరు గ్రామానికి చెందిన మేడవరపు రామాంజనేయులు అనే దివ్యాంగుడికి పల్లెటూరి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో మంగళవారం ట్రైసైకిల్, నెలకు సరిపడా నిత్యావసరాలు, బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్టుచైర్మన్ జొన్న రాజేష్ మాట్లాడుతూ ఏపీఎంఎస్ఐడీసీ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు జన్మదినోత్సవం సందర్భంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్ఫూర్తితో సేవా కార్యక్రమాలను చేపడుతున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో వాసా శ్రీనివాసరావు, చిట్టెం అవినాష్, సామల నాగేశ్వరరావు, వాసా శ్రీనివాసరావు, పర్వతంమధు తదితరులు పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ

దుగ్గిరాల, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి) : విద్యా జ్యోతి స్టడీ మెటీరియల్‌ను సద్వినియోగం చేసుకుని ఉత్తమ ఫలితాల సాధించాలని దుగ్గిరాల జడ్పీ బాలికోన్నత పాఠశాల హెచ్‌ఎం శానంపూడి శోభాదేవి విద్యార్థినులకు సూచించారు. స్థానిక జడ్పీ (బాలికలు) ఉన్నత పాఠశాలలోని 88 మంది విద్యార్థినులకు మంగళవారం స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు. నెల రోజుల్లో పబ్లిక్ పరీక్షలు ప్రారంభం కానున్నాయని, ఏ పాఠ్యాంశాల్లో ఎలాంటి సందేహాలున్నా ఉపాధ్యాయినులను అడిగి నివృత్తి చేసుకోలని విద్యార్థినులకు సూచించారు. చదువులో వెనుకబడిన విద్యార్థినులపై మరింత శ్రద్ధపెట్టి చదివివడం చేయించాలని ఉపాధ్యాయులను కోరారు. తల్లిదండ్రులకు పేరుప్రతిష్ఠలు తేవాలన్నారు.

వ్యవసాయ క్షేత్రాల పరిశీలన

మంగళగిరి సిటీ, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): మంగళగిరి మండలం కాజ గ్రామంలో మినుము ఎల్‌బీజీ-904 వెరైటీ విత్తిన పంట పొలాలను లాం శాస్త్రవేత్తల బృందం డయాగ్నోస్టిక్ విజిట్‌లో భాగంగా మంగళవారం సందర్శించింది. పెసర, మినుములో పౌడరి మిల్డ్యూ (బూడిద తెగులు)ను గుర్తించి, నివారణకు వేప నూనె లేక కార్బెండేజియం 500 గ్రాములు లేక వెట్టబుల్ సల్ఫర్ రెండు కిలోలు పిచికారీ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అగ్రానమీ ప్రిన్సిపల్ సైంటిస్ట్ వెంకటరావు, ప్లాంట్ బ్రీడర్ సతీశ్, డాట్ సెంటర్ కోఆర్డినేటర్ వెంకటలక్ష్మీ, మండల వ్యవసాయ శాఖ అధికారిణి జెడ్‌శైలజారాణి, గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

ఐదు క్వింటాళ్ల బియ్యం స్వాధీనం

ఫిరంగిపురం, ఫిబ్రవరి 11(ఆంధ్రజ్యోతి): మండలంలోని వేములూరిపాడు గ్రామంలోగల 0724021 నెంబరు గల చౌక డిపో వద్ద ఐదు క్వింటాళ్ల చౌక బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు సివిల్ సప్లయిస్ డిప్యూటీ తహసీల్దార్ దేవరాజ్ మంగళవారం తెలిపారు. వేములూరిపాడు గ్రామంలో ఇంటి నెంబరు 2-352లో ఉండాల్సిన చౌకబియ్యం ఇంటినెంబరు 2-232 వద్ద అక్రమంగా నిల్వ చేశారన్నారు. ఆర్ఐ షేక్ రెహ్మాన్, వీఆర్వో నర్మద, శ్రీనివాసులు, సిబ్బంది ఆ రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

మట్టి పరీక్ష చేయించండి

దుగ్గిరాల, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): మట్టి నమూనాలు సేకరించి, పరీక్షించి, వాటి ఫలితాల ఆధారంగా ఎరువులను వినియోగించాలని మండల వ్యవసాయాధికారిణీ పి.శిరీష అన్నారు. మండలంలోని పేరుకలపూడి, ఈమనిగ్రామాల్లో పొలంబడి కార్యక్రమాలను మంగళవారం నిర్వహించారు. గ్రామాల్లోని మొక్కజొన్న పంటలను పరిశీలించి రైతులకు పలుసూచనలు చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారులు, సహాయకులురైతులు పాల్గొన్నారు.

పాఠశాల విలీనం చేయొద్దు

దుగ్గిరాల, ఫిబ్రవరి 11(ఆంధ్రజ్యోతి): మండలంలోని మోరంపూడి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోని 3,4,5 తరగతులను ఎస్సీ ప్రాథమిక పాఠశాలలో విలీనం చేయొద్దంటూ పాఠశాల విద్యా కమిటీ ఛైర్మన్, కమిటీ సభ్యులు మంగళవారం ఆందోళన చేపట్టారు. 31 మంది విద్యార్థులు ఇప్పటి వరకూ చదువుతున్న పాఠశాలను విడిచి, తమ నివాసాలకు దూరంగా వున్న పాఠశాలకు పంపించేందుకు తల్లిదండ్రులు సిద్ధంగా లేనందున విలీనం నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని తీర్మానంచేసి, పాఠశాల ఎదుట ఆందోళన చేశారు. ప్రభుత్వం కిలోమీటరు దూరంలోపల వున్న పాఠశాలల్లోని 3,4,5 తరగతులను దగ్గర్లోని ఉన్నత పాఠశాలల్లో విలీనం చేయాలని నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో గొడవర్రు, దుగ్గిరాలలోని సుగాలీకాలనీ, ఆలీనగర్‌లోని ఉర్దూపాఠశాల, ఈమని మెయిన్ స్కూల్, రేవేంద్రపాడు (సౌత్), పాఠశాలను విలీనం చేయొద్దంటూతల్లిదండ్రులు, విద్యాకమిటీలతో చర్చించారు. మండలంలో మొత్తం 51 ప్రభుత్వ పాఠశాలల్లో 7ఉన్నతపాఠశాలలు, 41 ప్రాథమిక పాఠశాలలు, మూడు ప్రాథమికోన్నత పాఠశాలలు ఉన్నాయి. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులను దృష్టిలో ఉంచుకుని విలీనంయోచన విరమించుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. కార్యక్రమంలో ఛైర్మన్ కె.నాగలక్ష్మి, వైస్ ఛైర్మన్ ఏ. అమ్ములు పాల్గొన్నారు.


పెనుమూలి శ్రీవీరమ్మ, పేరంటాళ్లు, చింతయ్య స్వామి వార్ల గ్రామోత్సవం

వైభవంగా స్వామివార్ల గ్రామోత్సవం

దుగ్గిరాల, ఫిబ్రవరి 11: మండలంలోని పెనుమూలి గ్రామంలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ఏటా నిర్వహించే శ్రీపారుపూడి వీరమ్మ పేరంటాలు తిరునాళ్లకు భారీగా ఏర్పాటు గావిస్తున్నారు. మూడ్రోజులపాటు జరిగే తిరునాళ్లకు ముందుగా ఐదురోజులపాటు తెనాలి, కొల్లిపర, దుగ్గిరాల మండలాల్లోని పలు గ్రామాల్లో ఉత్సవమూర్తుల గ్రామోత్సవం నిర్వహించారు. దుగ్గిరాలలో మంగళవారం సాయంత్రంతో గ్రామోత్సవం పూర్తిచేసుకున్న పేరంటాళ్లమ్మవారు పెనుమూలిగ్రామానికి చేరుకున్నారు. మేళతాళాల మధ్య యువకుల నృత్యాలతో గ్రామోత్సవంలో కోలాహలం నెలకొంది. బుధవారం ఉదయం ఆలయ ఆవరణలో కల్యాణం, సాయంత్రం పసుపుబండ్ల ఊరేగింపు అనంతరం నైవేద్యం సమర్పణ చేయనున్నారు. గురువారం ఉదయం నుంచి పేరంటాళ్లమ్మ తల్లిని భక్తులు దర్శించుకుని తీర్థప్రసాదాలు అందుకోవాలని నిర్వాహక కమిటీసభ్యులు విజ్ఞప్తిచేశారు. సాయంత్రం సిడిమాను మొక్కున్న వారు మొక్కులు తీర్చుకునేందుకు ఏర్పాట్లు చేశారు. భక్తులను అలరించేందుకు ఆలయ ఆవరణలో పలు సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ కోసం ఏర్పాట్లు చేశారు.

వైభవంగా కల్యాణ మహోత్సవం

వట్టిచెరుకూరు,ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ముట్లూరు చింతపల్లిపాడు గ్రామాల్లోని గోపయ్య సమేత శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానాల్లో దివ్య శాంతి కళ్యాణ మహోత్సవాలు మంగళారం వైభవంగా నిర్వహించారు. మంగళవారం ఉదయం ఆలయాల్లో విఘ్నేశ్వర పూజ, అఖండ దీపారాధనస్థాపన, స్వామివారిని పెళ్ళి కుమారుడి, అమ్మవారిని పెళ్ళి కుమార్తెగా అలంకరించటంతో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. చింతపల్లిపాడు గ్రామంలోని ఆలయంలో పూజారి ఎస్ కోటేశ్వరాచార్యులు ముట్లూరు గ్రామంలో స్థానిక పూజారితోపాటు కృష్ణ స్వాములు వేద మంత్రాలతో కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. బుధవారం గ్రామోత్సవం నిర్వహించనున్నట్టు ఆలయ కమిటీ పెద్దలు తెలిపారు.


ముట్లూరులోని గోపయ్య, లక్ష్మీ తిరుపతమ్మ అమ్మవార్ల కల్యాణాన్ని నిర్వహిస్తున్న పూజారులు


కళాశాల ఏ గ్రేడ్ సర్టిఫికెట్‌ను ప్రిన్సిపాల్‌కు అందజేస్తున్న వై.సుజిత్‌కుమార్

చలపతి ఇంజనీరింగ్ కళాశాలకు 'ఏ' గ్రేడ్

తాడికొండ(లాం)ఫిబ్రవరి 11(ఆంధ్రజ్యోతి): లాం చలపతి ఇంజనీరింగ్ కళాశాలకు మద్రాస్ ఐఐటీ విడుదల చేసిన జాతీయ స్థాయి స్వయం-ఎన్‌పీటీఎల్ ర్యాంకింగ్‌లో ఏ గ్రేడ్ లభించిందని కళాశాల ఛైర్మన్ వై.వీ. ఆంజనేయులు తెలిపారు. మంగళవారం కళాశాల కార్యదర్శి వై.సుజిత్ కుమార్ ఏ గ్రేడ్ సర్టిఫికెట్‌ను ప్రిన్సిపాల్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ స్వయం-ఎన్‌పీటీఎల్ విడుదల ఫలితాల్లో తమ కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు కనపరిచిన విశేష ప్రతిభకు గుర్తింపుగా వరుసాగా మూడోసారి జాతీయస్థాయిలో 100 లోపు ర్యాంక్ సాధించి ఏ గ్రేడ్ కైవసం చేసుకుందని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.చంద్రశేఖర్ మాట్లాడుతూ ఎన్‌పీటీఎల్ నిర్వహించిన వివిధ రకాల జాతీయస్థాయి కోర్సులను విజయవంతంగా పూర్తిచేసి తమ కళాశాలకు చెందిన అధ్యాపకులు, విద్యార్థులు 1519 మంది సర్టిఫికెట్లు పొందారని తెలిపారు. 32 మంది కోర్సు టాపర్లుగా నిలిచారన్నారు. వీటితో పాటు కొంత మంది గోల్డ్, 251 మంది సిల్వర్, 1071 మంది ఎలైట్ గ్రేడ్‌లు సాధించారన్నారు. ఇటీవల ఐఐటీ మద్రాస్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఎన్‌పీటీఎల్ సమన్వయకర్తగా డాక్టర్ పీవీ నరేంద్ర కుమార్ కళాశాల తరుపున అవార్డు స్వీకరించినట్లు తెలిపారు.

హెల్మెట్ లేని ప్రయాణం ప్రమాదకరం

దుగ్గిరాల, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి) : హెల్మెట్‌లేని ప్రయాణం సురక్షితం కాదని, ఎంతో ప్రమాదకరమని పదేపదే చెబుతున్నా వాహనదారుల తీరు మారడం లేదు. ఎస్పీ సతీష్‌కుమార్ ఆదేశాలతో తెనాలి-విజయవాడ ప్రధాన రహదారిలోని ఈమని-దుగ్గిరాల గ్రామాల కూడలి వద్ద వాహన తనిఖీలతో పాటు, హెల్మెట్‌లేని వారిని నిలువరించి జరిమానాలు విధించారు. భార్య, పిల్లలతో వచ్చేవారు సైతం హెల్మెట్‌లు ధరించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. కొందరు హెల్మెట్‌లు ఉన్నప్పటికీ ధరించకుండా, ద్విచక్రవాహనం ముందు ట్యాంక్‌పైన, వెనుక లగేజ్ హుక్‌కు అలంకార ప్రాయంగా పెట్టుకుని రావడం పట్ల అసహనం వ్యక్తం చేసిన ఎస్ఐ వెంకట రవి ఆయా వాహనదారుకు జరిమానాలు విధించటంతో పాటు హెచ్చరించారు.


సాంస్కృతిక సంబరాల్లో పాల్గొన్న చిన్నారులు

నూతక్కిలో సాంస్కృతిక సంబరాలు

మంగళగిరి, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): మంగళ గిరి మండలం నూతక్కి శ్రీ శక్తేశ్వర స్వామి ఆలయం వద్ద మంగళవారం సాంస్కృతిక సంబరాలు ఊరి వారందరినీ ఆనందంతో ఓలలాడించాయి. నూతక్కికి చెందిన ప్రఖ్యాత రంగస్థల కళాకారులు జొన్నల సుబ్బారెడ్డి, అన్నపురెడ్డి శివరామరెడ్డిల సంస్మరణార్థం నిర్వహించిన కళావేదికపై గ్రామీణ కళాకారుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఎ.వెంకటలక్ష్మి బృందం నృత్యప్రదర్శన ప్రేక్షకులను మంత్ర ముగ్ధలను చేసింది. ఈ కార్యక్రమాలను జొన్నల పేరిరెడ్డి, కొల్లి సంజీవరెడ్డిలు ఘనంగా నిర్వహించారు.

16న ఆలయ పునః ప్రతిష్ఠా మహోత్సవం

మేడికొండూరు, ఫిబ్రవరి 11(ఆంధ్రజ్యోతి): మేడికొండూరు మండలంలోని సిరిపురం గ్రామంలో పునర్నించిన వరసిద్ధి విఘ్నేశ్వర ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం ఈనెల 16 న జరగనున్నదని ఆలయ కమిటీ సభ్యులు మంగళవారం తెలిపారు. గ్రామంలో ఎన్నో ఏళ్ల క్రితం నిర్మించిన వరసిద్ధి విఘ్నేశ్వర ఆలయం శిథిలావస్థకు చేరుకోవడంతో ఆలయాన్ని తొలగించి సుమారు కోటిన్నర వ్యయంతో పునర్నిర్మించారు. రాతి స్థంభాలతో నిర్మించిన ఈ ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం జరగనున్నది. అందులో భాగంగా ఈ నెల 12 వ తేదీ నుంచి 16వ తేదీ వరకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరగనున్నాయని నిర్వాహకులు తెలిపారు.


ఎంఓయూ పత్రాలను మార్చుకుంటున్న డాక్టర్ ప్రేమ్‌కుమార్, డాక్టర్ కల్యాణ్ చక్రవర్తి

శ్రీ హాస్పిటల్‌తో ఎస్ఆర్ఎం వర్సిటీ ఒప్పందం

మంగళగిరి సిటీ, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): గుంటూరుకు చెందిన శమిష్టా హాస్పిటల్, రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (శ్రీ) ఆస్పత్రితో ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ అవగాహనా ఒప్పందం కుదుర్చుకుంది. బయోలాజికల్ రీసెర్చ్, వ్యాధి నిరోధక పరీక్షల నిర్వహణ, క్లినికల్ ఫేజ్ థెరపీ, లేబరేటరీ సదుపాయాల కల్పన, వర్క్‌షాపు నిర్వహణతో పాటు అకడమిక్ అండ్ రీసెర్చ్ కొలాబరేషన్ అభివృద్ధి వంటి అంశాలపై రెండు సంస్థల మధ్య ఎంఓయూ కుదిరినట్లు శ్రీ ఆస్పత్రి వైద్యులు డాక్టర్ కల్యాణ్ చక్రవర్తి తెలిపారు. ఈ మేరకు ఎస్ఆర్ఎం రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్.ప్రేమ్‌కుమార్, కల్యాణ్‌చక్రవర్తిలు మంగళవారం ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. ఈ ఒప్పందంతో బయోలాజికల్ రీసెర్చ్ అభివృద్ధి జరుగుతుందని వర్సిటీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ సుదర్శన్ గోవిందరాజన్ అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో శ్రీ ఆస్పత్రి ప్రతినిధులు డాక్టర్ సందీప్, డాక్టర్ రవితేజ, డాక్టర్ వరుణ్, డాక్టర్ రామకృష్ణ, ఎస్ఆర్ఎం డీన్ డాక్టర్ సీవీ టామీ, ప్రొఫెసర్ రంజిత్ థాపా, డాక్టర్ జయపీలన్, డాక్టర్ అనిల్, కే.సురేశ్ పాల్గొన్నారు.

కరాటేలో ఎంఎంకే విద్యార్థుల ప్రతిభ

మంగళగిరి, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): స్పోర్ట్స్ కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 9వ తేదీన విజయవాడలో జరిగిన రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో మంగళగిరి ఎంఎంకే స్టేడియం విద్యార్థులు సత్తా చాటారు. బాలికల కటా అండర్-7 విభాగంలో ఎస్.సుమ ద్వితీయ, ఎం.పేర్నిత తృతీయ, అండర్-8 విభాగంలో రంగ వినూత్న ద్వితీయ, అండర్-10 విభాగంలో ఎస్.హేమావతి తృతీయ, అండర్-12 విభాగంలో సీహెచ్ అస్మిత ద్వితీయ, అండర్-13 విభాగంలో జ్ఞానశ్రీ ద్వితీయ, అండర్-14 విభాగంలో జీ.హర్షిణి ద్వితీయ, బాలుర కుమిటే అండర్-9 విభాగంలో ఎస్.రంగా కౌశిక్ ప్రథమ, శ్రీనాగ సందీప్ తృతీయ, అండర్-13 విభాగంలో వై.చరణ్ ప్రథమ, పీవీ సాయిచరణ్ ద్వితీయ స్థానాలను సాధించారని కోచ్ డి.ప్రభాకర్ తెలిపారు. విద్యార్థులను ఎంఎంకే స్టేడియం ప్రతినిధులు అభినందించారు.

సీజ్ చేసిన ఇసుకను వేలం వేయాలి

తుళ్లూరు, ఫిబ్రవరి 11(ఆంధ్రజ్యోతి) తుళ్లూరు తహసీల్దార్ కార్యాలయం, పోలీస్ స్టేషన్, ఎంఈవో ఆఫీసు ముందు సీజ్ చేసిన ఇసుక నిల్వలు పేరుకుపోతున్నాయి. పక్కనే వాగు ఉండటంతో ఇసుక మొత్తం ఆ వాగులో కలిసి పోతోందని, ఆయా ఇసుక నిల్వలకు ఆక్షన్ వేయాలని స్థానికులు కోరుతున్నారు.

అరవింద హైస్కూల్లో నృత్య ప్రదర్శన

తాడేపల్లి, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): తాడేపల్లి మండలం కుంచనపల్లి అరవింద హైస్కూల్లో 'స్పిక్ మాకే' సంస్థ ఆధ్వర్యంలో ప్రఖ్యాత నాట్యకళాకారిణి డాక్టర్ రేఖారాజు నేతృత్వంలో మోహినీ యాట్టం నృత్య ప్రదర్శనను మంగళ వారం నిర్వహించారు. శ్రీరాజేష్ (సంగీతం), ఫణికుమార్ (మృదంగం), కుమార్‌బాబు (వాయు లీనం), సంగీత సహకారంతో ఈ ప్రదర్శన ఆకర్షణీయంగా సాగింది.

ఘనంగా చిల్లపల్లి జన్మదిన వేడుకలు

మంగళగిరి, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): ఏపీఎంఎస్ఐడీసీ ఛైర్మన్, జనసేన మంగళగిరి నియోజకవర్గ ఇన్‌చార్జి చిల్లపల్లి శ్రీనివాసరావు జన్మదిన వేడుకలను ఆ పార్టీ శ్రేణులు మంగళవారం ఘనంగా నిర్వహించాయి. జనసేన, కూటమి నాయకులు, పలువురు ప్రముఖులు చిల్లపల్లిని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. టీం సీఎస్ఆర్ ఆధ్వర్యంలో వేదపండితులచే చిల్లపల్లి దంపతులకు ఆశీర్వచనాలను అందించారు. జనసేన వీరమహిళ విష్ణుమొలకల వకుళాదేవి ఆధ్వర్యంలో చినకాకాని షైన్ ఆనంద శరణాలయంలో చిన్నారులకు అన్నదానం చేశారు. ఏపీ పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ పర్వతం మధుసూదనరావు, జనసేన మండల అధ్యక్షుడు వాసా శ్రీనివాసరావు, చిల్లపల్లి యూత్ అధ్యక్షుడు మేకల సాయి, నేతలు నందం మోహనరావు, శివమణి, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.


చిల్లపల్లి శ్రీనివాసరావు దంపతులకు ఆశీర్వచనాలు అందజేస్తున్న అర్చకులు

తెనాలి వార్తలు

◆ తెనాలి ◆ పొన్నూరు

బాలిక కుటుంబానికి ఆర్థికసాయం

పొన్నూరు టౌన్ (చేబ్రోలు), ఆంధ్రజ్యోతి, ఫిబ్రవరి 11: గత ఏడాది హత్యకుగురైన బాలిక కుటుంబానికి మంగళవారం రూ.3 లక్షల ప్రభుత్వ ఎక్స్‌గ్రేషియాను ఎమ్మెల్యే, సంగం డెయిరీ చైర్మన్ ధూళిపాళ్ల నరేంద్రకుమార్ అందజేశారు. గతేడాది జూలై 17న చేబ్రోలు కొత్తరెడ్డిపాలెం గ్రామానికి చెందిన పేరుపోగు శైలజ అనే బాలిక హత్యకు గురైంది. ప్రభుత్వం ప్రకటించిన రూ.3 లక్షల ఎక్స్‌గ్రేషియాను నరేంద్రకుమార్ బాలిక తండ్రి దావీదుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, పాల్గొన్నారు.

ఈద్గాలో పిచ్చిమొక్కలు తొలగించాలని కమిషనర్‌కు వినతి

తెనాలి మారీసుపేట, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): తెనాలి చెంచుపేట ఈద్గాలో పెరిగిపోయిన పిచ్చిమొక్కలను తొలగించాలని మునిసిపల్ కమిషనర్ శేషన్నకు జనసేన జిల్లా ఉపాధ్యక్షుడు మహమ్మద్ ఇస్మాయిల్ బేగ్ వినతి పత్రం అందించారు. ఈ నెల 13న ముస్లింలు ఎంతో పవిత్రంగా జరుపుకునే షబేబారాత్ పండుగ సందర్భంగా ఈద్గాలో పెద్దలను స్మరిస్తూ వందలాది ముస్లింల కుటుంబాలు ప్రత్యేక ప్రార్థనలు జరిపేందుకు వస్తారని వారందరికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా పిచ్చిమొక్కలు, రోడ్ల వెంట వ్యర్థాలను తొలగించి పండుగ సంతోషంగా జరుపుకునేలా చూడాలని కోరారు.

పొన్నూరులో...

పొన్నూరు టౌన్, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): ముస్లింల పండుగ షబ్బే బరాత్ పండుగ సందర్భంగా పొన్నూరు పట్టణంలోని అన్ని మసీదులు ముస్లింల దాహేరాలను పరిశుభ్రం చేయించి పారిశుధ్య పనులు చేపట్టాలని టీడీపీ ముస్లిం మైనార్టీ నాయకులు మంగళవారం మున్సిపల్ కమిషనర్ ముపాళ్ల రమేష్‌బాబును కలసి వినతి పత్రం అందజేశారు. పండుగ సందర్భంగా మసీదుల వద్ద నమాజ్ చదువుకోవడానికి వీలుగా ఏర్పాట్లు చేయాలని వినతి పత్రంలో కోరారు. కార్యక్రమంలో పలువురు ముస్లిం, మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఉద్యోగులు ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండాలి: సుబ్బారావు

పొన్నూరు టౌన్, ఫిబ్రవరి 11: ఉద్యోగులు ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండాలని వ్యక్తిత్వ వికాస నిపుణులు డాక్టర్ ప్రత్యూష సుబ్బారావు అన్నారు. మంగళవారం మానవత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ సిబ్బంది కార్మికులకు వ్యక్తిత్వ వికాసంపై అవగాహన సదస్సు జరిగింది. ఆలోచన, ఆనందం, ఆరోగ్యం, ఆత్మ విశ్వాసం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ముప్పాళ్ల రమేష్‌బాబు, మానవత సంస్థ ప్రతినిధులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



చెన్నకేశవ స్వామి వారి గ్రామోత్సవానికి సిద్ధం చేసిన రథం

నేడు కేసవ రాజ్యలక్ష్మి సమేత చెన్నకేశవస్వామి రథోత్సవం

తెనాలి రూరల్, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కొలకలూరులో ప్రసిద్ధిగాంచిన శ్రీకేసవ రాజ్యలక్ష్మి సమేత శ్రీచెన్నకేశవ స్వామివారి రథోత్సవం బుధవారం వైభవంగా నిర్వహించనున్నారు. అందుకు చిన్న రథాన్ని నిర్వాహకులు సిద్ధం చేస్తున్నారు. స్వామి వార్ల కల్యాణం అనంతరం జరిగే ఈ రథోత్సవాన్ని తిలకించేందుకు వేలాదిగా పరిసర గ్రామాల నుంచి భక్తులు రానున్నారు. సాయంత్రం 4 గంటలకు ప్రత్యేక పూజల అనంతరం స్వామి వార్ల ఉత్సవమూర్తులు చిన్నరథంపై ఆసీనులై గ్రామోత్సవంలో పాల్గొంటారు.

23మంది జేఎంజే కళాశాల విద్యార్థినులకు ఉద్యోగాలు

తెనాలి అర్బన్, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): క్యాంపస్ ఇంటర్వ్యూలలో జేఎంజే మహిళా కళాశాల విద్యార్థినులు 23మందికి ఉద్యోగాలు లభించాయి. ఇంగ్లీష్ ఫర్ యూ సంస్థ ప్రతినిధులు 108మంది విద్యార్థినులకు క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించారు. 23మందిని ఎంపికచేసి రూ.2లక్షలు ఏడాది వేతనం ప్రకటించారని కరస్పాండెంట్ థెరీసమ్మ తెలిపారు. ఎంపికైన విద్యార్థులను మంగళవారం జరిగిన సమావేశంలో అభినందించారు. ప్రిన్సిపాల్ షైనీ, శారదా మేరీ, సుధాకరయ్య తదితరులు పాల్గొన్నారు. అకడమిక్ డైరెక్టర్ ఈశ్వర్‌రెడ్డి, ప్రసాద్‌లు క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించారు.

జేఈఈ మెయిన్స్‌లో పవన్‌కు 99.37 పర్సంటైల్

తెనాలి అర్బన్, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): ఐఐటీ జేఈఈ మెయిన్స్ పరీక్షలలో తెనాలి విద్యార్థి తూనుగుంట్ల వెంకట పవన్ కుమార్ సత్తా చాటాడు. 99.37 పర్సంటైల్ సాధించి తెనాలి ప్రాంతంలో అగ్రగామిగా నిలిచాడు. జేఈఈ మెయిన్స్ ఫలితాలను బోర్డు మంగళవారం ప్రకటించింది. వివేకా జూనియర్ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో రావిపాటి వీరనారాయణ, అధ్యాపకులు విద్యార్థిని అభినందించారు. మొదటి సంవత్సరంలో 470గాను 463 మార్కులు సాధించాడని తెలిపారు. కళాశాల అధ్యాపకులు ఉదయ్‌కిరణ్, రామరాజు, వెంకటరత్నం, శ్రీనివాస్, బ్రహ్మం తదితరులు అభినందించారు.





వ్యాధిబారిన పడిన కుక్కలు

కుక్కల్లో చర్మ వ్యాధుల వ్యాప్తి

● వీధుల వెంట కళావిహీనంగా కన్పిస్తున్న కుక్కలు
● జుట్టురాలి దద్దుర్లతో సంచారం
● పెంపకందారులు జాగ్రత్తలు పాటించాలంటున్న వైద్యులు

తెనాలి, మారీసుపేట, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): వీధుల వెంట సంచరించే కుక్కలు వ్యాధులబారిన పడుతున్నాయి. వంటి నిండా జుట్టుతో నిండుగా ఉండే కుక్కలకు జుట్టు రాలిపోతూ కళావిహీనంగా మారి దర్శనమిస్తున్నాయి. ప్రజలు అధికంగా పెంచే పెంపుడు కుక్కల్లో కూడా ఇటువంటి లక్షణాలు కనిపించడం ఆందోళన కల్గిస్తోంది. కొంతకాలంగా తెనాలి ప్రాంతంలో పలు వార్డుల్లో వీధుల వెంట సంచరించే కుక్కలు జుట్టు రాలిపోయి ఒళ్లంతా దద్దుర్లతో వాటి ఆకారం కోల్పోతూ భయాందోళనకు గురిచేస్తున్నాయి. వ్యాధి సోకిన కుక్కలతో ఆరోగ్యవంతమైన కుక్కలు తిరుగుతూ కొద్ది రోజుల్లోనే అవి కూడా వ్యాధుల బారిన పడుతున్నాయి. దీనిపై జంతు ప్రేమికుల్లో ఆందోళన నెలకుంది. పలువురు వ్యాధిబారిన పడుతున్న కుక్కలను పట్టుకొని వెటర్నరీ వైద్యులను సంప్రదిస్తుండగా వాటిని పరీక్షించి చర్మవ్యాధుల బారిన పడినట్లు వైద్యులు ధృవీకరిస్తున్నారు. ఇళ్లల్లో పెంచే కుక్కలకు యజమానులు ఎప్పటికప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకుంటే, వీధుల వెంట తిరిగే కుక్కలను పట్టించుకునేవారే లేక వ్యాధిబారిన పడుతున్నవి అధికమవుతున్నాయి. ఈ కుక్కలు సంచరిస్తుంటే ప్రజలు తమపై ఎక్కడ దాడి చేస్తాయోనన్న భయం, మరోవైపు అంటు వ్యాధులు తమకు కూడా వచ్చే అవకాశం ఉంటుందేమోనని భయపడుతున్నారు. మున్సిపల్ అధికారులు అనారోగ్య సమస్యలతో ఉన్న కుక్కలపై దృష్టిపెట్టి వాటి ఆరోగ్య పరిరక్షణ బాధ్యతలను చేపట్టి ప్రజలకు భరోసాగా ఇవ్వాలని పలువురు కోరుతున్నారు.

చర్మ వ్యాధులు పెరిగాయి: డాక్టర్ నాగిరెడ్డి



వీధుల వెంట తిరిగే కుక్కల్లో ఎక్కువగా చర్మ వ్యాధి భారిన పడినవే తారసపడుతున్నాయి. ఇందుకు ప్రధానంగా పేలు, ఈగలు, పురుగుల వంటివి కుక్కల చర్మంపై చేరడంతో దురదలు వస్తాయి. దీనితో అవి నోటితో కొరకడంతో జుట్టురాలిపోయి చర్మంపై పంటిగాట్లతో గాయం అవుతుంది. సార్కోప్టిక్ మాంగే అని పిలిచే అంటువ్యాధికి కుక్కలు ఎక్కువగా గురవుతుంటాయి. ఆ గాయానికి చికిత్స అందించకపోవడంతో ఒళ్లంతా వ్యాపించి ప్రమాద స్థాయికి చేరుతున్నాయి. రోగనిరోధక శక్తి ఎక్కువగా ఉన్న కుక్కలు ఆ వైరస్‌ను తటుకుంటుండగా శక్తి తక్కువ ఉన్న కుక్కలు క్రమేపీ నీరసించి మృత్యువాత పడుతున్నాయి. సకాలంలో వీటికి వైద్య సేవలు అందిస్తే తిరిగి ఆరోగ్యకరంగా జీవించే అవకాశం ఉందని డాక్టర్ నాగిరెడ్డి తెలిపారు.

బాధితులకు అండ ముఖ్యమంత్రి సహాయనిధి

● ధూళిపాళ్ల నరేంద్రకుమార్



ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే నరేంద్రకుమార్

పొన్నూరు టౌన్ (చేబ్రోలు), ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): అనారోగ్యంతో బాధపడుతూ శస్త్ర చికిత్సలు చేయించుకుంటున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి అండగా నిలుస్తున్నట్లు ఎమ్మెల్యే, సంగం డెయిరీ చైర్మన్ ధూళిపాళ్ల నరేంద్రకుమార్ తెలిపారు. మంగళవారం చేబ్రోలు మండలంలో సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు అయిన లబ్ధిదారులకు నగదు చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. సుద్దపల్లి గ్రామానికి చెందిన వెలగా నరేష్‌కుమార్‌కు రూ.1,45,329, వేజెండ్ల గ్రామానికి చెందిన యార్లగడ్డ ధనలక్ష్మికి రూ.53,500, గొడవర్రు గ్రామానికి పిగిలి కోటేశ్వరరావుకు రూ.36,250, నగదు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేంద్రకుమార్ మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ ద్వారా శస్త్ర చికిత్సలు అందుబాటులో లేని వైద్యంకోసం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థికసాయం అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు మైలా వెంకటరామరాజు, కూటమి పార్టీల నాయకులు లబ్ధిదారుల కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

● పెదకాకాని: అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స చేయించుకోవడానికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కును ఆయన చేతుల మీదుగా మంగళవారం పంపిణీ చేశారు. పెదకాకాని మండలం పెదకాకాని గ్రామానికి చెందిన గుత్తికంటి రామయ్యకు రూ.66,311, మండలం పరిధిలోని వెనిగండ్ల గ్రామానికి చెందిన కన్నబోయిన బ్రహ్మంకు రూ.26,500, నంబూరు గ్రామానికి చెందిన రామలక్ష్మికి రూ.35,000, గుమ్మా శ్రీనివాసరావుకు రూ.31,228 చొప్పున మంజూరైన చెక్కులను నరేంద్రకుమార్ అందజేశారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా తమకు ఆర్థిక సాయం అందజేయటంపై నరేంద్రకుమార్‌కు బాధితులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పార్టీ నాయకులు పాల్గొన్నారు.

గుండెపోటుకు ప్రభుత్వ వైద్యశాలలో ప్రాథమిక చికిత్స

ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సౌభాగ్యవాణి



ఆసుపత్రిలో అవగాహన కార్యక్రమంలో వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న సూపరింటెండెంట్, వైద్యులు తదితరులు

తెనాలి రూరల్, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): గుండెపోటుకు గురైన వారిని ప్రాణం పోకుండా ప్రాథమిక చికిత్సచేసి అవసరమైతే ఇంజక్షన్ వేసే సదుపాయం తెనాలి జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో అందుబాటులో ఉందని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సౌభాగ్యవాణి తెలిపారు. మంగళవారం గుండెపోటుకు గురైన వారికి అందించే చికిత్సలపై పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్లకు, ఆశా వర్కర్లకు, ఏఎన్ఎంలకు, రోగులకు, వారి సహాయకులకు ఆసుపత్రి వైద్యులు డాక్టర్ వినీల్, శ్రీకాంత్‌లతో కలిసి సూపరింటెండెంట్ సౌభాగ్యవాణి అవగాహన కల్పించి వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ సౌభాగ్యవాణి మాట్లాడుతూ ఎవరైనా గుండెపోటుకు గురైతే వెంటనే ప్రభుత్వ వైద్యశాలకు రావాలని, స్టెమీ యాప్ ద్వారా కార్డియాలజీ డాక్టర్‌తో చికిత్స అందిస్తామన్నారు. మొదటి గంట ముఖ్యమైనదని ఆ సమయంలో ప్రాణాలు కాపాడేందుకు అవసరమైన వైద్యసేవలు అందించడం జరుగుతుందన్నారు. అవసరమైన వారికి ఖరీదైన టెనెక్టెప్లెస్ ఇంజక్షన్‌ను ఉచితంగా అందిస్తామని దీంతో ప్రాణాపాయం నుంచి బయటపడవచ్చని తెలిపారు. గుండెనొప్పి లక్షణాలు గుర్తించిన వెంటనే ఏ మాత్రం సమయాన్ని వృథా చేయవద్దని సూచించారు. గంటలోపు ఈ ఇంజక్షన్ తీసుకుంటే దాదాపు ప్రాణహాని నుంచి తప్పించుకోవచ్చన్నారు. గ్రామ పట్టణాల్లో ఉండే ప్రభుత్వ వైద్యశాలల్లో ఈ టెనెక్టెప్లెస్ ఇంజక్షన్‌ను ప్రభుత్వం అందుబాటులో ఉంచిందని తెలిపారు. అవసరమైన వారికి పూర్తి ఉచితంగా ఇంజక్షన్ అందించడం జరుగుతుందన్నారు. ఇంజక్షన్ చేసిన తరువాత యాంజియోగ్రాం ఉండే ప్రభుత్వ హబ్‌వైద్యశాలలకు రిఫర్ చేసి వైద్యసేవలు అందించనున్నట్లు పేర్కొన్నారు. ఈ ఇంజక్షన్ చేయించుకునే వారు తప్పనిసరిగా ఆధార్ కార్డు కలిగి ఉండాలని చెప్పారు.

కార్యక్రమంలో డాక్టర్ చలపతిరావు, రమాదేవి, అపర్ణ, నర్సింగ్ సూపరింటెండెంట్ రాజేశ్వరి, ఎన్‌సీడీ స్టాఫ్ నర్స్ సత్తార్, పరిపూర్ణ, హెడ్ నర్స్ శారద తదితరులు పాల్గొని పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



అపరాల పంటలను పరిశీలిస్తున్న అధికారులు

కౌలు రైతులకు పంట రుణాలు: ఏవో

పొన్నూరు టౌన్, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): సీసీఆర్సీ కార్డుల ద్వారా కౌలు రైతులకు పంట రుణాలు అందించనున్నట్లు ఏవో డేగల వెంకట్రామయ్య తెలిపారు. మండల పరిధిలోని నండూరు, పెదపాలెం గ్రామాలలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. అపరాల పంటలను పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. కౌలు రైతులు జాయింట్ లైబుల్ గ్రూపుల ద్వారా పంట రుణాలను పొందవచ్చని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన కౌలుదారు పత్రాలతో గ్రూపుగా ఏర్పడి ముందుకు వస్తే రుణ సౌకర్యం కల్పించనున్నట్లు చెప్పారు. గ్రూపుగా ఏర్పడిన కౌలురైతులు రైతు సేవా కేంద్రాలలో సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో రైతులు, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

నిత్యావసరాల పంపిణీలో జాగ్రత్తగా ఉండాలి

● తహసీల్దార్ సిద్ధార్థ

కొల్లిపర, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం అందజేస్తున్న నిత్యావరాల పంపిణీ విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలని తహసీల్దార్ సిద్ధార్థ అన్నారు. మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఎండీయూ వాహనదారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. నిత్యావసరాల పంపిణీపై తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా సిద్ధార్థ మాట్లాడుతూ రేషన్ కార్డుదారుల నుంచి ఎటువంటి ఫిర్యాదులు రాకుండా చూచుకోవాలన్నారు. నిత్యావసరాల పంపిణీ విషయంలో ఎటువంటి అవకతవకలు జరిగినా తగిన చర్యలు తీసుకోనున్నట్లు తెలియజేశారు. అదేవిధంగా రేషన్ డీలర్లు తగిన సమయంలో డీడీలు అందజేయాలన్నారు. నిత్యావసరాల పంపిణీ విషయంలో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరించనున్నట్లు తెలియజేశారు. సమావేశంలో ఆర్ఐ జాన్, ఏఎస్‌వో మనోహర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ సిద్ధార్థ

పారిశుధ్య పనులను సక్రమంగా నిర్వహించండి

● మునిసిపల్ కమిషనర్ శేషన్న



శానిటేషన్ పనులను పరిశీలిస్తున్న కమిషనర్ శేషన్న తదితరులు

తెనాలి, మారీసుపేట, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): పారిశుధ్య పనులను సక్రమంగా నిర్వహించాలని మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న శానిటేషన్ సిబ్బందికి సూచించారు. స్థానిక మారీసుపేట ఆర్అర్ నగర్‌లోని చంద్రబాబు నాయుడు కాలనీలో మంగళవారం జరుగుతున్న శానిటేషన్ గ్యాంగ్ వర్క్ పనులను మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న అధికారులతో కలసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా మురుగు కాలువలలో వ్యర్థాలను గమనించి వాటిని తొలగించాలని అధికారులకు ఆదేశాలిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డు ప్రజలు వ్యర్థాలను చెత్తను మురుగు కాలువలలో వేయరాదని పారిశుధ్య కార్మికులకు ఇంటి వద్దనే అందించాలన్నారు. మూడు బుట్టల విధానాన్ని అనుసరించాలన్నారు. సుందర తెనాలికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



వల్లభాపురంలో ఉపాధిహామీ పనుల్లో పాల్గొన్న కూలీలు

ఉపాధి కూలీలు సమయపాలన పాటించాలి

● డీఆర్‌డీఏ ఏపీవో రవి

కొల్లిపర, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): ఉపాధిహామీ పనుల కూలీలు సమయపాలనను తప్పనిసరిగా పాటించాలని డీఆర్‌డీఏ ఏపీవో మందా రవి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని వల్లభాపురం, మున్నంగి, కొల్లిపర, దంతలూరు, అత్తోట తదితర గ్రామాల్లో నిర్వహిస్తున్న ఉపాధిహామీ పనులను ఆయన పరిశీలించారు. కూలీలకు తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ ఉపాధిహామీ పథకం ద్వారా నిరుపేదల ఆర్థిక పరిస్థితి మెరుగుపడే అవకాశం ఉందన్నారు. ఉపాధిహామీ పనుల్లో పాల్గొనే కూలీలకు తగిన సౌకర్యాలు కల్పించినట్లు తెలియజేశారు. కూలీలకు కొలతలు బట్టి వేతనం చెల్లించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్‌లు వల్లభాపురం బుజ్జిబాబు, కనపర్తి సాగర్, వి.రాజేంద్ర, కోటేశ్వరరావు, సునీల్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, తదితరులు

ఎమ్మెల్సీ ఎన్నికలపై దేవినేని సమీక్ష

పొన్నూరు టౌన్ (చేబ్రోలు), ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎన్నికపై చేబ్రోలు టీడీపీ కార్యాలయంలో సమీక్ష జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షుడు నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎమ్మెల్సీ ఎన్నిక విషయంలో నాయకులు, కార్యకర్తలతో చర్చించి వారి అభిప్రాయాలు స్వీకరించారు. ఈ సమావేశంలో టీడీపీ జనసేన, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ములుకుదురు గ్రామం వద్ద నిఘా చెక్ పోస్టును పరిశీలిస్తున్న అధికారులు

ములుకుదురు వద్ద నిఘా చెక్‌పోస్టు ఏర్పాటు

పొన్నూరు టౌన్, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 27న జరగనున్న కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల శాసనమండలి సభ్యుల ఎన్నిక పోలింగ్ కోసం విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు తహసీల్దార్ జియావుల్ హక్ తెలిపారు. మండల పరిధిలోని ములుకుదురు గ్రామం వద్ద మంగళవారం నిఘా చెక్ పోస్టును ఏర్పాటుచేశారు. ములుకుదురు గ్రామం తరువాత బాపట్ల జిల్లా ప్రారంభం కానున్న నేపథ్యంలో ప్రధాన రహదారిపై రాకపోకలు సాగించే వారిని తనిఖీ చేసేందుకు చెక్ పోస్టును ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. ప్రధానంగా ఓటర్లను ప్రలోభపెట్టే నగదు, మద్యం, ఇతర వస్తు సామగ్రి ఈ రహదారిలో రాకపోకలు సాగించేందుకు అవకాశం ఉన్నందున తనిఖీల నిమిత్తం చెక్ పోస్టును ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పారదర్శకంగా పోలింగ్ నిర్వహించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఓటర్లను ప్రభావితం చేసేలా వ్యవహరించవద్దని పోటీలలో ఉన్న అభ్యర్థులకు సూచించారు. చెక్ పోస్టును తహసీల్దార్ జియావుల్ హక్, మున్సిపల్ కమిషనర్ ముపాళ్ల రమేష్‌బాబు, ఎంపీడీవో చంద్రశేఖర్ రావు, తదితర అధికారులు పరిశీలించారు.



మైనాక వాహన సేవ ఊరేగింపులో పంచముఖ ఆంజనేయ స్వామి

పంచముఖ ఆంజనేయ స్వామికి మైనాక వాహన సేవ

● నేడు రథోత్సవం

తెనాలి అర్బన్, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): షరాఫ్ బజారులోని పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాలలో భాగంగా మంగళవారం మైనాక వాహన సేవ నిర్వహించారు. శ్రీసువర్చలా సమేత హనుమంతు కల్యాణోత్సవాన్ని ఘనంగా జరిపారు. పెద్ద సంఖ్యలో భక్తులు కల్యాణాన్ని తిలకించారు. 12న రథోత్సవం, 13న పూర్ణాహుతి, 14న పుష్పోత్సవ కార్యక్రమాలు జరుగుతాయని ఈవో శ్రీనివాసరెడ్డి తెలిపారు. అర్చకులు రొంపిచర్ల శ్రీనివాసమూర్తి ఆధ్వర్యంలో వాహనసేవలో కల్యాణోత్సవం జరిపారు. కల్యాణోత్సవంలో నితిన్ శాండిల్య దంపతులు, మాజేటి వెంకటేష్ దంపతులు పాల్గొన్నారు. వెంకటేశ్వరరావు, బాలకృష్ణ, అనురాధ బృందాల సభ్యులు కీర్తనలు ఆలపించారు. ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు.

వైభవంగా గోపయ్య, శ్రీలక్ష్మీ తిరుపతమ్మల కల్యాణం



స్వామి వార్ల కల్యాణంలో పాల్గొన్న అర్చకులు, దంపతులు

తెనాలి రూరల్, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని సంగంజాగర్లమూడిలో గోపయ్య సమేత లక్ష్మీ తిరుపతమ్మతల్లి కల్యాణం వైభవంగా నిర్వహించారు. మంగళవారం గ్రామంలోని లక్ష్మీతిరుపతమ్మ ఆలయంలో శాస్త్రయుక్తంగా వేదమంత్రాలతో అర్చకులు స్వామి వార్ల కల్యాణం జరిపి భక్తులకు అన్నప్రసాద వితరణ చేశా రు. నిర్వాహక కమిటీ సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు. పరిసర గ్రామాల నుంచి పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివార్లను దర్శించి కల్యాణాన్ని తిలకించారు.

పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయకు ఘన నివాళి

తెనాలి రూరల్, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ బలిదాన్ దివస్‌ను మండల గ్రామాల్లో బీజేపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. మండలంలోని అంగలకుదురు, కొలకలూరు, ఎరుకులపూడి గ్రామాల్లో నాయకులు పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ చిత్రపటానికి పూలమాలలువేసి ఘన నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు కటారి వాసుదేవ నాయుడు, కడియాల నందకిషోర్, బీసీ మోర్చా మండల అధ్యక్షుడు వీరయ్య, అత్తలూరు బ్రహ్మయ్య, లక్ష్మిప్రసన్న, తాళ్లూరు వెంకటరావు, తదితరులు ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.



పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు